www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
ప్రజల గొంతుక...
దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 15 సంచిక : 11 శనివారం, అక్టోబర్ 04, 2025, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

## రష్యా వాణిజ్య మిత్రులపై
# ట్రంప్ పెత్తనం

**భారత్ తమకు మంచి మిత్రదేశమన్న పుతిన్**

**అమెరికా ఒత్తిళ్లకు తలొగ్గదద్దని హితవు**




## అలయ్ బలయ్ సోదరభావం
# పెంపొందించే వేడుక

## - ప్రశంసిస్తూ రాష్ట్రపతి ముర్ము ప్రకటన






## పటిష్టంగా భారత్
# ఆర్థిక వ్యవస్థ

- ఎలాంటి ఒడిదుడుకులనైనా ఎదుర్కొనే సత్తా
- కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్

**న్యూఢిల్లీ, అక్టోబర్ 03:** ప్రపంచ ఆర్థిక వ్యవస్థ నిర్మాణాత్మక మార్పును చూస్తోందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. హఠాత్తుగా వచ్చిపడే షాక్‌లను స్వీకరిస్తున్న భారత సామర్థ్యం బలంగా ఉందన్నారు. ఎలాంటి ఒడిదుడుకులనైనా ఎదుర్కొనే సత్తా మనకు మిగతా2లో...

## కొండారెడ్డిపల్లి దసరా
# వేడుకల్లో సీఎం రేవంత్

## - స్వాగతం పలికిన నేతలు... జమ్మి పూజలో పాల్గొన్న సీఎం



**నాగర్ కర్నూల్,అక్టోబర్ 3:** దసరా ఉత్సవాలను సీఎం రేవంత్ రెడ్డి తన స్వగ్రామం కొండారెడ్డిపల్లిలో గురువారం ఘనంగా జరుపుకున్నారు. నాగర్ కర్నూలు జిల్లా వంగూర్ మండలం కొండారెడ్డపల్లికి హెలికాప్టర్‌లో కుటుంబ సభ్యులతో కలిసి ఆయన చేరుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణతోపాటు గ్రామస్తులు గజమాలతో స్వాగతం పలికి.. ఆయనపై మిగతా2లో...



## పాక్ ఉగ్రవాదాన్ని ఎగదోస్తే
# గట్టి సమాధానం

**ప్రపంచపటంలో పేరు లేకుండా చేస్తాం**

**ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది హెచ్చరిక**


**న్యూఢిల్లీ, అక్టోబర్ 03:** ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న దాయాది దేశం పాకిస్థాన్ కు ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది శుక్రవారం నాడు దిమ్మతిరిగే వార్నింగ్ ఇచ్చారు. భారత్‌లో ఉగ్రవాదాన్ని స్పానర్స్ చేసే చర్యలను పాక్ మానుకోకుంటే ఆ దేశం ప్రపంచ పటం నుంచి కనుమరుగవుతుందని హెచ్చరించారు. భారత బలగాలు ఆపరేషన్ సిందూర్లో చూపించిన సంయమనాన్ని ప్రతిసారీ చూపించలేవని అన్నారు. ఈసారి నిర్ణయాత్మక, మిగతా2లో...

## అందరం కలసి ఉండాలన్నదే
# అలయ్ బలయ్

- కులమతాలతో విడదీసి పబ్బం గడుపుకోవాలనుకుంటే కుదరదు
- ఎక్కడో ఏదో జరిగిందని ..ఇక్కడా జరుగుతుందటే పొరపాటు
- భిన్నత్వంలో ఏకత్వం మన బలం అన్న వెంకయ్య
- దత్తాత్రేయ, బండారు విజయలక్ష్మిలకు అభినందన



**హైదరాబాద్, అక్టోబర్ 03:** వేషభాషలు వేరయినా అందరం భారతీయులమనే భావనతో కలిసి ముందుకెళ్తున్నామని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కుమార్తె విజయలక్ష్మి ఆధ్వర్యంలో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహించిన 'అలయ్ బలయ్' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖు లను దత్తాత్రేయ సత్కరించారు. అనంతరం పలువురు ప్రముఖులు మాట్లాడారు. తొలుత వెంకయ్యనాయుడు మాట్లాడుతూ అందరం కలిసి ఉండాలనేది అలయ్ బలయ్ ఉద్దేశమన్నారు. 20 ఏళ్లుగా బండారు దత్తాత్రేయ ఈ కార్యక్రమాన్ని మిగతా2లో...



## హైదరాబాద్ హెచ్ఐసీసీలో జిటో ఎగ్జిబిషన్ ప్రారంభం

**విద్య, వ్యాపార రంగాల్లో జైనుల కీలకపాత్ర**

**కీలక వ్యాఖ్యలు చేసిన రక్షణ మంత్రి రాజ్‌నాథ్**

**హైదరాబాద్,అక్టోబర్3:** విద్య, వ్యాపార రంగాల్లో జైన సమాజం పాత్రను కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ప్రశంసించారు. హైదరాబాద్ హెచ్ఐసీసీలో జైన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ (జీటో) కనెక్ట్ 2025 ఎగ్జిబిషన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ ఎగ్జిబిషన్ మూడు రోజులపాటు నిర్వహించనున్నారు. రాజ్‌నాథ్‌సింగ్ మాట్లాడుతూ.. ప్రకృతి వనరులు సంక్షోభంలో మిగతా2లో...

## కరూర్ తొక్కిసలాట
# ఘటనపై సిట్

**తమిళనాడు నార్త్ జోన్ ఐజీ అస్రాగార్గ్ నేతృత్వం**

**రాష్ట్ర, జాతీయ హైవేలపై రాజకీయ పార్టీల సభల నిషేధం**

**మద్రాస్ హైకోర్టు కీలక ఆదేశాలు**



**చెన్నై, అక్టోబర్ 03:** తమిళనాడు లోని కరూర్ లో సెప్టెంబర్ 27న జరిగిన తొక్కిసలాటలో 41మంది ప్రాణాలు కోల్పోయిన ఘటనపై ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటుకు మద్రాసు హైకోర్టు శుక్రవారం నాడు ఆదేశించింది. ప్రామాణిక కార్యాచరణ విధానాలు రూపొందించేంత వరకూ రాష్ట్ర, జాతీయ హైవేల వెంబడి రాజకీయ పార్టీల ర్యాలీలపై తాత్కాలిక నిషేధం విధించింది. విజయ్ మిగతా2లో...

## 103 మంది మావోయిస్టులు
# లొంగుబాటు




## తెలంగాణలో
# ఆర్థిక విధ్వంసం

**జిఎస్టీ వసూళ్లే ఇందుకు నిదర్శనం**

**కాంగ్రెస్ పాలనపై కెటిఆర్ విమర్శలు**



**హైదరాబాద్, అక్టోబర్ 03:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ఆర్థిక వ్యవస్థ సంపూర్ణ విధ్వంసానికి గురైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. తాజాగా, సెప్టెంబర్ నెలలో వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) వసూళ్ల వృద్ధి రేటులో తెలంగాణ దేశంలోనే అట్టడుగున ఉండటం దారుణమని మిగతా2లో...

## మారుతున్న కాలనుగుణంగా
# కొత్త చట్టాలు

- కీలకం కానున్న రానున్న మూడేళ్లు
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి




**హైదరాబాద్, అక్టోబర్ 03:** మారుతున్న సమాజానికి అనుగుణంగా చట్టాలు తీసుకుని వచ్చే ఆలోచనలో ప్రధాని మోడీ ఉన్నారని, పాతచట్టాలకు పాతరేయాల్సి ఉందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఇంకా బ్రిటిష్ కాలం నాటి చట్టాలు కొనసాగడం దురదృష్టకరమన్నారు. కేంద్ర ప్రభుత్వానికి వచ్చే మూడేళ్లు చాలా కీలకమని మిగతా2లో...

## రష్యా వాణిజ్య మిత్రులపై ట్రంప్ పెత్తనం

**మాస్కో, అక్టోబర్ 03:**రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందున భారత్‌పై ట్రంప్ భారీ సుంకాలతో విరుచుకుపడిన సంగతి తెలిసిందే. దీనిపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ స్పందిస్తూ ట్రంప్ విధానాలను తీవ్రంగా ఖండించారు. బయటి దేశాల ఒత్తిడికి భారత్ తలొగ్గకూడదని చెప్పారు. గురువారం దక్షిణ సోచిలోని మీడియాతో పుతిన్ మాట్లాడారు. మాస్కోతో ఇంధన వాణిజ్యాన్ని తగ్గించుకోవాలని ఇతర దేశాలపై ట్రంప్ చేస్తున్న ఒత్తిడిని పుతిన్ తప్పుబట్టారు. ఈ చర్య వల్ల వాషింగ్టన్‌కే ఎదురుదెబ్బ తగులు తుందని హెచ్చరించారు. రష్యా వాణిజ్య భాగస్వాములపై అధిక సుంకాలు విధిస్తే.. అది ప్రపంచంలోని ఇంధన ధరలపై ప్రభావం పడుతుందన్నారు. యూఎస్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను ఎక్కువగా పెంచేలా చేస్తుందని.. దాంతో అగ్రరాజ్య ఆర్థిక వ్యవస్థ నెమ్మదిస్తుందని హెచ్చరించారు. ఈసందర్భంగా డిసెంబరులో భారత్ లో పర్యటించనున్న విషయాన్ని పుతిన్ వెల్లడించారు. ప్రధాని మోదీతో తనకు మంచి స్నేహబంధం ఉందని చెప్పారు. ఇక, అమెరికా విధించిన శిక్షాత్మక సుంకాల నేపథ్యంలో భారత్ ఎదుర్కొంటున్న నష్టాలను రష్యా నుంచి ముడిచమురు దిగుమతులు సమతుల్యం చేస్తాయన్నారు. వాణిజ్య ఇబ్బందులను తొలగించేందుకు తాము చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు. భారత్‌తో ఏఐ భాగస్వామ్యానికి మద్దతిస్తున్నట్లు తెలిపారు. ఆ దేశం నుంచి మరిన్ని వ్యవసాయ, ఔషధ ఉత్పత్తులు కొనుగోలు చేస్తామన్నారు. ఈసందర్భంగా అమెరికన్ మార్కెట్‌కు తాము పెద్ద మొత్తంలో యురేనియంను సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఉక్రెయిన్‌పై యుద్ధం చేస్తున్న రష్యాను ఓ పేపర్ టైగర్ అంటూ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై కూడా పుతిన్ స్పందించారు. 'యూరప్‌లో పెరుగుతున్న రక్షణాత్మక చర్యలను తాము నిశితంగా గమనిస్తున్నామన్నారు. రష్యా ఉక్రెయిన్‌తోనే కాకుండా మొత్తం నాటో కూటమితోనే యుద్ధం చేస్తోందన్నారు. అయినా తమను కొందరు కాగితపు పులిగా పేర్కొంటున్నారు. మరి నాటో ఏంటని ట్రంప్‌నకు కౌంటర్ ఇచ్చారు.

## అలయ్ బలయ్ సోదరభావం పెంపొందించే వేడుక

**న్యూఢిల్లీ, అక్టోబర్ 03:** హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ఏటా నిర్వహిస్తున్న అలయ్ బలయ్ కార్యక్రమాన్ని రాష్ట్రపతి ద్రౌపదీముర్ము ప్రశంసించారు. సోదరభావాన్ని పెంపొందించే వేడుక 'అలయ్ బలయ్' అని రాష్ట్రపతి ద్రౌపదీముర్ము అన్నారు. హైదరాబాద్‌లో నేడు ఈ పండుగ ఎంతో ఉత్సాహంగా నిర్వహించనున్నారని తెలిసి సంతోషించానని పేర్కొన్నారు. హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ఏటా అలయ్ బలయ్ నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. తెలంగాణ ప్రజలకు అభినందనలు తెలుపుతూ రాష్ట్రపతి సందేశమిచ్చారు. తెలంగాణ ఆచారాలను పునరుజ్జీవింప జేయడానికి బండారు దత్తాత్రేయ అలయ్ బలయ్ పండుగను ప్రారంభించారు. ఇది సోదరభావాన్ని పెంపొందించే వార్షిక సాంస్కృతిక ఉత్సవం. అన్నివర్గాల ప్రజలను ఒక్కచోట చేర్చి తెలంగాణకు చెందిన గొప్ప సంస్కృతిని ప్రదర్శిస్తోంది. ప్రజల్లో ఐక్యత, సమాజ విలువలను వ్యాప్తి చేసేందుకు ఓ సామాజిక సమావేశంగా ఇది ఉపయోగపడుతోంది. అలయ్ బలయ్ వేడుకలు ఘనంగా జరగాలని కోరుకుంటున్నానని రాష్ట్రపతి పేర్కొన్నారు.

## పటిష్టంగా భారత్ ఆర్థిక వ్యవస్థ

(మొదటి పేజీ తరువాయి)

ఉందన్నారు. శుక్రవారం దిల్లీలో కౌటిల్య ఎకనామిక్ కాన్‌క్లేవ్ 2025లో ఆమె పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ ఆర్థిక, ఇంధన అసమతుల్యతను ఎదుర్కోవడం కూడా దేశాల ముందున్న కర్తవ్యం అని పేర్కొన్నారు. 'భౌగోళిక రాజకీయ సంఘర్షణలు తీవ్రమవుతున్నాయి. ఆంక్షలు, సుంకాలు, విభేదాలు ప్రపంచ సరఫరా గొలుసులను దెబ్బ తీస్తున్నాయి. ఇవి భారత్‌కు కూడా దెబ్బే. కానీ, వీటన్నింటినీ బలంగా ఎదుర్కొనే సామర్థ్యం మనకు ఉందని నిర్మల అన్నారు. మన ఆర్థిక పరపతి కూడా అభివృద్ధి చెందుతోంది. యుద్ధాలు, వ్యూహాత్మక పోటీలు, సంఘర్షణ సరిహద్దులను తిరిగి రాస్తున్నాయి. గతంలో బలమైన సంబంధాలు పరీక్షలు ఎదుర్కొంటున్నాయి, కొత్త సంకీర్ణాలు ఉద్భవిస్తున్నాయి. అయితే, మనం ఎదుర్కొంటున్నది తాత్కాలిక అంతరాయం మాత్రమే కాదు.. నిర్మాణాత్మక మార్పులు' అని ఆమె అన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ నిలకడగా ఉందని, స్థిరంగా వృద్ధి చెందుతూనే ఉందని నిర్మలా సీతారామన్ తెలిపారు. యాదృచ్ఛికంగా భారత్ ఈ స్థాయికి రాలేదని, అనేక శక్తిమంతమైన సంస్కరణల ద్వారా వచ్చిందన్నారు. ఇందుకు అనేక విధాలుగా కసరత్తు చేసిందన్నారు. భారత్ ఆర్థిక పురోగతి కారణంగానే గట్టిగా నిలబడగలుగుతోందన్నారు.

## పాక్ ఉగ్రవాదాన్ని ఎగదోస్తే గట్టి సమాధానం

(మొదటి పేజీ తరువాయి)

అత్యంత శక్తివంతమైన సమాధానం ఇస్తుందని చెప్పారు. 'ఆపరేషన్ సిందూర్ 1.0లో చూపిన సంయమనాన్ని ఈసారి చూపించం. ప్రపంచ పటంలో ఉండాలనుకుంటోందో, లేదో తేల్చుకునేలా ఈసారి పాకిస్థాన్‌కు గట్టి సమాధానం ఉంటుంది. ప్రపంచ పటంలో పాక్ ఉండదలిస్తే మాత్రం ఉగ్రవాదాన్ని స్పాన్సర్ చేయడం ఆపితీరాలి' అని జనరల్ ద్వివేది అన్నారు. బికనీర్ మిలట్రీ స్టేషన్‌తో సహా పలు ఫార్వార్డ్ ఏరియాల్లో శుక్రవారం నాడు ఉపేంద్ర ద్వివేది పర్యటించారు. బలగాల సన్నద్ధతను అంచనా వేసేందుకు ఆయన ఈ పర్యటన చేపట్టారు. మిలట్రీ సీనియర్ అధికారులు, వెటరన్స్, సివిల్ డిగ్నటరీలతో ఆయన సమావేశం అయ్యారు. ఆధునికీకరణ, యుద్ధ సన్నాహకాలు, అడ్వాన్సింగ్ టెక్నలాజికల్ సామర్థ్యాలు, ఆపరేషనల్ ఎక్సలెన్స్‌కు ఆర్మీ కృతనిశ్చయంతో ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## కరూర్ తొక్కిసలాట ఘటనపై సిట్

(మొదటి పేజీ తరువాయి)

ర్యాలీలో తొక్కిసలాటపై సీబీఐ దర్యాప్తు కోరుతూ భారతీయ జనతా పార్టీ నేత ఉమా ఆనందన్ వేసిన పిటిషన్‌ను కోర్టు తోసిపుచ్చింది. టీవీకే నేతలు ముందస్తు బెయిలు కోరుతూ దాఖలు చేసిన పిటిషన్లపై ఆదేశాలను జస్టిస్ సెంథిల్ కుమార్ రిజర్వ్ చేశారు. స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొజీజర్లు ఖరారు చేసేంతవరకూ రాష్ట్ర, జాతీయ హైవేలపై రాజకీయ పార్టీలు ఎలాంటి బహిరంగ సభలు, కార్యక్రమాలు నిర్వహించకుండా హైకోర్టు తాత్కాలిక నిషేధం విధించింది. కరూర్ తొక్కిసలాటపై సీబీఐ దర్యాప్తు కోరుతూ బీజేపీ నేత వేసిన పిటిషన్‌ను కోర్టు తోసిపుచ్చింది. మధురై హైకోర్టు బెంచ్‌ను ఆశ్రయించాలని సూచించింది. తమిళనాడు నార్త్ జోన్ ఐజీ అస్రాగార్గ్ నేతృత్వంలో సిట్ దర్యాప్తునకు హైకోర్టు ఆదేశాలిచ్చింది.

## 103 మంది మావోయిస్టులు లొంగుబాటు

**చత్తీస్‌గఢ్: అక్టోబర్ 03:** గాంధీజయంతి రోజున చత్తీస్‌గఢ్ రాష్ట్రంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. సుమారు 103 మంది మావోయిస్టులు ఆయుధాలు వదలి జనజీవన స్రవంతిలో కలిసిపోయారు. రాష్ట్రప్రభుత్వం ఆదేశాలతో బీజాపూర్ జిల్లాలోని పోలీసు, పారామిలటరీ అధికారుల సమక్షంలో ఏర్పాటు చేసిన పూనా మర్గం అనే కార్యక్రమంలో భాగంగా వీరంతా తమ ఆయుధాలను పోలీసులకు సమర్పించి లొంగిపోయారు. ఈ పూనా మార్గం అనే కార్యక్రమం కింద తొంగిపోయిన మావోయిస్టుకు ప్రభుత్వం తక్షణ సహాయం అందజేసి వారు కొత్త జీవితం సాగించేందుకు దోహదపడుతోంది.ఈ కార్యక్రమం కింద ప్రస్తుతం లొంగిపోయిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం తక్షణ సాయంగా కింద రూ.50,000 చెక్కును అందించింది.

## అందరం కలసి ఉండాలన్నదే అలయ్ బలయ్

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహిస్తున్నారని కొనియాడారు. కొందరు కులం, మతం, వర్ణం, వర్గం, జాతి పేరుతో ప్రజల్ని చీల్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. మన దేశంలో అలాంటి ఆశలు పెట్టుకున్నవారు నిరాశ చెందక తప్పదని చెప్పారు. చిన్నచిన్న విభేదాలు వచ్చినా భారతీయులం అనే భావనతో అందరూ కలిసి వెళ్తుంటారన్నారు. ఈ కార్యక్రమంతో ఐక్యతా సందేశాన్ని అందించడం ముదావహమని పేర్కొంటూ దత్తాత్రేయ, విజయ లక్ష్మిలకు వెంకయ్యనాయుడు అభినందనలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలతో మన సంస్కృతి, సంప్రదాయాలు ప్రజలకు తెలుస్తాయని సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. అందర్నీ ఒక్కచోట చేర్చి ఐక్యత తెచ్చేందుకు ఉపయోగపడుతుందన్నారు. సంప్రదాయాలకు అనుగుణంగా అలయ్ బలయ్ నిర్వహిస్తున్న దత్తాత్రేయ, విజయలక్ష్మిలకు ఆయన అభినందనలు తెలిపారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ దత్తాత్రేయ అజాత శత్రువని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన్ను ప్రేమిస్తారని.. అందుకే పార్టీలకు అతీతంగా పెద్ద ఎత్తున ఇక్కడికి వచ్చారని చెప్పారు. ప్రముఖ సినీనటుడు నాగార్జున మాట్లాడుతూ ఇలాంటి సత్కారం తనకు మొదటిసారి అని.. చాలా కొత్తగా ఉందని చెప్పారు. దత్తాత్రేయకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. మనమంతా కలసి ఉన్నామని చెప్పడంతో పాటు ఒకరికి ఒకరమన్న ధైర్యం కల్పించిందన్నారు. 2005 నుంచి ఇప్పటి వరకు 20 ఏళ్లుగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా జరుగుతున్న ఈ కార్యక్రమం తమకెంతో కాన్ఫిడెన్స్ ఇస్తుందన్నారు. దత్తాత్రేయతో తనకు ఎప్పటినుంచో పరిచయం ఉందని.. దీనికి ఆహ్వానించడం ఎంతో ఆనందంగా ఉందని నాగార్జున చెప్పారు. ప్రముఖ హాస్య నటుడు బ్రహ్మానందం మాట్లాడుతూ అలయ్ బలయ్ అంటే హృదయపూర్వకంగా ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ప్రేమను పంచుకోవడమని చెప్పారు. శాంతి, ప్రేమ కరవైపోతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి పరస్పరం గౌరవించుకోవడం అవసరమన్నారు. శ్రీరాముడి కాలం నుంచి నేటి వరకు ఇది కొనసాగుతోందన్నారు.

## కొండారెడ్డిపల్లి దసరా వేడుకల్లో సిఎం రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

పూల వర్షం కురిపించారు. అనంతరం ఆ గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో స్వామివారిని దర్శించుకుని సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి ఆలయ పూజారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆ తర్వాత తన నివాసానికి రేవంత్ రెడ్డి చేరుకున్నారు. సాయంత్రం గ్రామంలోని దసరా ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. స్థానిక కట్టమైసమ్మ దేవాలయంలో ఆయన పూజలు చేశారు. అనంతరం గ్రామస్తులతో కలిసి జమ్మిచెట్టు వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. మరోవైపు స్వగ్రామంలో దసరా ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొంటున్నారని సమాచారం అందడంతో .. ఆ పరిసర గ్రామాల ప్రజలంతా కొండారెడ్డిప్లలెకు భారీగా తరలివచ్చారు. దీంతో ఆ గ్రామం జనసంద్రంగా మారింది. మరోవైపు సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో కొండారెడ్డిప్లలెలో భారీగా పోలీసులు మోహరించారు. దసరా వేడుకల్లో భాగంగా కుటుంబ సభ్యులతో కలిసి జమ్మి పూజ కార్యక్రమంలో సిఎం రేవంత్ పాల్గొన్నారు. కొండారెడ్డిపల్లిలో కుటుంబసభ్యులతో కలిసి కోట మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన సీఎం. ÷రిళిట మైసమ్మ అమ్మవారి దర్శనం అనంతరం దసరా వేడుకల్లో భాగంగా జమ్మిచెట్టు పూజా కార్యక్రమంలో గ్రామస్తులతో పాటు పాల్గొన్నారు.

## హైదరాబాద్ హెచ్‌ఐసీసీలో జిటో ఎగ్జిబిషన్ ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

ఉన్న ఈ రోజుల్లో జైన తత్వం నియంత్రణ మార్గాన్ని చూపిస్తుందన్నారు. ఆధ్యాత్మికత, వ్యాపార రంగం, విద్య, సంస్కృతి కలిసి జైన సమాజం గరిష్ఠ స్థాయిలో ఎదగడానికి ఈ జీటో కనెక్ట్ వేదికగా మారిందన్నారు. ప్రపంచానికి ప్రేరణగా వాణిజ్యం, సాంస్కృతిక భావం, ఆధ్యాత్మికత, సమాజ సేవ లక్ష్యాలను కలిపి రూపొందించిన ఒక సమగ్ర ఈవెంట్‌గా ఆయన అభివర్ణించారు. మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. విలువలతో కూడిన వృద్ధికి చిరునామాగా తెలంగాణ దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా మారిందన్నారు. పారిశ్రామికాభివృద్ధికి అత్యంత అనుకూలంగా ఉన్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని పారిశ్రామిక వేత్తలను కోరారు. ఒకప్పుడు పారిశ్రామిక వేత్తలు ప్రభుత్వాలిచ్చే రాయితీలు, ప్రోత్సాహకాలను చూసే పెట్టుబడులు పెట్టేవారన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఇప్పుడు వారి ఆలోచన తీరు కూడా మారిందన్నారు. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే నిర్ణయం తీసుకుంటారన్నారు. ఈ కార్యక్రమానికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, యోగా గురువు రాందేవ్ బాబా తదితరులు హాజరయ్యారు. అంతకుముందు బేగంపేట ఎయిర్‌పోర్టుకు చేరుకున్న రాజ్‌నాథ్ సింగ్‌కు మంత్రి పొన్నం ప్రభాకర్,రామచంద్రారవు తదితరులు స్వాగతం పలికారు.


## మారుతున్న కాలనుగుణంగా కొత్త చట్టాలు

(మొదటి పేజీ తరువాయి)

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రతి శాఖ అనేక సంస్కరణలు తీసుకువస్తోందని చెప్పుకొచ్చారు. కొత్త సమస్యలు వచ్చే అవకాశం ఉందని... వాటిని సమర్థవంతంగా ఎదుర్కోవాలని సూచించారు. బ్రిటిష్ చట్టాలు ఇప్పటికీ అమలు అవుతున్నాయని తెలిపారు. వర్తమాన ప్రజల ఆలోచనలకు అనుగుణంగా చట్టాలు తేవాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆలోచిస్తున్నారని చెప్పుకొచ్చారు. శుక్రవారం హైదరాబాద్‌లోని బీజేపీ స్టేట్ ఆఫీస్‌లో ఆ పార్టీ స్టేట్ లీగల్ సెల్ సమావేశం జరిగింది. ముఖ్య అతిథులుగా కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశంలో బీజేపీ తెలంగాణ చీఫ్ రాంచందర్ రావు, ఎంపీలు కె.లక్ష్మణ్, రఘునందన్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడారు. అర్జున్ రామ్ మేఘవాల్ ఐఏఎస్‌గా ఉన్నప్పటికీ రాజీనామా చేసి కేంద్ర మంత్రి స్థాయికి ఎదిగారని ప్రశంసించారు. బీజేపీ శ్రేణులు కేంద్ర ప్రభుత్వ ఇమేజ్ పెంచే ప్రయత్నం చేయాలని దిశానిర్దేశం చేశారు. కేంద్రం పాలసీలకు అనుగుణంగా కోర్టుల్లో మనం వాదిస్తామనేది చాలా కీలకమని తెలిపారు. రానున్న మూడేళ్లు మోదీ ప్రభుత్వానికి చాలా కీలకమని ఉద్ఘాటించారు. అందుకు ప్రత్యేకమైన శిక్షణ తరగతులు నిర్వహించాలని మార్గనిర్దేశంచేశారు. కేంద్ర ప్రభుత్వ స్టాండ్ బలంగా వినిపించేందుకు ఎఫర్ట్ పెట్టాలని సూచించారు. తెలంగాణలో అధికారంలోకి బీజేపీ రావాలంటే అందరం కలసికట్టుగా పని చేయాలని కిషన్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. కాలం చెల్లిన చట్టాలను ప్రధానమంత్రి నరేంద్రమోదీ రద్దు చేశారని బీజేపీ ఎంపీ కె.లక్ష్మణ్ తెలిపారు. దేశాన్ని ఆర్థికంగా విచ్ఛిన్నం చేసేందుకు ఇతర దేశాలు కుట్రలు పన్నుతున్నాయని విమర్శించారు. ప్రధాని మోదీ విజనరీ లీడర్ కాబట్టి వేగంగా స్పందిస్తున్నారని చెప్పుకొచ్చారు. జీఎస్టీ తగ్గింపుతో దీపావళి వెలుగులను పేదల ఇళ్లల్లో మోదీ నింపుతున్నారని వివరించారు. అగ్రదేశాలు అడ్డగోలు టారిఫ్‌లతో భారతదేశాన్ని ఉక్కిరిబిక్కిరి చేయాలని చూస్తున్నాయని ధ్వజమెత్తారు. ఇండియా ఎదుగుదలను చాలా దేశాలు జీర్ణించుకోలేక పోతున్నాయని ÷ర్ అయ్యారు. స్వదేశీ వస్తువుల వినియోగించడం ద్వారా.. భారతదేశ ఆదాయం ఇతర దేశాలకు వెళ్లకుండా ఉంటుందని వెల్లడించారు. దీని ద్వారా పెట్టుబడులు పెరుగుతాయని... ఇతరులకు ఉపాధి కలుగుతోందని ఎంపీ లక్ష్మణ్ పేర్కొన్నారు. ప్రజలకు త్వరితగతిన న్యాయం దక్కాలని గత చట్టాలను రద్దు చేసి.. భారత న్యాయ సంహిత చట్టాలను మోదీ సర్కార్ తెచ్చిందని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్ రావు తెలిపారు. హైదరాబాద్ నడి రోడ్డుపై గతంలో ఓ న్యాయవాది దంపతులను నరికి చంపారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కేసు వేసిన వాళ్లను వెనక్కి తీసుకోకపోతే హత్య చేశారని చెప్పుకొచ్చారు. ఈ కేసులో సీబీఐ దర్యాప్తు ప్రస్తుతం జరుగుతోందని వివరించారు. న్యాయవాదులకు భద్రత కల్పించే చట్టాలు దేశంలో రావాలని రాంచందర్ రావు ఆకాంక్షించారు.

## మద్యం విక్రయాలకు దసరా కిక్కు

**● పండగతో భారీగా అమ్మకాలు**



**హైదరాబాద్,అక్టోబర్ 3:** తెలంగాణలో మద్యం విక్రయాలు భారీగా పెరిగాయి. దసరా కిక్కు ఇచ్చింది. అక్టోబర్ 2న దసరా రావడంతో ముందస్తుగానే 30, 1 తేదీల్లో భారగా మద్యం విక్రాయలు జరిగాయి. ఈ ఏడాది సెప్టెంబరులోనే రూ.3,046 కోట్ల మేర మద్యం అమ్మకాలు జరిగాయని ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఈ ఏడాది సెప్టెంబరు 29న రూ.278 కోట్లు, 30న రూ.333 కోట్లు, అక్టోబర్ 1న రూ.86.23 కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయి. గతేడాదితో పోలిస్తే ఈ 3 రోజుల్లోనే 60 నుంచి 80శాతం వరకు అమ్మకాలు పెరిగాయి. ఈ ఏడాది ఇప్పటి వరకు..

## తెలంగాణలో ఆర్థిక విధ్వంసం

(మొదటి పేజీ తరువాయి)

కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఆర్థిక విధ్వంసానికి సంబంధించిన మరో స్పష్టమైన సూచిక ఇదేనని ఆయన పేర్కొన్నారు. సరిగ్గా రెండేళ్ల క్రితం, కేసీఆర్ సమర్థ పాలనలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలిచిందని ఆయన గుర్తు చేశారు. జీఎస్టీ వృద్ధిలో ఈ పతనం, రేవంత్ రెడ్డి పరిపాలనలో రాష్ట్ర ఆర్థికవ్యవస్థ ఎంత విధ్వంసం పాలయ్యిందో చెప్పే ఒక నిదర్శనమని కేటీఆర్ ధ్వజమెత్తారు. గత బీఆర్ఎస్ హయాంలో వ్యవసాయం నుండి ఐటీ వరకూ అన్ని రంగాలకు రాష్ట్ర ప్రభుత్వం గట్టి దన్ను ఇవ్వడంతో ఆర్థికవ్యవస్థ పరుగులు తీసి, రికార్డులు తిరగరాసిందని కేటీఆర్ తెలిపారు. కానీ, నేడు కాంగ్రెస్ పాలనలో, పండుగ వచ్చినా, పబ్బం వచ్చినా కూడా అన్ని రంగాలూ నేలచూపులే చూస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయం నుండి రియల్ ఎస్టేట్ వరకూ అన్ని రంగాల్లోనూ దైన్యమే తాండవిస్తోందని మండిపడ్డారు. అరాచకత్వం, అవినీతి, అనుభవలేమి కలగలసిన రేవంత్ పాలనలో తెలంగాణ ఆర్థిక విధ్వంసానికి గురవుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విధ్వంసాన్ని వెంటనే ఆపడానికి చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు.

## బాపూఘాట్ వద్ద గాంధీ జయంతి వేడుకలు

**- నివళి అర్పించిన గవర్నర్, సిఎం తదితరులు**

**/హైదరాబాద్,అక్టోబర్ 3:** జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా హైదరాబాద్ లంగర్ హౌస్ లోని బాపూఘాట్ వద్ద గవర్నర్ జిష్ణు దేవ్ వర్మతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు. బాపూఘాట్ వద్ద నివాళులు అర్పించిన వారిలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, తదితరులు ఉన్నారు. బాపూఘాట్ వద్ద సర్వమత ప్రార్థనల్లో గవర్నర్ పాల్గొన్నారు. దసరా రోజు కూడా కావడంతో గవర్నర్ తదితరులు పాల్గొని శుభకాంక్షలు తెలిపారు.

## అందుబాటులోకి ఫలక్‌నుమా ఆర్‌వోబి

**- మేయర్‌తో కలసి ప్రారంభించిన మంత్రి పొన్నం**

**హైదరాబాద్,అక్టోబర్ 3:** హైదరాబాద్ నగరంలో మరో వంతెన అందుబాటులోకి వచ్చింది. ఫలక్‌నుమా ఆర్వోబీని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. రూ. 52.03 కోట్లతో ఫలక్‌నుమా ఆర్వోబీని ప్రభుత్వం నిర్మించింది. కార్యక్రమంలో ఎంపీ అసదుద్దీన్, మేయర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. చాంద్రాయణగుట్ట నియోజకవర్గంలో, హైదరాబాద్‌లోని పాతబస్తీ వాసుల ట్రాఫిక్ కష్టాలను తీరుస్తూ ఫలక్‌నుమా రోడ్ ఓవర్ బ్రిడ్జి అందుబాటులోకి వచ్చింది. ఫలక్‌నుమా రైల్వే ట్రాక్‌పై ఇదివరకు ఉన్న పాత బ్రిడ్జి ఇరుకుగా మారడం, దానిపై ట్రాఫిక్ రద్దీ విపరీతంగా పెరగడంతో జీహెచ్ఎంసీ దీనికి సమాంతరంగా కొత్తగా మరో బ్రిడ్జిని నిర్మించింది. రూ. 52 కోట్ల 3 లక్షల వ్యయంతో, 360 మీటర్ల పొడవుతో రెండు లైన్లుగా ఈ కొత్త రోడ్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తయింది. మొదట నిర్మించిన ఆర్‌ఓబీ కేవలం రెండు లైన్లు మాత్రమే ఉండడంతో ఏర్పడే ట్రాఫిక్ జామ్‌లను తగ్గించేందుకు బల్దియా ఈ రెండు కొత్త లైన్లను నిర్మించింది. ఈ బ్రిడ్జిని ప్రారంభించడంతో, కొంతకాలంగా ఫలక్‌నుమా నుంచి చాంద్రాయణ గుట్టతో సహా ఇతర ప్రాంతాలకు వెళ్లే పాతబస్తీ


## వెంకటాపూర్ మండలం గాంధీ పార్క్ లోని బాపూజీకి నివాళులర్పించి పాలాభిషేకం చేసిన ఆర్యవైశ్య బృందం





**ములుగు జిల్లా ప్రతినిధి అక్టోబర్ 03 (పీపుల్స్ న్యూస్)ద:**ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని గాంధీ పార్క్ వద్ద గాంధీ జయంతి వేడుకల్లో భాగంగా మాహత్మ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించిన ములుగు జిల్లా అధ్యక్షులు కొమురవెల్లి రమేష్ ఆర్యవైశ్య వెంకటాపూర్ మండల అధ్యక్షులు కొమురవెల్లి కోటి లింగం నివాళులర్పించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహానీయుల ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని అహింస గాంధీజీ సమ్మె సిద్ధాంతం మూలమణి సహాయ నిరాకరణ సత్యగ్రహం ఆయన ఆయుధాలని అన్ని మతాలు కులాలు ఒకటేనని బాపూజీ చాటి చెప్పారని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు తెలంగాణ ఆర్యవైశ్య స్టేట్ కౌన్సిల్ నెంబర్ అడ్డగుడి రాజేందర్ వాసవి క్లబ్ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీరామ్ రమేష్ వాసవి క్లబ్ వెంకటాపూర్ మండల అధ్యక్షులు కటకం శివకుమార్ తదితరులు పాల్గొన్నారు

## లక్ష్మీదేవి పేటలో దుర్గామాత శోభాయాత్ర






**ములుగు జిల్లా ప్రతినిధి అక్టోబర్ 03 (పీపుల్స్ న్యూస్):** వెంకటాపూర్ మండల కేంద్రం లోని లక్ష్మీదేవి పేట గ్రామంలో ఘనంగా నిర్వహించారు గ్రామస్తులు దుర్గామాతకు మంగళ హారతులు ఇచ్చి పూజలు చేశారు అనంతరం మహిళలు కోలాటాల నృత్యాలతో దుర్గా మాతను నిమజ్జనానికి సాగనంపారు. మండలంలోని ప్రసిద్ధి చెందిన రామప్ప సరస్సులో దుర్గమ్మ తల్లి నిమర్జనం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు

## విజయ దుందుభీగా విజయదశమి

**-రావణాసూరిడిని వధించిన మొగుళ్ళపల్లి ఎస్ఐ బోరుగాల అశోక్**
**-కన్నుల పండుగవా దసరా ఉత్సవాలు**



**మొగుళ్ళ పల్లి ప్రతినిధి అక్టోబర్ 03 (పీపుల్స్ న్యూస్)** :మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో విజయదశమి దుర్గాదేవి వేడుకల ఉత్సవాలు ఘనంగా జరిగాయి. దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని అశేష జనసందోహం వేడుకలు తిలకించడానికి ఉత్సవం చెంతకు తరలి రావడం కన్నుల పండువగా కనిపించింది. నవరాత్రులు దుర్గాదేవిని వివిధ రూపాల్లో పూజించిన భక్తులు వేడుకలకు హాజరై సంబరాలు జరుపుకోవడం సందడిని నెలకొల్పింది. పండుగ కోలాహాలం నడుమ రాక్షస రావణాసూరుడి ప్రతిమను విల్లు వధించిన మొగుళ్ళపల్లి ఎస్ఐ బోరుగాల అశోక్ దహనం చేశారు. ప్రజల సంబరాల మధ్య దసరా వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎస్ఐ బోరుగాల అశోక్ మాట్లాడారు. దసరా అనే పండుగ ధర్మానికి అధర్మానికి సూచికని, ధర్మంతో ఎల్లప్పుడూ విజయం సాధిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దసరా కమిటీ ఉత్సవ అధ్యక్షుడు వేముల కిరణ్ గౌడ్, దసరా కమిటీ ఉత్సవ నాయకులు లడే రాజు, తిప్పారపు రాజు, చాట్ల రాజు, బండారి రవి కుమార్ యాదవ్, తోట రాములు తదితరులు పాల్గొన్నారు. అలాగే విగ్రహానికి సహకరించిన దాతలకు విగ్రహ కమిటీ అధ్యక్షుడు వేముల కిరణ్ గౌడ్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివరామకృష్ణ మండలి భక్తులు మోటే శ్రీధర్, కట్కూరి శ్రీధర్, నాగలగాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సబ్బండ వర్గాల ఐక్యతకు నిదర్శనం దసరా - మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి

**దసరా పండుగ సందర్భంగా మాజీ ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు వెల్లువ**

**వికారాబాద్ జిల్లా అక్టోబర్ 4 పరిగి :** పరిగి నియోజకవర్గ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి, గురువారం విజయదశమి పండగ సందర్భంగా పరిగి పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర్ల స్వామి దేవాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన పూజ కార్యక్రమంలో పాల్గొన్న పరిగి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి, అనంతరం తన నివవాసంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యర్తలు, అభిమానులు, మాజీ ఎమ్మెల్యేకు జమ్మిపెట్టి ప్రేమ అభిమానాలతో దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. దసరా పండుగ పురస్కరించుకొని మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.... తెలంగాణ సాంస్కృతిక జీవన విధానంలో దసరాకు ప్రత్యేక స్థానం ఉందని, చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా ఈ పండుగను విజయదశమి పేరుతో దేశవ్యాప్తంగా జరుపుకుంటారని మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి అన్నారు. తెలంగాణ సబ్బండ వర్గాల ఐక్యతకు నిదర్శనంగా నిలుస్తుందన్నారు. శమిపూజ చేసి జమ్మి ఆకును బంగారంగా భావించి అలాయ్ బలాయ్ తీసుకోవడం.. పెద్దల ఆశీర్వాదం తీసుకోవడం.. శుభసూచకంగా భావించే పాలపిట్టను దర్శించుకోవడం తెలంగాణ,కు ప్రత్యేకమని మహేష్ రెడ్డి, గుర్తు చేశారు. తెలంగాణ అప్రతిహత విజయాలతో అభివృద్ధి సాధించాలని, ప్రజలందరికీ సుఖసంతోషాలతో ఈ పండుగ జరుపుకోవాలని దుర్గామాత అమ్మవారిని ప్రార్థించినట్టు మాజీ ఎమ్మెల్యే తెలిపారు.

## ప్రజా ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలి

**స్థానిక ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సిద్ధం గా ఉండాలి**
**బీఆర్ఎస్ నేతలు పదేండ్లలో రాష్ట్రంలో ఆర్థిక, పాలన వ్యవస్థలను విధ్వంసం చేశారూ**
**వాటిని ప్రణాళిక ప్రకారం సరి చేసుకుంటూ ప్రజా ప్రభుత్వం ముందుకెళ్తుందని చెప్పారూ**
**లక్ష కోట్లు పెట్టి కట్టిన కాళేశ్వరం కుంగిపోయింది**
**కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలు చేశాం**
**ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థులను ఆశీర్వదించాలి**
**రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క**




**ములుగు జిల్లా ప్రతినిధి అక్టోబర్ 03(పీపుల్స్ న్యూస్):** ఇంచెర్ల ఎంఆర్ గార్డెన్ లో స్థానిక సంస్థల ఎన్నికల లో భాగంగా వెంకటాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయగా ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నా రు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇప్పటికే రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలవుతు న్నాయని, వాటిని ప్రజల్లోకి తీసుకువెళ్లే బాధ్య త నాయకులు, కార్యకర్తలదేనన్నారు బీఆర్ఎస్ నేతలు పదేండ్లలో రాష్ట్రంలో ఆర్థిక, పాలన వ్యవస్థలను విధ్వంసం చేశారని, వాటిని ప్రణాళిక ప్రకారం సరి చేసుకుంటూ ప్రజా ప్రభుత్వం ముందుకెళ్తుందని చెప్పారు రాష్ట్రంలోని రైతులు, మహిళలు, యువత కోసం ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల ప్రశంసలు అందుకుంటున్నాయని తెలిపారు. బీసీలకు సామాజిక న్యాయం అందించాలనే తపనతో రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నారని చెప్పారు.ప్రజల కోసం నిలబడిన కాంగ్రెస్ పార్టీని అని ఇంటికో ఉద్యోగం, దళితులకు మూడెకరాల భూమి వంటి హామీలు అమలు చేయలేదని గుర్తు చేశారు. రుణమాఫీని పదేండ్లలో పూర్తి చేయలేకపోయారని విమర్శించారు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కిందని ఆయన అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీలు, సర్పంచులు,జడ్పీటీసీలుగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకు వెళ్ళ వలసిన అవసరం ప్రతి ఒక్క కార్యకర్త పై ఉందన్నారు. రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేసి, ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం దక్కిందన్నారు. పేద కుటుంబాలకు 200 యూనిట్లు ఉచిత కరెంటు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వందే అన్నారు. రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం ఇచ్చి ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని మంత్రి సీతక్క అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మల్లాడి రామ్ రెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## రామప్ప దేవాలయాన్ని సందర్శించిన టి జి ఎన్ పి డి సి ఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి దంపతులు"





**ములుగు జిల్లా ప్రతినిధి అక్టోబర్ 03 (పీపుల్స్ న్యూస్):** టి జి ఎన్ టి డి సి ఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి వారి సతీమణి జి డబ్ల్యుఎంసి కమిషనర్ చాహత్ బాజ్‌పాయి కుటుంబ సభ్యులు ములుగు జిల్లాలోని ప్రసిద్ధ రామప్ప దేవాలయాన్ని దర్శించుకున్నారు.యునెస్కో ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన ఈ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా, సి ఎం డి ఆలయ శిల్పకళను, చారిత్రక ప్రాధాన్యతను ప్రత్యేకంగా ప్రశంసించారు.ఆలయ పూజారులు వారిని స్వాగతించి ఆశీర్వచనం అందించారు.ఈ సందర్శన ద్వారా ప్రాంతీయ చారిత్రక, సాంస్కృతిక సంపదపై దృష్టి మరింత పెరిగింది. ఈ కార్యక్రమంలో లో ములుగు జిల్లా టి జి ఎన్ పి డి సి ఎల్ డివిజనల్ ఇంజనీర్ పి నాగేశ్వరరావు ,ములుగు సబ్ డివిజన్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ ఎన్ వేణుగోపాల్ వెంకటాపూర్ మండల ఏఈ పి రమేష్, సబ్ ఇంజనీర్ బి సాంబరాజు , లైన్మెన్ కె సురేష్,కృష్ణకర్ ఇతర విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు

## అమ్మవారి నవరాత్రులలో పాల్గొన్న గ్రామస్తులు పెద్దలు గ్రామ యువజన నాయకులు పాల్గొన్నారు






**పూడూరు మండలం అక్టోబర్ 4:**పూడూరు మండల పరిధిలో నిజాంపేట్ మేడిపల్లి గ్రామంలో దసరా పండుగ నవరాత్రుల పండుగలో భాగంగా దుర్గా మాత పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాని గ్రామస్తులు ఎంత రంగా రంగా వైభవంగా అమ్మవారి చీరల వేలంపాటలో 11 రోజులు పూజలు అందుకున్న తరువాత అమ్మవారి వేలంపాటలో గ్రామస్తులు పాల్గొన్నారు మొదటి రోజు చీర కురువ ప్రభాకర్ 8000 రెండో రోజు చీర కావలి పెంటయ్య 13000 మూడో రోజు చీర 25000 4వ రోజు చీర 21000 ఐదో రోజు సీర కురవ నర్సింలు 30000 ఆరో రోజు చీర బంటు రాములు 30000 ఏడో రోజు చీర కురువ మహేందర్ 16,000 8వ రోజు చీర కుమ్మరి శంకరయ్య 25000 పదో రోజు చీర కమ్మరి రాజు 9000 11 రోజు చీర కురువ మల్లయ్య 16,000 మొత్తం అమ్మవారి చీరల సవాల రెండు లక్షల ఎనిమిది వేలు 208000,ఇలా అందరూ కలిసి దుర్గా మాత దగ్గర ప్రత్యేక పూజ జరిగిన చీరలను ఎంతో దైవభక్తితో దక్కించుకొనడం జరిగింది.వారి కుటుంబాలను ఎల్లప్పుడూ ఆ అమ్మవారు ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో ఉండాలని కోరుకుంటున్నాము.. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన గ్రామంలో దుర్గామాత అమ్మవారు 11 రోజులు పూజలు అందుకుని ఎంతో రంగ రంగా వైభవంగా ఊరేగింపు చేస్తూ ఊరంతా కలిసి ఎంతో ఆటపాటలతో ఆడుతూ పాడుతూ అమ్మవారి నిమజ్జనం జరుపుకున్నారు.అమ్మవారి కృప ఎల్లవేళలా మన గ్రామం పై ఉండాలని , గ్రామం అంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో సకాలంలో వర్షాలు పడి గ్రామం అభివృద్ధి పథంలో ఉంచాలని ఆ అమ్మవారి ఆశీస్సులు మన గ్రామం పై నిండుగా ఉండాలని ఆశిస్తున్నాను. ఈ కార్యక్రమంలో పూడూరు మండల్ సొసైటీ డైరెక్టర్ సి ఎస్ జైపాల్ రెడ్డి శివాలయం కమిటీ సభ్యులందరూ గ్రామ సీనియర్ నాయకులు గ్రామ పెద్దలు యువజన నాయకులు ఆడపడుచులు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

## దామన్న ఇక లేరు

**సూర్యాపేట :**కాంగ్రెస్ కురువృద్ధుడు రాజకీయ దురందురుడు మాజీ మంత్రి నల్గొండ జిల్లా కీలక నేత రామిరెడ్డి దామోదర్ రెడ్డి కన్నుమూశారు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన గత రాత్రి 10 గంటలకు ఒక ప్రైవేటు ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచారునలభై ఏళ్ల రాజకీయ జీవితంలో ఎన్నో పదవులు అలంకరించిన ఆయన ప్రస్తుతం మాజీగా కొనసాగుతున్నారు అయినప్పటికీ జిల్లా రాజకీయాల్లో తనదైన ముద్ర వేసి తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్న సీనియర్ నాయకులు దామోదర్ రెడ్డి ప్రజలు ముద్దుగా దామన్న గా పిలుచుకునే తమ నాయకుడు లేకపోవడంతో జిల్లా నేతలు రోధిస్తున్నారు ముఖ్యంగా దసరా పండగ నాడు కిటకిటలాడే వైట్ హౌస్ మూగబోయింది రాజకీయంగా దామోదర్ రెడ్డి కి ప్రత్యేక గుర్తింపు అభిమానం ఉందని రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి తెలిపారుజిల్లా కాంగ్రెస్ కి ఆయన చేసిన సేవలు మరువలేనివి అని ఆయన పేర్కొన్నారు దామన్న లేకుండా దసరా పండుగ జోష్ లేదని చేసుకునేందుకు మనసు అంగీకరించడం లేదని స్థానిక నేతలు చెబుతున్నారునియోజకవర్గం లో సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి నెలకొంది అని వారు వాపోయారు, ఆయన మృతి పట్ల తెలంగాణ టూరిజం చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వేణ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు సంతాపం తెలియజేశారు




# అలయ్ బలయ్ సంప్రదాయం కాదు తెలంగాణ ఆత్మ

హైదరాబాద్, అక్టోబర్ 03: నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో అలయ్ బలయ్ కార్యక్రమం (శుక్రవారం) ఉదయం ప్రారంభమైంది. హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కుమార్తె విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమానికి వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరయ్యారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, కేంద్ర మంత్రులు మనోహర్ లాల్ కట్టర్, కిషన్ రెడ్డి, అర్జున్ రామ్ మేఘ్వాల్, జయంతి చౌదరి, బండి సంజయ్, భూపతిరాజు శ్రీనివాస వర్మ, తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్.వి.రమణ, బీజేపీ ఎంపీ లక్ష్మణ్, బీజేపీ ఎమ్మెల్యే సుజనా చౌదరి, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, సీపీఐ నేత నారాయణ, ప్రొఫెసర్ కోదండరామ్, మాజీ ఎంపీ వి. హనుమంతావు, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ, టాలీవుడు ప్రముఖ నటులు నాగార్జున, బ్రహ్మానందం తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. తెలంగాణ ఉద్యమ సమయంలో రాజకీయ నాయకుల మధ్య ఐక్యత కోసం బండారు దత్తాత్రేయ ఈ కార్యక్రమాన్ని చేపట్టిన సంగతి తెలిసిందే. ప్రతి ఏటా దసరా మరునాడు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. తెలంగాణ సంస్కృతి, ఆహారపు అలవాట్లను చాటిచెప్పేలా అలయ్ బలయ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటారు. అయితే ఈసారి మాత్రం ఆపరేషన్ సిందూర్ థీమ్‌తో ఈ కార్యక్రమం జరుగుతోంది.తెలంగాణ ఆత్మ.అలయ్ బలయ్ ఒక సంప్రదాయం మాత్రమే కాదని.. తెలంగాణ ఆత్మని ఈ కార్యక్రమం నిర్వాహకులు, హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అభివర్ణించారు. స్వదేశీ భావనతో ముందుకు వెళ్లాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. సేంద్రీయ వ్యవసాయం వైపు అడుగులు



వేయాలంటూ రైతులకు ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ చరిత్రలో ప్రతీ మార్పులో యువత కీలకపాత్ర పోషించిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. పరస్పర సహకారంతో ముందుకు వెళ్లాలని తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు బండారు దత్తాత్రేయ సూచించారు.పరిపాలన సౌలభ్యం కోసమే. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. పరిపా లన సౌలభ్యం కోసమే రాష్ట్రాల విభజన జరిగి నట్లు పేర్కొన్నారు. ప్రాంతాలకు అతీతంగా కలిసికట్టుగా ఉండాలంటూ తెలుగు రాష్ట్రాల ప్రజలకు పిలుపు నిచ్చారు. యువత సనాతన ధర్మం వైపు చూస్తుందన్నారు. మనకు దసరా తోపాటు జీఎస్టీ పండగ వచ్చిందని తెలిపారు. పెరిగిన ధరలు తగ్గించి ప్రధాని మోదీ రికార్డు సృష్టించారని చెప్పారు. దసరా రోజు అందరి నుంచి ఆశీర్వాదం తీసుకోవడం ఆనవాయితీగా వస్తుందని పేర్కొన్నారు. అయితే బయట రాజకీయ నేతలు చాలెంజ్‌లు విసురుకుంటారు.. వేదిక పైకి తీసుకు వచ్చి కలుసుకునే విధంగా ఏర్పాటు చేసిన కార్యక్ర మమే అలయ్ బలయ్ అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వివరించారు.

# హైదరాబాద్‌లో పర్యటించనున్న కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్



హైదరాబాద్ : కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హైదరాబాద్‌లో పర్యటించనున్నారు. (శుక్రవారం) హైటెక్స్‌లో జరగనున్న జీటో కనెక్ట్ కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈ ఉదయం 11.30 గంటలకు ఆయన హైదరాబాద్‌లోని బేగంపేట ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. 12 గంటలకు జీటో కనెక్ట్ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొంటారు. 2.45 గంటలకు బేగంపేట ఎయిర్‌పోర్టునుంచి ఆయన తిరుగు ప్రయాణం అవుతారు.పాకిస్తాన్‌కు హెచ్చరిక కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పాకిస్తాన్‌కు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. గురువారం గుజరాత్‌లోని భుజ్‌లో జరిగిన దసరా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. 'సర్ క్రీక్ సెక్టార్‌లో పాకిస్తాన్ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడినా తీవ్ర పరిణామాలు ఉంటాయి. చరిత్రతో పాటు భౌగోళిక పరిస్థితులు కూడా మారిపోతాయి. చర్చలతో పరిస్థితులు చక్కదిద్దడానికి చాలా ప్రయత్నించాం. పాకిస్తాన్ ఉద్దేశ్యాలు ఏంటో అర్థం కావటం లేదు. సర్ క్రీక్‌లో మిలటరీని దించింది. దీంతో పాక్ ఉద్దేశ్యం ఏంటో అర్థం అయిపోయింది' అని అన్నారు.

# కేంద్ర ప్రభుత్వానికి వచ్చే మూడేళ్లు కీలకం: కిషన్‌రెడ్డి

హైదరాబాద్, అక్టోబరు3: కేంద్ర ప్రభుత్వానికి వచ్చే మూడేళ్లు చాలా కీలకమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రతి శాఖ అనేక రిఫార్మ్స్ తీసుకువస్తోందని చెప్పుకొచ్చారు. కొత్త సమస్యలు వచ్చే అవకాశం ఉందని... వాటిని సమర్థవంతంగా ఎదుర్కోవాలని సూచించారు. బ్రిటిష్ చట్టాలు ఇప్పటికీ అమలు అవుతున్నాయని తెలిపారు. వర్తమాన ప్రజల ఆలోచనలకు అనుగుణంగా చట్టాలు తేవాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆలోచిస్తున్నారని చెప్పుకొచ్చారు. ఇవాళ(శుక్రవారం) హైదరాబాద్‌లోని బీజేపీ స్టేట్ ఆఫీస్‌లో బీజేపీ స్టేట్ లీగల్ సెల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశంలో బీజేపీ తెలంగాణ చీఫ్ రాంచందర్ రావు, ఎంపీలు కే.లక్ష్మణ్, రఘునందన్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు.అర్జున్ రామ్ మేఘవాల్ ఐఏఎస్‌గా ఉన్నప్పటికీ రాజీనామా చేసి కేంద్ర మంత్రి స్థాయికి ఎదిగారని ప్రశంసించారు. బీజేపీ శ్రేణులు కేంద్ర ప్రభుత్వ ఇమేజ్ పెంచే ప్రయత్నం చేయాలని దిశానిర్దేశం చేశారు. కేంద్రం పాలసీలకు అనుగుణంగా కోర్టుల్లో మనం వాదిస్తామనేది చాలా కీలకమని తెలిపారు. రానున్న మూడేళ్లు మోదీ ప్రభుత్వానికి చాలా కీలకమని ఉద్ఘాటించారు. అందుకు ప్రత్యేకమైన శిక్షణ తరగతులు నిర్వహించాలని మార్గనిర్దేశం చేశారు. కేంద్ర ప్రభుత్వ స్టాండ్ బలంగా వినిపించేందుకు ఎఫర్ట్ పెట్టాలని సూచించారు. తెలంగాణలో అధికారంలోకి బీజేపీ రావాలి అంటే అందరం కలసి కట్టుగా పని చేయాలని కిషన్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు.కాలం చెల్లిన చట్టాలను ప్రధాని మోదీ రద్దు చేశారు: ఎంపీ లక్ష్మణ్‌కాలం చెల్లిన చట్టాలను ప్రధానమంత్రి నరేంద్రమోదీ రద్దు చేశారని బీజేపీ ఎంపీ కే.లక్ష్మణ్ తెలిపారు. దేశాన్ని ఆర్థికంగా విచ్ఛిన్నం చేసేందుకు ఇతర దేశాలు కుట్రలు పన్నుతున్నాయని విమర్శించారు. ప్రధాని



మోదీ విజనరీ లీడర్ కాబట్టి సూక్ష్మంగా స్పందిస్తున్నారని చెప్పుకొచ్చారు. జీఎస్టీ తగ్గింపుతో దీపావళి వెలుగులు పేదల ఇండ్లలో నిప్పుతున్నారని వివరించారు. అగ్రదేశాలు అడ్డగోలు టారిఫ్‌లతో భారతదేశాన్ని ఉక్కిరిబిక్కిరి చేయాలని చూస్తున్నాయని ధ్వజమెత్తారు. ఇండియా ఎదుగుదలను చాలా దేశాలు జీర్ణించుకోలేక పోతున్నాయని ఫైర్ అయ్యారు. స్వదేశీ వస్తువుల వినియోగించడం ద్వారా.. మన ఆదాయం ఇతర దేశాలకు వెళ్లకుండా ఉంటుందని వెల్లడించారు. దీని ద్వారా పెట్టుబడులు పెరుగుతాయని... ఇతరులకు ఉపాధి కలుగుతోందని ఎంపీ లక్ష్మణ్ పేర్కొన్నారు.న్యాయవాదులకు భద్రత కల్పించే చట్టాలు రావాలి:రామచందర్ రావుప్రజలకు త్వరిగతిన న్యాయం దక్కాలని గత చట్టాలను రద్దు చేసి.. భారత న్యాయ సంహిత చట్టాలను మోదీ సర్కార్ తెచ్చిందని బీజేపీ తెలం గాణ అధ్యక్షుడు రాంచందర్ రావు తెలిపారు. హైదరాబాద్ నడి రోడ్డుపై గతంలో ఓ న్యాయవాది దంపతులను నరికి చంపారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కేసు వేసిన వాళ్లను వెనక్కి తీసుకోకపోతే హత్య చేశారని చెప్పుకొచ్చారు. సీబీఐ దర్యా ప్తు ప్రస్తుతం జరుగుతోందని వివరించారు. న్యాయవాదులకు భద్రత కల్పించే చట్టాలు రావాలని రాంచందర్ రావు ఆకాంక్షించారు.

# కామారెడ్డిలో కత్తిపోట్ల కలకలం

కామారెడ్డి: జిల్లా కేంద్రంలో అర్ధరాత్రి కత్తిపోట్ల కలకలం రేపాయి. స్థానికంగా ఏర్పాటు చేసిన శాస్త్రి దుర్గామాత దాండియా వద్ద రెండు గ్రూపుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలో మద్యం మత్తులో ఉన్న యువకులు ఒకరిపై ఒకరు పరస్పరం కత్తులతో దాడి చేసుకున్నారు. ఈ దాడిలో ఐదుగురు యువకులకు చేతులు, పొట్ట, వీపు భాగలలో గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు పోలీసులకు సమచారం అందించారు.సమాచారం అందుకన్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని రెండు గ్రూపులను చెదరగొట్టారు. అనంతరం గాయపడిన యువకులను చికిత్స నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడ్డ వారిని రాహుల్, మణిరాజు, మణికంఠ, కిరణ్, బాలాజీలుగా గుర్తించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. దీంతో స్థానికులు.. భయాందోళనకు గురయ్యారు.




# వస్తా తెలంగాణకు వచ్చే ఎన్నికల్లో రేవంత్ రెడ్డిని ఓడిస్తా

న్యూఢిల్లీ: జనస్వరాజ్ పార్టీ వ్యవస్థాపకుడు, ఎన్నికల వ్యూహాకర్త ప్రశాంత్ కిషోర్. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి వార్నింగ్ ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో రేవంత్‌ను ఓడిస్తామని, రాహుల్ గాంధీ కాదు, ఆయన్ను ఎవరూ రక్షించలేరని ప్రశాంత్ కిషోర్ అన్నారు. బీహారీలను తక్కువ చేసి మాట్లాడిన రేవంత్‌కు గుణపాఠం చెబుతామన్నారు. టైమ్స్ నౌకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ విషయాన్ని తెలిపారు. ఈ ఏడాది చివరలో జరగబోయే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న ప్రశాంత్ కిషోర్.. బీహారీలను ఉద్దేశిస్తూ రేవంత్ చేసిన వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. బీహారీలను కించపరుస్తూ రేవంత్ చేసిన వ్యాఖ్యలను కిశోర్ తప్పుపట్టారు. భగవంతుడు టైం ఇచ్చాడని, వాళ్ల లెక్క సరి చేస్తామన్నారు. బీహారీ ప్రజలను తిట్టే వ్యక్తికి సలహాలు ఇవ్వబోమని, వాళ్ల లెక్కను తర్వాత సెటిల్ చేస్తామన్నారు.తమ పార్టీని గెలిపించాలని కోరుతూ రేవంత్ రెడ్డి మూడుసార్లు తనను కలిసినట్లు ప్రశాంత్ కిషోర్ గుర్తు చేశారు. కానీ తామేమీ సాయం చేయలేదన్నారు. తొలిసారి ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి .. బీహార్ ప్రజలను హేళన చేసే విధంగా మాట్లాడినట్లు తెలిపారు. బీహార్ ప్రజల డీఎన్ఏ.. తెలంగాణ ప్రజల డీఎన్ఏ కన్నా తక్కువ అని




రేవంత్ పేర్కొనడాన్ని ఆయన తప్పుపట్టారు. బీహారీల డీఎన్ఏ ఖరాబైందన్న రేవంత్‌కు వచ్చే ఎన్నికల్లో తెలుస్తుందని, ఎవరి దిమాక్ ఖరాబైందో అప్పుడు చూపిస్తామని ప్రశాంత్ కిషోర్ అన్నారు.మేం ఎవరికీ భయపడం అని, రాహుల్ గాంధీ కాదు కదా, ఎవరికీ భయపడమన్నారు. బీహారీ ప్రజలను తిట్టే వ్యక్తుల కు బుద్ధి చెబుతామన్నారు. శక్తినంతా వాడి రేవంత్‌ను ఓడిస్తా నన్నారు. రాహుల్ గాంధీ కూడా రేవంత్‌ను కాపాడలేరన్నారు. బీహార్ ప్రజలను నిందించి, రాజనీతి చేస్తావా అని ప్రశ్నించారు. మేం ఎవరినైనా తిట్టామా అని ప్రశాంత్ అడిగారు. తెలంగాణకు వచ్చి మిమ్మల్ని ఓడిస్తామన్నారు. తెలంగాణ ప్రజల కన్నా బీహారీల డీఎన్ఏ తక్కువ అయితే, మరి మీరెందుకు వచ్చి సలహాలు తీసుకున్నారని రేవంత్‌ను ఆయన ప్రశ్నించారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు ఎక్సైజ్ శాఖ కీలక ఆదేశాలు

హైదరాబాద్: తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నగరా మోగింది. మొత్తం ఐదు దశల్లో ఎంపీటీసీ, సర్పంచ్, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహిం చేందుకు ఎన్నికల కమిషన్ రెడీ అయ్యింది. ఈ నెల అనగా అక్టోబర్ 9వ తేదీ నుంచి నామినేషన్లు స్వీకరిస్తామని ఎన్నికల సంఘం తెలిపింది. ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో నగదు, మద్యం రవాణాను అడ్డుకు నేందుకు పోలీసులు, అబ్కారీ శాఖ అధికారులు రంగంలోకి దిగారు. ఎక్కడికక్కడ ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో అబ్కారీ శాఖ కీలక ప్రకటన చేసింది. ఆ వివరాలు.తెలంగాణలో సర్పంచ్, జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల షెడ్యూల్ విడుదల అయిన నేపథ్యంలో అబ్కారీ శాఖ అలర్ట్ అయ్యింది. రాష్ట్రంలో అక్రమ మద్యాన్ని అరికట్టేందుకు అధికారులు ముందస్తు ప్రణాళికలు రచిస్తున్నారు. ముఖ్యంగా సరిహద్దు రాష్ట్రాల నుండి తెలంగాణలో అక్రమంగా మద్యం ప్రవేశించకుండా చూడటం కోసం సరిహద్దుల్లో ఉన్న అన్ని తపాలా, పోలీస్, ఎక్సైజ్ స్టేషన్లను అలర్ట్ చేశారు.ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న 34 ఎక్సైజ్ జిల్లాల పరిధిలోని.. 139 పోలీస్ స్టేషన్లలో గుడుంబా తయారీ, అమ్మకం, సరఫరా మీద ప్రత్యేక నిఘా పెట్టారు. దీంతో పాటుగా ఇతర రాష్ట్రాల నుంచి తెలంగాణ కు నల్లబెల్లం మద్యం, ఇతర అక్రమ మద్యం రాకుండా తనిఖీ కేంద్రాలను ఏర్పాటు చేశారు. తెలంగాణ సరిహద్దు రాష్ట్రాలైన ఏపీ, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్రల నుంచి అక్రమ మద్యం రాష్ట్రంలోకి రాకుండా అడ్డుకునేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఇందుకోసం జిల్లాల వారీగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గట్టి నిఘా ఏర్పాటు చేస్తున్నారు.ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో.. అబ్కారీ శాఖ అధికారులు.. మద్యం దుకాణదారులను అలర్ట్ చేస్తున్నారు. అక్రమ మద్యం అమ్మకం వల్ల తలెత్తే సమస్యలు, ఎన్నికల నియమావళిపై అవగాహన కల్పిస్తున్నారు. నియమాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోవడం మాత్రమే దుకాణాలను తాత్కాలికంగా మూసి వేస్తామని హెచ్చరించారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా తెలంగాణలోని మొత్తం 12,733 గ్రామ పంచాయతీలు, 1,12,288 వార్డుల్లో ఎలక్షన్ జరగనుంది. అక్టోబర్ 9న నామినేషన్ల ప్రక్రియతో మొదలయ్యే ఎన్నికల సమరం.. నవంబర్ 11వ తేదీన ఎంపీటీసీ, జడ్పీటీసీ ఓట్ల లెక్కింపు ప్రక్రియతో ముగియనుంది. సర్పంచ్ ఎన్నికలు ముగిసిన తర్వాత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ఫలితాలు వెల్లడికానున్నాయి.




# చార్మినార్ నీడలో గంజాయి బ్యాచ్ ఆగడాలు

హైదరాబాద్: హైదరాబాద్‌లో గంజాయి వినియోగం పెరిగిపోతోంది. ముఖ్యంగా పాతబస్తీ, చార్మినార్ ప్రాంతాల్లో దీని ప్రభావం తీవ్ర మవుతోంది. ఈ ప్రాంతాలలో గంజాయి బ్యాచ్‌లు విచ్చలవిడిగా తిరుగుతూ అరాచకం సృష్టిస్తున్నారు. స్థానిక ప్రజలతో పాటు వ్యాపారులను బెదిరిస్తూ.. అన్యాయంగా డబ్బులు వసూలు చేస్తూ.. రెచ్చిపోతున్నారు. ఈ బ్యాచ్‌లు తమకు మామూలు డబ్బులు ఇవ్వకపోతే దాడులు చేయడం, పదేపదే బెదిరించడం, రోజూ వచ్చి వసూళ్లకు పాల్పడటం సర్వసాధారణంగా మారింది. పాత బస్తీ, చార్మినార్ ప్రాంతాల్లో గంజాయి వినియోగం రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో అక్కడి ఫుట్‌పాత్ వ్యాపారులు, తోపుడు బండ్ల చిరు వ్యాపారులు.. ఈ గంజాయి బ్యాచ్‌ల ఆగడాలతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.రోజంతా కష్టపడి అమ్మితే వచ్చేది అంతంతమాత్రమే అని, దాన్ని కూడా గంజాయి బ్యాచ్ బెదిరించి లాక్కుంటున్నారని వ్యాపారులు వాపోతున్నారు. పోలీసులు స్పందించి రక్షించాలని కోరుతున్నారు. చార్మినార్ ప్రాంతం ప్రఖ్యాత పర్యాటక ప్రాంతం కావడంతో అక్కడికి వచ్చే పర్యాటకులు కూడా ఈ గంజాయి బ్యాచ్‌ల వేధింపులకు గురవుతున్నారు. వారి ఎదుటే రోడ్లపై గంజాయి బ్యాచ్‌లు



రౌడీలుగా ప్రవర్తించడంతోపాటు.. పలు ప్రాంతా లను అడ్డాగా చేసుకుని. వసూళ్ల కోసం గుంపు లుగా కూర్చుంటున్నారు. దీంతో పర్యాటకులు భయంతో అక్కడ నిలబడలేకపోతు న్నారు.ఇలాంటి వారితో చార్మినార్ పర్యాటక రంగం కూడా దెబ్బ తింటోందన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఈ సంఘటనలు పర్యాట కులకు ఇబ్బంది కలిగించడమే కాకుండా చిరు వ్యాపారులకు కూడా నష్టం తెచ్చిపెడుతున్నాయి. ఇలాంటి ఘటనలు తరచూ జరగ డంతో ప్రజలు భయాందోళనకు గురవు తున్నారు. స్థానిక పోలీసు అధికారులు, ప్రభుత్వ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని స్థాని కులు కోరుతున్నారు. గంజాయి వినియోగాన్ని అరి కట్టడంతో పాటు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలంటున్నారు

# నిర్లక్ష్యంగా కారు నడిపి సామాన్యుడి ప్రాణం తీసిన కాంగ్రెస్ నేత కొడుకు



హైదరాబాద్ నగరానికి చెందిన ఓ కాంగ్రెస్ నాయకుడి కుమారుడు ఓ సామాన్యుడి ప్రాణం తీశాడు. మరో వ్యక్తి తీవ్ర గాయాలతో ఆస్పత్రి పాలయ్యేలా చేశాడు. చాంద్రాయన్ గుట్ట క్రాస్ రోడ్ దగ్గర రోడ్డు వెంట నడుచుకుంటూ వెళ్తున్న ఇద్దరిని కాంగ్రెస్ నాయకుడు అలీ మస్కటీ కుమారుడు %ూ 12 జూా% 8644 నెంబర్ కారుతో ఢీకొట్టాడుఈ ఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వారిని వెంటనే ఆస్పత్రికి తరలించగా ఒకరు చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయినట్లు పోలీసులు నిర్ధారించారు. మరో వ్యక్తి చికిత్స పొందుతున్నాడు. కాగా రోడ్డు ప్రమాదం జరగగానే ఘటనా స్థలం నుంచి జారుకునేందుకు ప్రయత్నించిన నిందితుడిని స్థానికులు ఆపారు. అందుకు సంబంధించిన దృశ్యాలు కింది వీడియోలో ఉన్నాయి.

# ఫలక్‌నుమా ఆర్వోబీ జాతికి అంకితం

హైదరాబాద్: హైదరాబాద్‌లోని పాతబస్తీ ప్రజలకు ఎన్నోఏళ్లుగా ఉన్న ట్రాఫిక్ సమస్యఈ రోజుతో కొంతవరకు తీరుతుంది. సికింద్రాబాద్‌ఫలక్‌నుమా(బ్రాడ్‌గేజ్ లైన్‌పై జీహెచ్ఎంసీ రూ.52.03 కోట్లతో నిర్మించిన రోడ్డు ఓవర్ బ్రిడ్జిని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ప్రారంభించారు. హైదరాబాద్‌లోని కొన్ని రక్షణ శాఖ భూములను కీలకమైన ప్రజా ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వానికి విడిచిపెట్టడానికి సానుకూలంగా పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చిన రక్షణ మంత్రిత్వ శాఖకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్, సికింద్రాబాద్ లో నివసిస్తున్న ప్రజలకు కీలకమైన మౌలిక సదుపాయాల అవసరాలను తీర్చడంలో, పౌర సౌకర్యాలను మెరుగుపరచడంలో రక్షణ శాఖ భూములు ఎంతగానో ఉపయోగపడతాయని మంత్రి పొన్నంతెలిపారు. ప్రజా వినియోగం కోసం కొన్ని రక్షణ భూములను ఇవ్వడానికి అంగీకరించిన ందుకు భారత ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, ఎమ్మెల్సీలు మీర్జా రియాజ్ ఉల్ హసన్ ఎఫెండీ, మీర్జా రహమత్ బేగ్ ఎమ్మెల్యేలు మహమ్మద్ ముబీన్, మీర్ జుల్ఫికర్ అలీ, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, చార్మినార్ జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేటర్లు పాల్గొన్నారు.నాలుగు వరుసల ఆర్ఓబీఇప్పటికే ఉన్న పాత ఆర్వోబీని పునరుద్ధరించి, దానికి సమాంతరంగా కొత్త వంతెనను నాలుగు వరుసలతో నిర్మించారు. బార్కస్ జంక్షన్ నుంచి ఫలక్‌నుమా బస్ డిపో, రైల్వే స్టేషన్, చార్మినార్ వైపు వాహనాల రాకపోకలు సులభం కానున్నాయి. గంటల తరబడి నిలిచిపోయే ట్రాఫిక్ సమస్య తొలగిపోనుంది.



## వైసీపీ నేత నాగార్జున యాదవ్ వీరంగం హెూటల్ యజమానిపై దాడి.




**పల్నాడు:** వైసీపీ నేత నాగార్జున యాదవ్ వీరంగం.. హెూటల్ యజమానిపై దాడి.పల్నాడు: సత్తెనపల్లి పట్టణంలో వైసీపీ నేత నాగార్జున యాదవ్ వీరంగం సృష్టించారు. గుడ్ మార్నింగ్ హెూటల్ యజమానిపై యనమల నాగార్జున యాదవ్ దాడికి పాల్పడ్డారు. సరైన సమయంలో టిఫిన్ అందించలేదని హెూటల్ యజమాని శేఖర్, సిబ్బందిపై ఆయన అనుచరులతో దాడకి దిగారు. ఈ ఘర్షణలో హెూటల్ సిబ్బందిలో ఇద్దరికి గాయాలయ్యాయి. తాను పిలిస్తే.. ఊళ్లకు ఊళ్ళు కదలి వస్తాయని హెూటల్ యజమాని శేఖర్‌కు నాగార్జున యాదవ్ వార్నింగ్ ఇచ్చారు.ఈ ఘటనతో తీవ్ర భయాందోళనకు గురైన యజమాని శేఖర్ పోలీసులను ఆశ్రయించారు. ఈ ఘటనతో తీవ్ర భయాందోళనకు గురైన యజమాని శేఖర్ పోలీసులను ఆశ్రయించారు. సత్తెనపల్లి పోలీస్ స్టేషన్‌లో నాగార్జున యాదవ్‌పై ఫిర్యాదు చేశారు.సత్తెనపల్లి పోలీస్ స్టేషన్‌లో నాగార్జున యాదవ్‌పై ఫిర్యాదు చేశారు. శేఖర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. హెూటల్ యజమాని, సిబ్బందిపై దాడి చేసిన వారిని త్వరలోనే అదుపులోకి తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు.

## అంబేద్కర్ విగ్రహానికి నిప్పు



**అమరావతి, అక్టోబర్ 3:** చిత్తూరు జిల్లాలో అంబేద్కర్ విగ్రహానికి మంటలు అంటుకున్న ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుఆరా తీశారు. వెదురుకుప్పం మండలం దేవళంపేటలో అంబేద్కర్ విగ్రహానికి మంటలు అంటుకున్న కారణంగా జరిగిన నష్టంపై ముఖ్యమంత్రి వివరాలను అడిగి తెలుసుకున్నారు. విగ్రహానికి ఆనుకుని ఉన్న షెడ్డుకు ఆగంతకులు రాత్రి నిప్పు పెట్టడటంతో అంబేద్కర్ విగ్రహానికి నష్టం జరిగిందని అధికారులు వివరించారు. జాతీయ నేతల విగ్రహాలకు అవమానం జరిగేలా ఎవరు ప్రవర్తించినా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు సీఎం.ఉన్నతాధికారులు ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేస్తున్నారని ముఖ్యమంత్రికి అధికారులు తెలియజేశారు. ఘనటపై సమగ్ర విచారణ జరిపి నిందితులపై చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు.కాగా.. చిత్తూరు జిల్లా దురుకుప్పం మండలం దేవలంపేటలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి గుర్తుతెలియని వ్యక్తులు నిప్పుపెట్టారు. దీంతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టడంపై స్థానిక దళిత సంఘాలు, నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు.

## తాడిపత్రిలో ఉద్రిక్తత పెద్దారెడ్డిని అడ్డుకున్న పోలీసులు



**అనంతపురం:** తాడిపత్రిలో మరోసారి ఉద్రిక్తత వాతావరణం చోటుచేసుకుంది. వైఎస్సార్‌సీపీ నేత, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని పోలీసులు అడ్డుకు న్నారు. వివాహానికి హాజరయ్యేందుకు వెళు తుండగా.. కేతిరెడ్డి పెద్దారెడ్డిని పోలీ సులు నిర్బంధించారు. తాడిపత్రి పట్ట ణంలోని పుట్లూరు రహ దారిలో పెదా ఢ్డిని అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు పెద్దారెడ్డికి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ఈ మేరకు పోలీసులపై పెద్దారెడ్డి నిప్పులు చెరిగారు.తాను వివాహానికి వెళ్తానని పోలీసులకు ముందే లేఖ ద్వారా సమాచారం ఇచ్చానని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తెలిపారు. పోలీసులకు ముం దస్తు సమాచారం ఇచ్చినా.. ఎందుకు అడ్డుకున్నారో చెప్పాలని నిలదీశారు. దీంతో చాలసేపటి వరకు పోలీసులకు పెద్దారెడ్డికి మధ్య మాటల యుద్ధం కొనసాగింది. కొద్దిసేపటి తరువాత చేసేం ేమిలేక.. కేతిరెడ్డి పెద్దారెడ్డి వివాహ కార్యక్రమానికి వెళ్లకుండానే తిరిగి తన ఇంటికి వెళ్లిపోయారు.

## మలేషియా ప్రతినిధులతో నారాయణ కీలక భేటీ



**అమరావతి, అక్టోబర్ 3:** సచివాలయంలో మలేషియా ప్రతినిధులతో మంత్రి నారాయణ , సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు(శుక్రవారం) భేటీ అయ్యారు. ఈ సమావేశంలో మలేషియాలోని సెలాంగార్ స్టేట్ ఎక్స్‌కో మంత్రి పప్పారాయుడు, క్లాంగ్ ఎంపీ గనబతిరావ్, మలేషియా – ఆంధ్రా బిజినెస్ ఛాంబర్ ప్రతినిధులు పాల్గొన్నారు. అమరావతిలో జరుగుతున్న నిర్మాణ పనుల పురోగతిని క్షేత్ర స్థాయిలో పరిశీలించిన తర్వాత భేటీ జరుగుతోంది. అమరావతి నిర్మాణం గురించి మలేషియా బృందానికి మంత్రి వివరించారు. రెండున్నరేళ్లలో అమరావతి రాజధాని రెండున్నరేళ్లలో అమరావతినిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు.సీఎం చంద్రబాబు నాయకత్వంలో ప్రపంచలో టాప్ 5 రాజధానుల్లో అమరావతిని ఒకటిగా రూపుదిద్దుతామని వివరించారు. అమరావతిలో పెట్టుబడులు పెట్టేందుకు మలేషియాకు చెందిన పలు ప్రైవేట్ సంస్థలు ఆసక్తి చూపారు. రాబోయే 5 ఏళ్లలో 6000 నుంచి 10000 కోట్ల పెట్టుబడులు పెట్టేలా పలు ప్రాజెక్ట్‌లను మంత్రి నారాయణకు మలేషియా ప్రతినిధులు వివరించారు.

## వరద పరిస్థితులపై హెూంమంత్రి అనిత ఆరా




**అమరావతి, అక్టోబర్ 3:** భారీ వర్షాలతో నాగావళి, వంశధార నదులు ఉప్పొంగిన నేపథ్యంలో శ్రీకాకుళం, మన్యం, విజయనగరం కలెక్టర్లు, ఎస్పీలతో హెూంమంత్రి వంగలపూడి అనిత (శుక్రవారం) సమీక్ష నిర్వహించారు. ప్రస్తుత వరద పరిస్థితులపై ఆరా తీశారు. జిల్లాల్లో కంట్రోల్ రూమ్స్ 24/7 అలెర్ట్‌గా ఉండాలని ఆదేశించారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా చూడాలని... ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. వరద సహాయక చర్యలకు ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, పోలీస్, ఫైర్ సిబ్బంది వెంటనే స్పందించాలన్నారు.వంశధార, నాగావళి నది లోతట్టు ప్రాంత ప్రజలకు ఎప్పటికప్పుడు హెచ్చరిక మెసేజ్లు పంపాలని ఆదేశించారు. విపత్తుల సమాచారం, సహాయం కోసం టోల్ ఫ్రీ నెంబర్లు 112, 1070, 18004250101 సంప్రదించాలన్నారు. విపత్తుల సంస్థ హెచ్చరిక సందేశం వచ్చినప్పుడు ప్రజలు సురక్షితమైన భవనాల్లో ఉండాలని హెూం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి అనిత సూచనలు చేశారు.మరోవైపు వంశధా నది పరివాహక ప్రాంతంలో దిగువున ఉన్న గ్రామ ప్రజలకు మూడవ ప్రమాద హెచ్చరిక జారీ చేయడమైనని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ప్రకటించారు. వంశధార నదికి గొట్ట బ్యారేజ్ వద్ద దిగువకు 1, 04, 891 క్యూసెక్కుల నీరు వస్తుందన్నారు. లోతట్టు ప్రాంతంలో ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. అధికారులు ఎప్పకప్పుడు సమాచారం తెలియజేయాలని కలెక్టర్ స్వప్నిల్ ఆదేశించారు.

## ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యంగా ప్రధాని మోదీ కార్యక్రమాలు



**రాజమండ్రిఅక్టోబరు3:** ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యంగా ప్రధాన మంత్రి నరేంద్రమోదీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ వ్యాఖ్యానించారు. భారతదేశం అనేక విదేశీ సవాళ్లని ఎదుర్కొంటున్నా.. మోదీ ప్రభుత్వం జీఎస్టీని తగ్గించిందని ఉద్ఘాటించారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత రక్షణ రంగంలో విదేశాలకు ఎగుమతులు పెరిగాయని గుర్తుచేశారు పీవీఎన్ మాధవ్.(శుక్రవారం) రాజమండ్రి సుబ్రహ్మణ్యం మైదానంలో ఖాదీ సంతను పీవీఎన్ మాధవ్ సందర్శించారు. ఖాదీ వస్త్రాలు వినియోగిస్తామని పీవీఎ న్ మాధవ్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీవీఎన్ మాధవ్ మీడియాతో మాట్లాడారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ జీఎస్టీ గురించి అసత్యాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. జీఎస్టీ 2.0ని కాంగ్రెస్ రాష్ట్రాలు కూడా అంగీక రించిన విషయం రాహుల్ గాంధీకి తెలియదా అని ప్రశ్నల వర్షం కురిపించారు పీవీఎన్ మాధవ్.దేశ ఆర్థిక స్వావలంబన కోసం మరోసారి స్వదేశీ ఉద్యమం చేపట్టామని నొక్కిచెప్పారు. కూటమి ప్రభుత్వం సూపర్ సేవింగ్స్ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని ప్రశంసించారు. తగ్గించిన జీఎస్టీని ఆరు సంవత్సరాల వరకు కేంద్రమే భరిస్తోందని తెలిపారు.పెట్రోల్‌పై జీఎస్టీని తగ్గించడానికి రాష్ట్ర ప్రభుత్వాలు అంగీకరించట్లేదని చెప్పుకొచ్చారు. పెట్రోల్‌పై కేంద్రం విధిస్తున్న జీఎస్టీ 18 శాతమే నని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వాలు విధించే జీఎస్టీ దీనికి రెండు రెట్లు అదనంగా ఉంటోందని వెల్లడించారు. దేశవ్యాప్తంగా పెట్రోల్‌పై కూడా ఒకే రేటును తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం ఆలోచన చేస్తోందని పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు.

## తిరుపతికి ఉగ్ర బెదిరింపులు విస్తృత తనిఖీలు



**తిరుపతి, అక్టోబర్ 3:** తిరుపతిలో ఉగ్రవాదుల బాంబు బెదిరిం పులు తీవ్ర కలకలం రేపుతోంది. ఉగ్రవాదుల బెదిరింపులతో పోలీసులు అప్రమత్తమయ్యారు. తిరుపతిలోని పలు ప్రాంతాల్లో బాంబు డిస్పోజల్ బృందాలు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. రెండు అనుమానాస్పద మెయిల్స్‌తో పోలీసులు తనిఖీలు నిర్వహి ంచారు. తమిళనాడు కేంద్రంగా ఐఎస్ఐ, మాజీ ఎల్‌టీటీఈ మిలి టెంట్లు కుట్ర పన్నినట్లు బెదిరింపులు చేస్తూ గుర్తుతెలియని వ్యకు ్తలు మెయిల్ పంపారు. తిరుపతిలో నాలుగు ప్రాంతాల్లో ఆర్డీఎక్స్ పేలుడు పదార్థాలను పేల్చబోతున్నట్లు బెదిరింపులకు దిగారు.ఈ క్రమంలో అప్రమత్తమైన పోలీసులు తిరుపతిలో ఆర్టీసీ బస్టాండ్, శ్రీనివాసం, విష్ణు నివాసం, కపిలతీర్థం, గోవిందరాజుల స్వామి ఆలయం ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు. జడ్జిల నివాస సముదాయం, కోర్టు ప్రాంతాల్లో పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ నెల 6న సీఎం చంద్రబాబు నాయుడుతిరుపతి పర్యటన నేప థ్యంలో వ్యవసాయ కళాశాల హెలిప్యాడ్ వద్ద తనిఖీలు చేశారు. అలాగే తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయం, తిరుమల, శ్రీకాళహస్తి దేవస్థానాల్లోనూ బీడీ టీమ్స్ సోదాలు నిర్వహించింది. తిరుపతికి బాంబు బెదిరింపు రావడంతో భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.వాటిని నమ్మొద్దు: ఎస్పబా ంబు బెదిరింపులపై జిల్లా ఎస్పీ సుబ్బరా యుడు మాట్లాడుతూ.. ఈ మెయిల్స్ ద్వారా వివిధ రాష్ట్రాలలో బాంబులు పెట్టినట్లు బెదిరి ంపులు వచ్చా యన్నారు. కొద్ది రోజుల క్రితం తిరుపతి జిల్లాకు కూడా ఇలాంటి బెదిరింపు ఈ మెయిల్ వచ్చిందని అన్నారు. బెదిరింపుల నేపథ్యంలో జిల్లా పోలీసులు అప్రమత్తంగా ఉండి తగిన చర్యలు చేపట్టామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామన్నారు. ఈ మెయిల్స్ సమాచారంపై కేసు నమోదు చేసి.. తగిన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. భక్తులు, ప్రజలు భయభ్రాంతులకు గురికావద్దని.. అపోహలు, ఊహాగానాలను నమొద్దని ఎస్పీ సుబ్బరాయుడు సూచించారు.

## ఏపీలో ఆ జిల్లాకు మహర్దశ ఫ్యూచర్ పెట్టుబడులకు హబ్



**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థలు ఆసక్తి చూపిస్తున్న సంగతి తెలిసిందే. గూగుల్, కాగ్నిజెంట్, టీసీ ఎస్ వంటి ఐటీ సంస్థలతో పాటుగా రిలయన్స్, లులూ వంటి ప్రముఖ సంస్థలు కూడా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు సంసిద్ధత వ్యక్తం చేస్తున్నాయి. ఈ క్రమంలోనే ఏపీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ మరో గుడ్ న్యూస్ వినిపించారు. రాష్ట్రంలో త్వరలోనే ఏరో స్పేస్, డిఫెన్స్ ఎకో సిస్టమ్ ఏర్పాటు కానుందని మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. అనంతపురంలో డిఫెన్స్ ఎకో సిస్టమ్, ఏరో స్పేస్ ఏర్పాటు కానుందని తెలిపారు. కర్ణాటక రాజధాని బెంగళూరు ఉత్తర దిశగా ఇండస్ట్రీలు విస్తరిస్తున్న నేప ్థ్యంలో.. అనంతపురం భవిష్యత్తులో కొత్త పెట్టుబడులకు హబ్‌గా మారుతుందని నారా లోకేష్ అంచనా వేశారు. బెంగళూరుకు దగ్గరగా ఉండటంతో పెట్టుబడులకు అనంతపురం అనుకూల ప్రాంతంగా మారిందని నారా లోకేష్ అభిప్రాయపడ్డారరూ.174 కోట్లతో ఏడు రోడ్ల నిర్మాణం. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థలు ఆసక్తి చూపుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే అనంతపురం జిల్లా పెట్టుబడులకు హబ్‌గా మారుతుందని ఏపీ మంత్రి నారా లోకేష్ జోస్యం చెప్పారు. బెంగళూరు ఉత్తరం వైపుగా పరిశ్రమల ఏర్పాటు జరుగుతోందన్న నారా లోకేష్. ఈ క్రమంలోనే అనంతపురం జిల్లా పెట్టుబడులకు అనుకూలంగా మారిందని అన్నారు. మరోవైపు బెంగళూరును వద్దనుకునే కంపెనీలు ఏపీకి రావాలంటూ నారా లోకేష్ ఇటీవల కోరుతున్న సంగతి తెలిసిందే.ఆ చుట్టుపక్కల ప్రాంతాల రూపురేఖలు మారిపోతాయ్. !బెంగళూరులోని కంపెనీలు ఉత్తర బెంగళూరు, వైట్ ఫీల్డ్ వైపు వెళు ్తన్నాయంటూ వచ్చిన ఓ నివేదికపై మంత్రి నారా లోకేష్ ఈ విధంగా స్పందించారు. బెంగళూరుకు కొంచెం ఉత్తరం వైపు వస్తే అనంతపురం పెట్టుబడులకు అనుకూల ంగా ఉంటుందని పేర్కొన్నారు. మరోవైపు అనంతపురం జిల్లాకు సంబంధించి పలు రంగాలలో పెట్టుబడులకు అవకాశాలు ఉన్నాయి. హార్టికల్చర్, హాస్పిటాలిటీ, విండ్ఎనర్జీ వంటి రంగాలలో పెట్టుబడులకు అనంత అనుకూలంగా ఉంది. అనంతపురం జిల్లాలో ఎక్కువగా అరటి, టొమాటో, మిరప, మామిడి సాగు చేస్తుంటారు.ఈ నేపథ్యంలో వీటి ప్రాసెసింగ్, కోల్డ్ స్టోరేజీకి సంబంధించిన పరిశ్రమలకు అవకాశాలు ఉన్నాయి. ఇక బెంగళూరు–హైదరాబాద్ జాతీయ రహదారి జిల్లా మీదుగా వెళ్తూ ఉండటంతో హాస్పిటాలిటీ రంగంలో పెట్టుబడులకు కూడా అవకాశాలు ఉన్నాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## గ్యాంగ్‌రేప్ దుర్మార్గులను చిత్తూరు పోలీసులు ఏం చేశారో చూశారా



**చిత్తూరు జిల్లా:** మురకంబట్టు ప్రాంతంలో మైనర్ బాలికపై సామూహిక అత్యాచార ఘటనలో ముగ్గురు నిందితులను చిత్తూరు జిల్లా పోలీసులు అరెస్ట్ చేశారు. నగరవనంలో ఒంటరిగా ఉన్న ప్రేమజంటను అటవీశాఖ సిబ్బంది పేరుతో బెదిరించి నిందితులు దారుణానికి పాల్పడ్డారు.. ప్రేమికుడిని నిర్బంధించి యువతిపై అత్యాచారానికి పాల్పడి, రికార్డు చేసినట్లు పోలీసులు వెల్లడించారు.. ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు.. శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. అనంతరం కోర్టులో హాజరుపరిచారు. ఈ సందర్భంగా నిందితు లకు బేడీలు వేసి నడిరోడ్డుపై కిలోమీటర్ మీర నడిపించి తీసుకె ళ్లారు. ఈ క్రమంలో.. ప్రజలు శాపనార్థాలు పెడుతూ నిందితుల్ని తిట్టిపోశారు. కిశోర్, మహేష్, హేమంత్‌ని నిన్న గుడిపా లరోడ్డులో అరెస్ట్ చేసిన పోలీసులు.. నిందితులపై పోక్సో, అట్రా సిటీ, రాబరీ, హత్యాయత్నం, కిడ్నాప్ సెక్షన్లు నమోదు చేశా రు.ఒంటరి అమ్మాయిలు, ప్రేమ జంటలను లక్ష్యంగా చేసుకొని వారి గోప్యతను వీడియోలు తీసి వారిని బెదిరించి వారి వద్ద నగ దును దోచుకొని వారిని శారీరకంగా అనుభవించే వారని పోలీ సులు తెలిపారు. చిత్తూరులోని మురకంబట్టు ప్రాంతంలో 25-09-2025న మైనర్ బాలికపై జరిగిన అత్యాచార ఘటనలో.. ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసి ముగ్గురు నిందితులు మహేష్, కిషోర్, హేమంత్ ప్రసాద్ ను అరెస్ట్ చేసినట్లు చిత్తూరు తాలుకా పోలీసులు వెల్లడించారు.ఈ నెల 25-09-2025న ముర కంబట్టు నగరవనం పార్కులో ఒంటరిగా ఉన్న ప్రేమజంటపై ముగ్గురు వ్యక్తులు దాడి చేసి, వారి వద్దనున్న విలువైన వస్తువు లను దోచుకుని, గాయపరచడంతో పాటు బాలికపై అత్యాచారం చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ నేపథ్యంలో బాధిత యువకుడు 29-09-2025న చిత్తూరు తాలూకా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. తాలూకా ఎస్.ఐ. మల్లికార్జున కేసు నమోదు చేశారు. అనంతరం బాధిత బాలిక ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా చిత్తూరు తాలూకా పోలీస్ స్టేషన్‌లో 30-09-2025న పోక్సోతోపాటు.. పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.దీనిపై జిల్లా ఎస్పీ తుషార్ డూడి, %ఖూా% ఆదేశాల మేరకు, చిత్తూరు సబ్‌డివిజన్ డి.ఎస్.పి. టి. సాయినాథ్ ఆధ్వర్యంలో మూడు ప్రత్యేక బృందాలు ఏర్పాటు బెంగుళూరు తదితర ప్రాంతాలలో గాలింపు చేపట్టారు. తాజాగా అందిన సమాచారం ఆధారంగా, చిత్తూరు పట్టణంలోని చెన్నమ్మ గుడిపల్లి రహదారి వద్ద వాకర్స్ అసోసియేషన్ నిర్మించిన యోగ అరుగుల సమీపంలో నిందితులను అరెస్టు చేశారు.1 మహేష్: 2019లో చిత్తూరు తాలూకా పరిధిలో ఒక మైనర్ అమ్మాయిని ఈవ్‌టీజింగ్ చేసిన కేసులో నిందితుడిగా ఉన్నాడు. %ూా%2 కిషోర్: 2022లో పట్టణంలోని ఒక వైన్‌షాప్‌లో పనిచేస్తూ, అక్కడి మద్యం బ్లాక్‌లో విక్రయిస్తున్నాడని కేసు నమోదు అయింది.కాలక్షేపం కోసం పార్కుకు వచ్చే ప్రేమ జంటలను లక్ష్యంగా చేసుకొని.. వారి గోప్యతను వీడియోలు తీసి వారిని బెదిరించి. వారి వద్ద నగదును దోచుకొని, శారీరకంగా అనుభ వించడం వీరి నేర ప్రవృత్తి అని పోలీసులు తెలిపారు. ముదా ్దయిలను అరెస్ట్ చేసి.. వారి వద్ద నుండి వారి మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఇటువంటి ఘటనలు మరల పునరావృతం కాకుండా ఉండేందుకు, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారులు నిర్మానుష్య ప్రాంతాల్లో భద్రతా ఏర్పాట్లు బలోపేతం చేసి, సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, పోలీసులకు సహకరించాలని సూచించారు.బహిరంగ ప్రదేశాలలో పార్కులకు వచ్చే ప్రేమికులు హద్దులు మీరకుండా ఉండాలని, విద్యా ఉద్యోగాలపై ద్రుష్టిపెట్టాలని.. విద్యాసంస్థలు దీనిపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే బాలికల తల్లిదండ్రులు తమ పిల్లల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచి, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు సూచించారు.

# బయటి షాక్‌లను తట్టుకోవడంలో భారత్ సామర్థ్యం బలమైనది




**న్యూఢిల్లీ :** ప్రపంచ ఆర్థికవ్యవస్థ నిర్మాణాత్మక మార్పును చూస్తోందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ఇలాంటి తరుణంలో బయటి నుంచి ఆకస్మికంగా తగిలే షాక్‌లను తట్టుకోవడంతో భారత్ సామర్థ్యం బలంగా ఉందని పేర్కొన్నారు. శుక్రవారం ఢిల్లీలో జరిగిన కౌటిల్య ఎకనామిక్ కాన్‌క్లేవ్-2025లో ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిర్మలాసీతారామన్ మాట్లాడుతూ. ఆర్థిక, ఇంధన అసమతుల్యతను ఎదుర్కోవడం కూడా దేశాల ముందున్న కర్తవ్యమని పేర్కొన్నారు. భౌగోళిక రాజకీయ సంఘర్షణలు తీవ్రమవుతున్నాయని, ఆంక్షలు, సుంకాలు, విభేదాలు ప్రపంచ సరఫరా గొలుసులను దెబ్బతీస్తున్నాయని ఆమె ఆందోళన వ్యక్తంచేశారు. ఇవి భారత్‌కు కూడా దెబ్బేనని, వీటన్నింటినీ బలంగా ఎదుర్కొనే సామర్థ్యం భారత్‌కు ఉందని అన్నారు.దేశ ఆర్థిక పరపతి కూడా అభివృద్ధి చెందుతోందని నిర్మలాసీతారామన్ చెప్పారు. యుద్ధాలు, వ్యూహాత్మక పోటీలు, సంఘర్షణ సరిహద్దులను తిరగ రాస్తున్నాయని అన్నారు. గతంలో బలంగా ఉన్న సంబంధాలు ఇప్పుడు పరీక్షలు ఎదుర్కొంటున్నాయి, కొత్త సంకీర్ణాలు ఉద్భవిస్తున్నాయని చెప్పారు. అయితే భారత ఆర్థిక వ్యవస్థ నిలకడగా ఉందని, స్థిరంగా వృద్ధి చెందుతూనే ఉందని తెలిపారు. యాదృచ్ఛికంగా భారత్ ఈ స్థాయికి రాలేదని, అనేక శక్తిమంతమైన సంస్కరణల ద్వారా వచ్చిందని చెప్పారు.

# పాక్‌కు చెందిన ఎఫ్-16, జే-17 యుద్ధ విమానాలను కూల్చేశాం: ఎయిర్ ఫోర్స్ చీఫ్




**న్యూఢిల్లీ :** ఆపరేషన్ సింధూర్ సమయంలో పాకిస్థాన్‌కు చెందిన ఎఫ్-16, జే-17 యుద్ధ విమానాలను కూల్చివేసినట్లు భారతీయ వైమానిక దళ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ తెలిపారు. అమెరికా తయారీకి చెందిన ఎఫ్-16, చైనా తయారీకి చెందిన జే-17 విమానాలను ధ్వంసం చేసినట్లు ఆయన వెల్లడించారు. పెహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో పాక్‌లో ఉన్న ఉగ్ర స్థావరాలపై దాడిలో భాగంగా ఆపరేషన్ సింధూర్ చేపట్టిన విషయం తెలిసిందే. భారతీయ యుద్ధ విమానాలను కూల్చినట్లు పాకిస్థాన్ చేస్తున్న ఆరోపణలను ఆయన కొట్టిపారేశారు. తమ దేశ ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు పాక్ ఆర్మీ ఆ ప్రచారం చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.కాల్పుల విరమణ పాటించాలని పాకిస్థాన్ కోరిందన్నారు. అమాయక ప్రజల్ని చంపిన ఉగ్రవాదులు ఆపరేషన్ సింధూర్ ద్వారా భారీ మూల్యం చెల్లించుకున్నట్లు ఎయిర్ ఫోర్స్ చీఫ్ వెల్లడించారు. మనం మన లక్ష్యాన్ని సాధించిన అంశాన్ని ప్రపంచం ప్రత్యక్షంగా వీక్షించిందన్నారు. సుమారు 300 కిలోమీటర్ల దూరంలో ఉన్న టార్గెట్లను కూడా ఛేధించామన్నారు. ఆ తర్వాతే పాకిస్థాన్ కాల్పుల విరమణ ప్రతిపాదన చేసిందన్నారు. భారతీయ వైమానిక దళ రక్షణ వ్యవస్థలపై అమర్ ప్రీత్ సింగ్ ప్రశంసలు కురిపించారు. సుమారు 100 గంటల పాటు సాగిన సంక్షోభ సమయంలో పాకిస్థానీ మిస్సైళ్లు, డ్రోన్లను మన రక్షణ వ్యవస్థ సమర్థవంతంగా ఢీకొట్టిందన్నారు.ఎయిర్ ఫోర్స్ చీఫ్ ఓ వార్నింగ్ ఇచ్చారు. రాబోయే తరాల్లో సైనిక యుద్ధ నీతి మారబోతోందన్నారు. గత యుద్ధాలతో పోలిస్తే రాబోయేవి భిన్నంగా ఉంటాయన్నారు. దాని కోసం ప్రిపేరై ఉండాలన్నా రు.పాకిస్థాన్‌లో ఉన్న అనేక ఎయిర్‌ఫీల్డ్‌లను టార్గెట్ చేశామని, ఆ దాడుల కనీసం నాలుగు ప్రదేశాల్లోని రేడార్లు, రెండో చోట్ల కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్లు, రెండు చోట్ల రన్‌వేలు ధ్వంసం అయినట్లు ఏపీ సింగ్ వెల్లడించారు. మూడు వేర్వేరు స్టేషన్లకు చెందిన మూడు హ్యాంగర్లు కూడా ధ్వంసమైనట్లు చెప్పారు. సీ-130 క్లాస్ విమానంతో పాటు నాలుగైదు యుద్ధ విమానాలు ధ్వంసం అయ్యాయన్నారు. వీటిల్లో ఎఫ్-16లు ఉన్నట్లు చెప్పారు. ఆ సమయంలో వాటిని మెయింటెనెన్స్ చేసి ఉంటారని అభిప్రాయపడ్డారు. పాక్‌కు చెందిన ఓ ఎస్ఏఎమ్ సిస్టమ్ కూడా ధ్వంసమైందన్నారు. ఓ సుదీర్ఘ దాడి చేశామని, 300 కిలోమీటర్ల రేంజ్‌లో ఉన్న ఎయిర్‌క్రాఫ్ట్‌ను పేల్చామన్నారు. ఎఫ్-16, జేఎఫ్17 క్లాస్‌కుఅయిదుసిస్టమ్స్‌ను ధ్వంసం చేసినట్లు ఏపీ సింగ్ చెప్పారు.

# జన్‌ధన్ ఖాతాదారులకు బిగ్ అలర్ట్



**న్యూఢిల్లీ, అక్టోబర్ 03:** జన్‌ధన్ యోజన ద్వారా బ్యాంక్ అకౌంట్లు పొందిన ఖాతాదారులకు రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియ కీలక సూచన చేసింది. ఈ ఖాతాలకు రీ కేవైసీ చేయాల్సి ఉందని స్పష్టం చేసింది. ఈ రీకేవైసీకి సెప్టెంబర్ 30వ తేదీ వరకు గడువు విధించినట్లు వెల్లడించింది. ఈ క్రమంలో ప్రభుత్వ రంగ బ్యాంకులు పంచాయతీ స్థాయిలో రీ కేవైసీ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు.. వాటిని వినియోగించుకోవాలని ఆర్‌బీఐ సూచించింది. ఈ క్యాంపుల్లో రీ కేవసీతోపాటు మైక్రో ఇన్సూరన్స్, పెన్షన్ పథకాలపై సైతం దృష్టి సారించినట్లు వెల్లడించింది. ఇంతకీ రీకేవైసీ అంటే ఏమిటంటే.రీ కేవైసీ అనేది ఖాతాదారుల వ్యక్తిగత వివరాలు, చిరునామా తదితర అంశాలను అప్ డేట్ చేసే ప్రక్రియ. మీ కేవేసీ గడువు తేదీ ముగిసినా లేదా మీకు సంబంధించిన వివరాలు మారినా.. నిబంధనల ప్రకారం బ్యాంక్ కు తాజా సమాచారం అందించాల్సి ఉంటుంది. ఈ జన్‌ధన్ ఖాతాలు తెరిచి 10 ఏళ్లు పూర్తయింది. ఈ నేపథ్యంలో ఈ రీకేవైసీ ప్రక్రియన చేపడుతున్నారు. ఈ సదుపాయాన్ని ఆయా క్యాంపుల్లో వినియోగించుకోవచ్చు. అలాగే ఆన్‌లైన్‌లోనూ రీకేవైసీని పూర్తి చేసే సౌకర్యాన్ని ఆర్‌బీఐ కల్పించింది.అత్యధిక ఖాతాలు.. ఆ బ్యాంకులోనే.అయితే ప్రభుత్వరంగ బ్యాంకుల్లో ఒకటైన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్‌బీఐ)లో జన్‌ధన్ ఖాతాలు అత్యధిక సంఖ్యలో ఉన్నాయి. మీ జన్‌ధన్ ఖాతా ఈ బ్యాంకు శాఖలో ఉన్నట్లు అయితే.. ఆన్‌లైన్‌లోనూ రీ కేవైసీ చేసుకునే వెసులుబాటును కల్పించింది. అందుకోసం ఎస్‌బీఐ నెట్ బ్యాంకింగ్ ద్వారా లాగిన్ కావాల్సి ఉంది.ఇంతకీ జన్‌ధన్ ఖాతాలు అంటే ఏమిటీ?2014లో ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలో ఎన్డీయే ప్రభుత్వం కొలువు తీరింది. దీంతో నిరుపేద భారతీయులకు సైతం బ్యాంకు ఖాతా సౌకర్యం కల్పించాలనే ఉదేశ్యంతో ప్రధాన మంత్రి జన్‌ధన్ యోజన పథకానికి ప్రధాని మోదీ శ్రీకారం చుట్టారు. దేశంలో ప్రతి కుటుంబానికి ఒక్క బ్యాంకు ఖాతా ఉండాలనే లక్ష్యంతో ఈ పథకాన్ని ప్రారంభించారు. ఈ ఖాతాల ద్వారా ప్రజలు భద్రంగా తమ నగదును పొదుపు చేసుకోవడం, బ్యాంకు రుణాలు పొందడం సులభతరం చేసింది. ఈ ఖాతాల్లో పైసా నగదు లేకుండా నిర్వహించుకునే వెసులుబాటును సైతం కల్పించింది. ఇటీవల ఈ ఖాతాలు ఉన్న ఖాతాదారులకు చెక్కు సౌకర్యాన్ని సైతం కల్పించారు.

# ఉగ్రవాదాన్ని ఆపకపోతే ప్రపంచ పటం నుంచి తుడిచేస్తాం



**అనూప్‌గఢ్:** ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న దాయాది దేశం పాకిస్థానకు ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది శుక్రవారం నాడు దిమ్మతిరిగే వార్నింగ్ ఇచ్చారు. భారత్‌లో ఉగ్రవాదాన్ని స్పానర్స్ చేసే చర్యలను పాక్ మానుకోకుంటే ఆ దేశం ప్రపంచ పటం నుంచి కనుమరుగవుతుందని హెచ్చరించారు. భారత బలగాలు ఆపరేషన్ సిందూర్ లో చూపించిన సంయమనాన్ని ప్రతిసారీ చూపించలేవని అన్నారు. ఈసారి నిర్ణయాత్మక, అత్యంత శక్తివంతమైన సమాధానం ఇస్తుందని చెప్పారు.' ఆపరేషన్ సిందూర్ 1.0లో చూపిన సంయమనాన్ని ఈసారి చూపించం. ప్రపంచ పటంలో ఉండాలనుకుంటోందో, లేదో తేల్చుకునేలా ఈసారి పాకిస్థాన్‌కు గట్టి సమాధానం ఉంటుంది. ప్రపంచ పటంలో పాక్ ఉండదలిస్తే మాత్రం ఉగ్రవాదాన్ని స్పాన్సర్ చేయడం ఆపితీరాలి' అని జనరల్ ద్వివేది అన్నారు. బికనీర్ మిలట్రీ స్టేషన్‌తో సహా పలు ఫార్వార్డ్ ఏరియాల్లో శుక్రవారం నాడు ఉపేంద్ర ద్వివేది పర్యటించారు. బలగాల సన్నద్ధతను అంచనా వేసేందుకు ఆయన ఈ పర్యటన చేపట్టారు. మిలట్రీ సీని యర్ అధికారులు, వెటరన్స్, సివిల్ డిగ్నటరీలతో ఆయన సమావేశం అయ్యారు. ఆధునికీకరణ, యుద్ధ సన్నాహకాలు, అడ్వాన్సింగ్ టెక్నలాజికల్ సామర్థ్యాలు, ఆపరేషనల్ ఎక్స్‌లెన్స్‌కు ఆర్మీ కృతనిశ్చయంతో ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

# బిహార్ తుది జాబితాలో మహిళా ఓటర్లకు భారీగా గండి



**పాట్నా:** బిహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ను పూర్తి చేసిన ఎన్నికల కమిషన్ తుది ఓటర్ల జాబితాను సెప్టెంబర్ 30న ప్రచురించింది. ఆ ప్రకారం తుది జాబితాలో మొత్తం అర్హులైన బిహార్ ఓటర్ల సంఖ్య 7.42 కోట్లకు చేరింది. ఆసక్తికరంగా ఈసారి తొలగింపునకు గురైన వారిలో పురుష ఓటర్ల కంటే మహిళా ఓటర్లే ఎక్కువగా ఉన్నారు.ఓటర్ల తుది జాబితాలో పురుష ఓటర్ల తగ్గుదల 3.8 శాతానికి అంటే 15.5 లక్షలుగా ఉండగా, మహిళా ఓటర్ల తగ్గుదల 6.1 శాతానికి అంటే 22.7 లక్షలుగా ఉంది. బిహార్ ఎన్నికల్లో గెలుపు ఓటములను మహిళా ఓటర్లు ప్రభావితం చేసే అవకాశాలు మెండు. ప్రధాన పార్టీలు, కూటములు ముఖ్యంగా మహిళా ఓటర్లను కీలకంగా భావిస్తూ ప్రచారం సాగిస్తుంటాయి. ఇటీవలే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మహిళల కోసం ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజనను బిహార్‌లో ప్రకటించారు. మహిళల స్వయం ఉపాధి కోసం ఉద్దేశించిన ఈ పథకం కింద 75 లక్షల మంది మహిళలకు ఒక్కొక్కరికి రూ.10,000 చొప్పున వారి అకౌంట్లలో జమ చేశారు.జిల్లాల వారీ ట్రెండ్స్ఓటర్ల తుది జాబితా ప్రకారం అత్యధికంగా మహిళా ఓటర్లను గోపాల్‌గంజ్‌లో తొలగించారు. ఇక్కడ 15.1 శాతం అంటే 1.5 లక్షల ఓటర్లను తొలగించారు. జనవరిలో అది 10.3 లక్షలుగా ఉండగా, తుది జాబితాలో ఆ సంఖ్య 8.3 లక్షలకు ఖరారైంది. మహిళా ఓటర్ల తొలగింపులో రెండో స్థానంలో మధుబని ఉంది. ఇక్కడ 1.3 లక్షల మంది మహిళలను ఓటర్ల జాబితా నుంచి తొలగించారు. మూడో స్థానంలో పూర్వి చంపారన్ ఉండగా, ఇక్కడ 1.1 లక్షల మహిళా ఓటర్లను తొలగించారు. ఆ తర్వాత స్థానంలో సారణ్, భాగల్‌పూర్ ఉన్నారు. ఇక్కడ చెరో లక్ష మంది మహిళా ఓటర్లను తొలగించారు. ఆసక్తికరంగా ఈ ఐదు ప్రాంతాలు పొరుగు రాష్ట్రం లేదా దేశానికి సరిహద్దు జిల్లాలుగా ఉన్నారు. గోపాల్‌గంజ్, సరన్‌లు ఉత్తరప్రదేశ్ సరిహద్దు జిల్లాలుగా, మధుబని, పూర్వి చంపరన్ జిల్లాలు నేపాల్‌కు, భగల్‌పూర్ జిల్లా జారా?ండ్‌కు సరిహద్దులో ఉన్నాయి.మహిళలతో పోలిస్తే తక్కువే అయినా పురుష ఓటర్లు గణనీయంగా తొలగింపునకు గురైన జిల్లాలో మధుబని, పాట్నా, శరణ్, పూర్వి చంపరన్, గోపాల్‌గంజ్ ఉన్నాయి. మధుబనిలో 95,000 పురుష ఓటర్లను తొలగించగా, పాట్నాలో 90,000, సారణ్‌లో 86,000, పూర్వ చంపరన్‌లో 85,000, గోపాల్‌గంజ్‌లో 80,000 పురుష ఓటర్లను తొలగించారు.పురుష, స్త్రీ ఓటర్లు ఎక్కువగా తొలగించబడిన ఆరు జిల్లాల్లో గోపాల్‌గంజ్, మధుబని, పూర్వి చంపరన్, సారణ్, భగల్‌పూర్, పాట్నా ఉన్నాయి. ఈ ఆరింట్లో 59 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. 2020 బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఈ 59 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 25 స్థానాలను మహా ఘట బంధన్ () గెలుచుకోగా, ఎన్డీయే () 34 సీట్లు గెలుచుకుంది. ఎన్నికల అనంతరం సెంటర్ ఫర్ ది స్టడీ ఆఫ్ డవలపింగ్ సొసైటీస్ () చేపట్టిన సర్వే ప్రకారం 38 శాతం మహిళలు ఎన్డీయేకు ఓటువేయగా, 37 మంది ఎంజీబీకి సపోర్ట్ చేశారు. పురుషుల్లో 36 శాతం ఎన్డీయేకు ఓటు వేయగా, 38 శాతం ఎంజీబీకి వేశారు. పోటీ రసవత్తరంగా ఉండటంతో ఎంజీబీపై ఎన్డీయే 11,500 ఓట్ల లీడింగ్‌లో ఉంది. గత ఎన్నికల్లో లీడింగ్ మార్జిన్ తక్కువగా ఉండటం, ఇప్పుడు గణనీయంగా మహిళా ఓటర్లను తొలగించడం త్వరలో జరుగనున్న ఎన్నికల్లో పార్టీలు లేదా కూటములపై ఆ మేరకు ప్రభావం చూపనుందనేది ఆసక్తికరంగా మారింది.

# పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో తీవ్ర ఉద్రిక్తత, ప్రత్యేక దేశం డిమాండ్



**పాక్ :** పాక్ ఆక్రమిత కశ్మీర్ తీవ్ర ఉద్రిక్తతలతో అల్లకల్లోలంగా మారింది. లోయంతా ప్రత్యేక దేశం డిమాండ్లు పెల్లుబికుతున్నాయి. పరిస్థితి తీవ్రతను గుర్తించిన పాకిస్తాన్ ప్రభుత్వం హుటాహుటీన ఒక ప్రత్యేక కమిటీని నియమించింది. పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ 8 మంది సభ్యులతో కమిటీని ముజఫరాబాద్‌కు పంపారు. ప్రస్తుత పరిస్థితుల్లో చర్చల మార్గమే మంచిదని షెహబాజ్ ఈ నిర్ణయానికి వచ్చినట్టు సమాచారం.ఈ బృందంలో అహసన్ ఇక్బాల్, అమిర్ ముఖ్తార్, రాజా పర్వేజ్ అష్రఫ్‌లు కీలక సభ్యులుగా ఉన్నారు. పాక్ పాలిత కశ్మీర్లో లా అండ్ ఆర్డర్ పరిస్థితి మీద తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన ప్రధాని షరీఫ్, పారదర్శక పరిశోధనకు ఆదేశించారు. ఈ అల్లర్లు ఆర్థిక అసంతృప్తి, రాజకీయ అణచివేతలకు వ్యతిరేకంగా ఈ స్థితికి చేరాయని ప్రధాని నమ్ముతున్నట్టు తెలుస్తోంది.ఇలా ఉండగా, పాక్ దళాలతో జరిగిన తాజా ఘర్షణల్లో ఇప్పటి వరకూ 10 మందికి పైగా స్థానిక ప్రజలు మరణించారు. డజన్ల కొద్దీ జనం తీవ్రంగా గాయపడ్డారు. ఈ నేపథ్యంలోనే నిన్న ముజఫరాబాద్‌లో సివిల్ సొసైటీ అలయన్స్‌తో ప్రభుత్వ బృందం ఉన్నత స్థాయి చర్చలు జరిపింది. శుక్రవారం కూడా చర్చలు కొనసాగుతున్నాయి.

# టీవీకే పిటిషన్‌పై మద్రాస్ హైకోర్టు ఆగ్రహం



**కరూర్ :** తమిళనాడులోని కరూర్‌లో తొక్కిసలాట జరిగి 41 మంది మృతి చెందిన విషయం సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. ఈ తొక్కిసలాట ఘటనపై సీబీఐ విచారణ చేపట్టాలని మద్రాస్ హైకోర్టులో టీవీకే పిటిషన్ దాఖలు చేసింది. అయితే, ఈ పిటిషన్‌పై మద్రాస్ హైకోర్టు మదురై బెంచ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.విచారణ ప్రారంభ దశలోనే సీబీఐ దర్యాప్తు కోరడం సరికాదని కోర్టు వ్యాఖ్యానించింది. న్యాయస్థానాలను రాజకీయ వేదికలుగా మార్చకూడదని హెచ్చరించింది. ప్రభుత్వాలతో పాటు ప్రజలకూ అవగాహన, బాధ్యత ఉండాలని సూచించింది. ముఖ్యంగా ఇలాంటి పెద్ద సమావేశాలకు హాజరుకావడానికి ముందుగా ఆలోచించి, జాగ్రత్తలు తీసుకోవాలని కోర్టు స్పష్టం చేసింది.కరూర్ ఘటనపై ఇప్పటికే విచారణ ప్రారంభమైందని, అవసరమైతే తదుపరి దశలో సరైన చర్యలు తీసుకోవచ్చని కోర్టు అభిప్రాయపడింది. ప్రజల ప్రాణాలకు భంగం కలిగించే సంఘ టనలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు ముందస్తు చర్యలు తీసుకోవాలని కూడా హైకోర్టు ఆదేశించింది.

# రాముడు ఎవరో, లక్ష్మణుడు ఎవరో తేజస్వీ అర్థం చేసుకోవాలి




**పాట్నా:** బీహార్ మాజీ మంత్రి, లాలూ ప్రసాద్ యాదవ్ పెద్ద కుమారుడు తేజ్ ప్రతాప్ యాదవ్ తన తమ్ముడు తేజస్వీ యాదవ్‌ను విమర్శించారు. రాముడు ఎవరో, లక్ష్మణుడు ఎవరో ఆయన అర్థం చేసుకోవాలని అన్నారు. ఆర్జేడీతోపాటు కుటుంబం నుంచి బహిష్కరణకు గురైన తేజ్ ప్రతాప్ యాదవ్, జనశక్తి జనతాదళ్ అనే సొంత పార్టీని స్థాపించారు. ఈ నేపథ్యంలో తేజస్వీ యాదవ్ తన అన్నపై పలు ఆరోపణలు చేశారు. ఆయన ఆర్జేడీలో ఉన్నప్పుడు తన సన్నిహితులను రెబల్ అభ్యర్థులుగా ఎన్నికల బరిలో దించినట్లు విమర్శించారు.కాగా, తేజ్ ప్రతాప్ యాదవ్ దీనిపై స్పందించారు. లక్ష్మణుడి మాదిరిగా తేజస్వీ యాదవ్ వ్యవహరించాలని సూచించారు. 'రాముడి విషయంలో లక్ష్మణుడు చేసినట్లుగానే తమ్ముడిగా మర్యాదతో వ్యవహరించాలి. జైచంద్ లాంటి వ్యక్తులే ఆయనను తప్పుదారి పట్టిస్తున్నారు' అని అన్నారు.మరోవైపు హసన్‌పూర్ ఎమ్మెల్యే అయిన తేజ్ ప్రతాప్ త్వరలో జరుగనున్న బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో మహువా నియోజకవర్గం నుంచి పోటీ చేస్తానని తెలిపారు. తమ్ముడు తేజస్వీ యాదవ్ ప్రాతినిధ్యం వహిస్తున్న రాఘోపూర్ నియోజకవర్గం పక్కనే ఉన్న ఈ స్థానం నుంచి 2015 అసెంబ్లీ ఎన్నికల్లో తొలిసారి ఆయన పోటీ చేశారు.

# తమిళనాడులో భారీ అగ్ని ప్రమాదం




**తిరువళ్లూరు జిల్లా, అక్టోబరు3 :** తమిళనాడురాష్ట్రంలోని తిరువళ్లూరు జిల్లాలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. పెద్దపాలయం సమీపంలోని ఎర్నాకుప్పం అగరబత్తి ఫ్యాక్టరీలో మంటలు వ్యాపించాయి. ఈ ఫ్యాక్టరీలో ఆకస్మాత్తుగా మంటలు వ్యాపించాయి. ఈ అగ్ని ప్రమాదం జరగడంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. వెంటనే స్థానికులు అగ్నిమాపక అధికారులకు, పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న అధికారులు సంఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యలు చేపట్టారు.అగ్ని ప్రమాదాన్ని అదుపు చేసేందుకు పొన్నేరి, తేవరాయ్, కాండిగ్రై, తిరువళ్లూరు నుంచి నాలుగు ఫైర్ ఇంజిన్లు వచ్చాయి. మొత్తం 30కి పైగా అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ అగ్నిప్రమాదంలో సుమారు రూ.10 కోట్ల విలువైన వస్తువులు బూడిదయ్యాయి. ఇవాళ(శుక్రవారం) సెలవు రోజు కావడంతో ప్రాణనష్టం తప్పిందని పోలీసులు చెబుతున్నారు.ఘటనపై పెద్దపాలయం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

# రాహుల్ అజ్ఞానానికి పరాకాష్ట !

విదేశాలకు వెళ్లడం..అక్కడ భారత్ పాలకులపై దుమ్మెత్తి పోయడం, ప్రజాస్వామ్యం అపహాస్యం అవు తోందని గగ్గోలు పెట్టడం కాంగ్రెస్ ఎంపి, విపక్షనేత రాహుల్ గాంధీకి బాగా అలవాటయిన కార్యక్రమం. విదేశీ గడ్డపై నుంచి దేశంపై దుమ్మెత్తి పోయడం అలవాటు చేసుకున్న నేతగా బహుళ ప్రచారం పొందు తున్నారు. విదేశీయతను పుణికి పుచ్చుకున్న అపరమేధావిగా నిరూపించుకుంటున్నారు. బిజెపిని విమర్శించినప్పుడల్లా ఆర్ఎస్ఎస్ భావజాలం అంటూ విమర్శలు చేస్తున్నారు. ఆర్ఎస్ఎస్ భావజాలం గురించి తెలిసి ఉంటే రాహుల్ ఇలా మాట్లాడరు. ఇకపోతే తమ పాలనలోనే భారతదేశం బాగా పరిఢ విల్లిందని, ఇతరుల అంటే బిజెపి పాలనలో దేశం సర్వనాశనం అవుతోందని, ఆర్ఎస్ఎస్, బిజెపిలు కలిసి దేశాన్ని నాశనం చేస్తున్నాయని ఆయన చేస్తున్న విమర్శలు అజ్ఞానానికి పరాకాష్టగా చూడాలి. నిజానికి ఈ దేశంలో రాహుల్‌కు ఉన్న అర్హత ఏమిటి. కేవలం రాజీవ్ గాంధీ తనయుడుగానే ఆయనకు స్థానం ఉంది. అంతకు మించిన రాజకీయ ప్రస్థానం ఆయనకు లేదు. వారసత్వ రాజకీయాల్లో పార్టీ అధ్యక్షుడిగా, ఎంపిగా వెలగబెడుతున్న రాహుల్ భారత్ ఔన్నత్యం, గొప్పతనం గురించి తెలియని అజ్ఞానిగా భావించాలి. అధికారం కల్ల అని తెలుసుకోవడంతో ఏదేదో మాట్లాడుతున్నారు. అడ్డగోలు విమర్శలు చేస్తున్నారు. బంగ్లాదశ్, నేపాల్ లాంటి ఆందోళనలు మనదేశంలోనూ రావాలని కోరుకుంటున్నారా అన్న అనుమానాలు కూడా కలుగుతున్నాయి. వసుదైక కుటుంబ, సర్వేజనా సుఖినో భవంతు అన్న ఆర్యోక్తి మన మట్టిలో పుట్టిన అత్యున్నత మానవాతా వాద విలువలకు అద్దంపట్టేవి.. కానీ ఇవేవీ తెలియకుంటా ఏదోఒక చిన్న దేశానికి వెళ్లడం అక్కడ భారత్‌లో పాలన సరిగా లేదని, ఇక్కడ ప్రజాస్వామ్యం భ్రష్టుపట్టి పోతోందని గొంతు చించుకుంటున్నారు. ఈ దేశంలో ప్రజలు ఎంతో ఉన్నతంగా ఆలోచించి కాంగ్రెస్‌ను ఆదరించారు. అది ఎన్ని దేశద్రోహ పనులు చేసినా వెనకేసు కొచ్చారు. ఎమర్జెన్సీతో భారత ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది.

అలాంటి పార్టీలో ఉంటూ ప్రజా స్వామ్యం గురించి, ఓట్ చోరీ గురించి గొంతు చించుకుంటున్నారు. అంతకు మించి ఆర్ఎస్ఎస్ గురించి అవాకులు చవాకులు పేలుతన్నారు. నిజానికి రాహుల్ భారతీయత కలిగిన నేత అయితే ఆర్ఎస్ఎస్ గరించి తెలుసుకుని ఉండేవారు. ఈదేశం కోసం, దేశ పటిష్టత కోసం, దేశం సర్వతో ముఖోన్నతి కోసం అహరహరం శ్రమిస్తున్న ఏకైక సంస్థ ఆర్ఎస్ఎస్. దాని గురించి తక్కువ మాట్లాడే వారు చరిత్ర హీనులు కాకతప్పదు. హిందూ సంస్కృతి నశిస్తే హిందూ సమాజమే ఉండదు. ప్రపంచానికి నాగరిక తను నేర్పిన దేశం కేవలం హిందూమతం, భారతదేశం మాత్రమే. ఎన్నోదాడులను, మత దురాచారా లను, మతమార్పిడులను తట్టుకుని కూడా భారత్ ఇవాళ ప్రపంచానికి వెలుగుదివిటీగా సాగుతోంది. ఆర్ఎస్ఎస్ శతవసంతాల వేళ విదేశీ గడ్డపై నుంచి ఆర్ఎస్ఎస్ గురించి చేసిన ప్రేలాపనలు ఎంతమాత్రం సహించ రానివి. ఎన్నో దాడులు, బలిదానాలు, మతమార్పిళ్ల నేపథ్యంలో హిందూ సమాజాన్ని సంఘటితం చేయడం ప్రతి హిందువు కర్తవ్యం అంటూ డాక్టర్ కేశవ బలిరాం హెడ్గేవార్ వంద సంవత్సరాల క్రితం స్థాపించిన 'రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్' నేడు భారతదేశ చరిత్రను పునర్లిఖించే క్రమంలో ఉన్నది.1925 విజయదశమి రోజున నాగపూర్‌లో హెడ్గేవార్ స్థాపించిన ఈ సంస్థ దినదిన ప్రవర్ధమానమై దేశ ఐక్యతకు, ప్రపంచ శాంతికి పాటుపడుతోంది. 'నమస్తే సదా వత్సలే మాతృ భూమే' ఇది ఆ సంఘ్ ప్రాణగీతం.తల్లి భరతమాతను ఈ ప్రపంచానికే విశ్వగురువుగా నిలబెట్టాలన్నది ఆరెస్సెస్ ఏకైక లక్ష్యం. అందుకోసం ప్రతి భారతీయుడినీ, ముఖ్యంగా యువతను దేశ నిర్మాణంలో పాలు పంచుకునేలా చేయాలన్నదే తపనతో పనిచేస్తున్న ఏకైక సంస్థ అనడంలో ఎలాంటి అనుమానాలు లేవు. స్వాతంత్య్ర పోరాటంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ పాలుపంచుకోలేదనేది చరిత్ర తెలియని దేశ వ్యతిరేకుల ఆరోపణ. స్వాతంత్య్రం కోసమే దేశ భక్తులను సంఘ్ తయారు చేసింది. హెడ్గేవార్ 1921, 1931లో జైలు నిర్బంధానికి గురయ్యారు.



వార్ధాలో హెడ్గేవార్‌ను కలుసుకున్న గాంధీజీ సంఘ్ క్రమశిక్షణను ప్రశంసించిన విషయం తెలుసుకుంటే మంచింది. దేశం పెను ప్రమాదాలు, విపత్తులు ఎదుర్కొన్నప్పుడు స్వయం సేవకులు తమ ప్రాణాలు కూడా లెక్క చేయకుండా ప్రజలకు సేవలందిస్తోంది. పాక్, చైనాలతో భారత్ యుద్ధం చేసిన సమయంలో భారత సైన్యానికి అండగా నిలబడ్డ సంస్థ కూడా ఆర్ఎస్ఎస్ అని రాహుల్ తెలుసుకుంటే మంచిది. దేశ విభజన, పంజాబ్, బెంగాల్ ప్రాంతాల్లోని హింస, దోపిడీ, అత్యాచారాలను నిలువరించడం, వలస వచ్చిన శరణార్థు లకు శిబిరాల ఏర్పాటు, కరువు సమయం లో నిత్యావసర వస్తువులను అందించడం వంటి చర్యల ద్వారా సంఘ్ చరిత్ర పుటల్లో నిలిచిపోయింది. 1977 నాటి దివిసీమ ఉప్పెనకు బలైన 20వేల మంది మృతదేహాల ను, పశువుల కళేబరాలనూ ఖననం చేసిన ఘనత సంఘ కరసేవకులదే. 1975 నాటి ఎమర్జెన్సీ సమయం లో జైలుకు వెళ్లిన వారిలో అనేకులు స్వయం సేవకులు ఉన్నారు. అవివేకంతో కూడిన అభ్యాసం కంటే జ్ఞానం మేలు. జ్ఞానం కంటే ధ్యానం ఉత్తమం. ధ్యానం కంటే కర్మఫల త్యాగం మంచిది. ఆ త్యాగం వల్ల మనశ్శాంతి కలుగుతుంది.' అని భగవద్గీత శ్లోకం భావం. ప్రపంచవ్యాప్తంగా వివిధ ఆశయాలతో కూడిన అనేక సంస్థలు ఉన్నాయి. అయితే వందేళ్ల ప్రయాణం పూర్తి చేసుకున్న రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ త్యాగాలకు సాటిరాగల మరో సంస్థ లేదనే చెప్పాలి. ఎందుకంటే ఆయా సంస్థలకు స్వలాభాపేక్ష ఉంది. కానీ ఆర్ఎస్ఎస్‌కు మాత్రం దేశ హితమే స్వార్థంగా ఉంది. వేల సంవత్సరాల భారతీయ సామాజిక విలువలే ఆలంబనగా, సామాజిక జీవనంలో ఏర్పడిన లోటుపాట్లను అధిగమిస్తూ, జీవన విధానంలో దృఢత్వం, సమాజం కోసం అంకితమైన వ్యక్తిత్వం తో ఓ విలక్షణమైన కార్యదీక్ష కలిగిన క్రమశిక్షణాయుత సమూహం ఆరెస్సెస్ సొంతం. అందుకే, కాలగమ నంలో అవరోధాలను, అణచివేతలను అధిగమిస్తూ... ప్రతికూల పరిస్థితుల్లో సైతం తన ప్రాబల్యాన్ని విస్తరిస్తూ, భారతీయ సంస్కృతిలోని సనాతన మూలాల నుంచి జాతీయవాద భావనతో ఆవిర్భవించి, మానవతా వాదాన్ని ఆవిష్కరిస్తోంది. దేశభక్తి అంటే జెండా ఎగరేయడం, దేశభక్తి గీతాలు పాడడం, ఐక్యత ప్రతిజ్ఞ చేయడం కాదని, ఈ స్ఫూర్తి మన ప్రవర్తనలో ప్రతిబింబించి, సమాజంలో పరివర్తనకు బీజాలు వేయాలన్నది ఆరెస్సెస్ లక్ష్యం. సమాజంలో అన్ని వర్గాల ప్రజలతో అరమరికలు లేకుండా కలిసి పనిచేసే అలవాట్లను ఆర్ఎసెస్ నేతలు ప్రేరేపించారు. ఈ స్ఫూర్తి కారణంగానే వందలాది సంఘ్ ప్రేరేపిత సంస్థలు భారతదేశ మంతటా పనిచేస్తున్నా ఎక్కడా అవినీతి, బంధుప్రీతి ఆరోపణలు చెలరేగడం కనిపించదు. పైగా, వాటి పనితీరులో పారదర్శకత, జవాబుదారీతనం స్పష్టంగా కనిపిస్తుంది. కులం, వర్గం, మతం, ప్రాంతాలకు అతీతంగా ప్రజలు సమైక్యంగా ఉండాలని మాటలు చెప్పడం కాకుండా, ఆచరణలో ఆ విధంగా జీవించే వాతావరణం ఏర్పాటు చేయడంలో ఆరెస్సెస్‌ను మించిన మరో సంస్థ లేదని చెప్పవచ్చు. అందుకే రాజకీయాల పరిధిని మించి చూడలేని రాహుల్ లాంటి వారికి ఆరెస్సెస్ కార్యపద్ధతి అర్థం కాదు. దేశ ప్రజల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని చూస్తేనే ఈ సంస్థ సిద్ధాంతం అవగతమవుతుంది. ఆవిర్భావం నుంచి రాజకీయ అధి కారం కోసం కాకుండా 'వ్యక్తి నిర్మాణం' కేంద్రంగా, ప్రజలందరి శ్రేయస్సు కోసం ఆరెస్సెస్ పనిచేస్తోంది. ప్రకృతి వైపరీత్యాల సమ యంలో ప్రజలకు సహాయం చేయడానికి, సహాయ కార్యక్రమా లను నిర్వహించడానికి, పేద పిల్లలకు విద్య, వైద్య సదుపాయాలు అందించడానికి, వృద్ధులకు సేవ చేయడానికి స్వయం సేవక్‌లు అందించే సేవలలో వివక్ష మచ్చుకైనా కనిపించదు. ఇంతటి ఉదాత్త ఆశయంతో పనిచేస్తున్న ఆర్ఎస్ఎస్ పట్ల ఏహ్య భావంతో రాహుల్ నోరు పారేసుకుంటున్నారు. బిజెపితో కలిసి అని నిందిస్తున్నారు. ఇలాంటి నిందలతో అధికారంలోకి రావాలనుకో వడం కాంగ్రెస్‌కు అసాధ్యం అని తెలుసుకోవాలి.

# దేశ ఔన్నత్యం నిలబెడుతున్న మోడీ

**విదేశాల్లో భారత్ పరువు తీస్తున్న రాహుల్**

**రాహుల్ వ్యాఖ్యలపై మండిపడ్డ బిజెపి ఎంపి కంగనా**

**న్యూఢిల్లీ,అక్టోబర్2:** ప్రజాస్వామ్యంపై జరుగుతోన్న దాడి భారత్‌కు పొంచిఉన్న ముప్పు అని కొలంబియా పర్యటనలో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై భారతీయ జనతా పార్టీ ఘాటుగా స్పందించింది. ఇతర దేశాల్లో భారత్‌ను అవమానించడమే రాహుల్ పనని..దేశ ప్రజలను నిజాయితీ లేనివారిగా ఆయన చిత్రీకరిస్తున్నారని బాలీవుడ్ నటి, భాజపా ఎంపీ కంగనా రనౌత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎప్పుడూ భారత్‌ను విమర్శించే కాంగ్రెస్ నేతను చూసి.. దేశ ప్రజలు అవమానకరంగా భావిస్తున్నారని అన్నారు. ప్రధాని మోదీ విదేశాల్లో దేశ ఖ్యాతిని పెంచుతుంటే..దానిని ఎలా తగ్గించాలా అని రాహుల్ విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. ఇటువంట పనులు చేయడం వల్ల ప్రజలకు వారిపై ఉన్న నమ్మకం పోయిందన్నారు. భాజపా నేత ప్రదీప్ భండారీ సైతం రాహుల్ వ్యాఖ్యలపై మండిపడ్డారు. భారతదేశాన్ని, దాని పురోగతిని ద్వేషించే వ్యక్తి మాత్రమే విదేశాలకు వెళ్లి దేశాన్ని అవమానిస్తాడని అన్నారు. ఇదే మనస్తత్వంతో గత 70 ఏళ్లుగా కాంగ్రెస్ పాలకులు దేశ అభివృద్ధిని అడ్డుకున్నారని అన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారడం చూసి..అసూయతో రాహుల్ ఈ విధంగా ప్రవర్తిస్తున్నారని దుయ్యబట్టారు. ఆయన ఎప్పటికీ భారత్‌ను వ్యతిరేకించే నేతగానే




మిగిలిపోతారన్నారు. ప్రస్తుతం కొలంబియా పర్యటనలో ఉన్న రాహుల్ ఈఐఏ యూనివర్సిటీలో ఇంజినీరింగ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.


# అష్టపదుల ఐరాస



'మానవాళి చరిత్రలో మున్నెన్నడు లేని రీతిలో మనం ఒక ఉమ్మడి భవితవ్యం ముంగిట ఉన్నాం. మనం కలిసికట్టుగా ఉంటేనే దాన్ని శ్రేయోదాయకంగా చేసుకోగలుగుతాం. ఇందుకు తోడ్పడేందుకే మనకు ఐక్యరాజ్యసమితి ఉన్నది' అని కోఫీ అన్నన్ పాతిక సంవత్సరాల క్రితం ఉద్ఘాటించారు. ఐరాస 80వ వార్షికోత్సవాన్ని జరుపుకోనున్న తరుణంలో ఆ ప్రపంచ సంస్థ ఏడవ ప్రధాన కార్యదర్శి మాటలు విశేష ప్రాసంగికత సంతరించుకున్నాయి. అతి భీకరమైన, అత్యంత వినాశనకరమైన ద్వితీయ ప్రపంచ యుద్ధం (1939%-%45)తో కుదేలయిపోయిన దేశాలు శాంతి, శ్రేయస్సులకై అలమటిస్తున్న సమయంలో అమెరికా నేతృత్వంలో విజ్ఞులు, విద్వత్‌పరులు, రాజనీతిజ్ఞుల దార్శనికతతో ఐక్యరాజ్యసమితి ఉనికిలోకి వచ్చింది. ఎనిమిది దశాబ్దాల ప్రస్థానంలో ప్రపంచ శాంతికి ఇతోధికంగా తోడ్పడడంతో పాటు, యుద్ధ బీభత్సాలు, ప్రాకృతిక విపత్తుల బాధితులకు మానవతాపూర్వక సహాయచర్యలు చేపట్టడంలోను మానవ ఆరోగ్యాన్ని హరించివేస్తున్న అంటువ్యాధులు, ప్రాణాంతక రోగాల నిరోధానికి, పర్యావరణ సమతుల్యత, మానవహక్కుల పరిరక్షణకు, సాంకేతికతల ఆదాన ప్రదానాలకు ఐరాస సార్థకమైన కృషి చేసింది. ప్రత్యేక లక్ష్యాలతో ఏర్పాటైన దాని అనుబంధ సంస్థలు ప్రపంచ వ్యాప్తంగా వందలాది కోట్ల ప్రజలకు ప్రాణరక్షకాలుగా ఉన్నాయి. మానవాళి భవిష్యత్తుకు ఒక ఆశాజ్యోతిగాప్రభవించిన ఈ సంస్థ ఇప్పుడు కాలం పదఘట్టనల కింద నలిగిపోతోంది.21 వ శతాబ్ది ప్రపంచ పరిస్థితులకు ఐరాస వ్యవస్థ ముఖ్యంగా భద్రతామండలి అనుగుణంగా లేకపోవడం, గాజా, ఉక్రెయిన్ యుద్ధాలు, సంస్థ వ్యవస్థాపక లక్ష్యాలను అగ్రరాజ్యాలు పూర్తిగా ఉపేక్షించడం మొదలైన ధోరణులతో అంతర్జాతీయ వ్యవహారాలలో ఐరాస ప్రభావశీలత, విశ్వసనీయత కోల్పోతోంది. ఐక్యరాజ్యసమితి ఆవిర్భావంలో కీలక పాత్ర వహించి, దశాబ్దాల పాటు దాని ప్రభావశీలతకు ప్రధాన ఆలంబనగా ఉన్న అమెరికాయే ఇప్పుడు ఈ ప్రపంచ సంస్థ మనుగడ ఇక్కట్లకు కారణమవుతోంది. ఇరవవయో శతాబ్దిలో వివిధ దేశాలలో తలయెత్తిన ఉద్యమాలు సమస్త మానవాళి సంక్షేమాన్ని కాంక్షించాయి. ప్రస్తుతం అమెరికా అధ్యక్షుడుగా ఉన్న డోనాల్ట్ ట్రంప్ వైఖరి అందుకు విరుద్ధంగా ఉన్నది. ప్రపంచ శ్రేయస్సుకు దోహదం చేసే దృక్పథాన్ని అమెరికా ఎందుకు అనుసరించాలని ఆయన ప్రశ్నిస్తున్నారు. 2017లో తొలిసారి, 2025లో మలిసారి ఆయన అధికారంలోకి వచ్చిన వెంటనే ఐరాసకు అమెరికా అందించే ఆర్థిక సహాయాన్ని గణనీయంగా తగ్గించివేశారు.

# విహార భూమిలో వలసల రగడ





బిహార్ అంటే విహార భూమి. బుద్ధుడు విహరించిన నేల. రోజూ కిలోమీటర్ల కొద్దీ నడుస్తూ కుల, మతాలకు అతీతంగా మనిషికి గుర్తింపు ఇవ్వాలని బుద్ధుడు అవిశ్రాంతంగా బోధించిన జ్ఞానభూమి. మోక్షమైనా, నిర్వాణమైనా వ్యక్తి కృషి ద్వారానే లభిస్తుంది తప్ప గుడ్డి ఆరాధనతోనూ, యజ్ఞయాగాదులతోనూ రాదని బుద్ధుడు చెప్పింది బిహార్‌లోనే. మానవ విహారానికి ఎటువంటి ఆటంకాలు ఉండకూడదని రెండున్నర వేల ఏళ్ల క్రితం బుద్ధుడు చెప్పిన చోటే ఇప్పుడు వలసలు, విహారాలపై రాజకీయాలు చెలరేగుతున్నాయి. రెండు నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరిగే బిహార్‌లో వలసల సక్రమాలు.. అక్రమాల చుట్టూనే ప్రచారం కేంద్రీకృతం అవుతోంది. సాక్షాత్తూ ప్రధానమంత్రి, హోంమంత్రి ఈ తరహా ప్రచారానికి శ్రీకారం చుట్టారు. గతంలో బెంగాల్, అస్సాం అసెంబ్లీ ఎన్నికల్లో బంగ్లాదేశ్ అక్రమ వలసలను ప్రధాన సమస్యగా చేసుకుని ప్రచారం హోరెత్తింది. ఇప్పుడు బిహార్ వంతు వచ్చింది.వలసలు సక్రమం అయినవైనా, అక్రమం అయినవైనా బిహార్ వాటికి ప్రధాన గమ్యస్థానం కాదు. బిహార్ లోపలికి వచ్చే వారి కంటే పొట్ట చేతపట్టుకుని బయటకి వెళ్లే వారే ఎక్కువ. 1830 నుంచి ఇప్పటివరకూ అదే కొనసాగుతోంది. నితీశ్‌కుమార్ 2005లో బిహార్ ముఖ్యమంత్రి అయిన నాటి నుంచి అభివృద్ధిపరంగా అద్భుతం జరుగుతోందంటూ ప్రచారం సాగుతున్నప్పటికీ వలసలు పోయే ప్రజల శాతంలో ఆ రాష్ట్రమే అగ్రస్థానంలో ఉంది. ఎక్కడైనా ఉపాధి అవకాశాలు, మంచి జీతాలు ఉన్నచోటకే ప్రజలు వలసలు కడతారు. అవి అంతంత మాత్రం ఉన్నచోటుకు వెళ్లటం సాధ్యంకాదు. బంగ్లా అక్రమ వలసదారులు బిహార్‌ను ముంచెత్తుతున్నారని చెప్పటానికి అంకెలు, ఆధారాల కంటే.. ఒక వర్గం ప్రజల వల్లే సమస్యలన్నీ వస్తున్నాయని చెప్పటంలో రాజకీయ కోణమే కనిపిస్తోంది. ఆ వర్గాన్ని సంతృప్తిపరచే ధోరణితో రాజకీయాలు భ్రష్టుపట్టిపోతున్నాయని ఆరోపించటమూ కష్టం కాదు. కానీ అందుకు హేతుబద్ధమైన సమాచారాన్ని ఇవ్వటమే కష్టం! వలసల గురించి ప్రధానంగా మనకు లభ్యమయ్యే సమాచారం పదేళ్లకొకసారి జరిగే జనాభా లెక్కల వల్లే వస్తుంది. వీటికి తోడు జాతీయ నమూనా సర్వే సంస్థ (నేషనల్ శాంపుల్ సర్వే ఆర్గనైజేషన్%-% ఎన్ఎస్ఎస్ఓ) అందించే గణాంకాల వల్ల కూడా వలసల సమాచారం దొరుకుతుంది. ఈ రెండు మూలాల నుంచి వచ్చే సమాచారంలో చాలా పరిమితులు ఉన్నాయని బిహార్ వలసలపై పరిశోధించిన అమ్రితాదత్తా (హైదరాబాద్%-%ఐఐటీ) ఆధారాలతో వివరించారు.2001 జనాభా లెక్కల ప్రకారం 79 లక్షల మంది పనుల కోసం బిహార్ నుంచి వెలుపలకు వెళ్లారు. 2011 నాటికి ఆ సంఖ్య కొంత తగ్గి 74.5 లక్షలకు చేరుకుంది. ఇలా తగ్గటానికి 2008లో ప్రపంచ వ్యాప్తంగా తలెత్తిన ఆర్థిక సంక్షోభమే ప్రధాన కారణం. అసంఘటిత రంగంపై దీని ప్రభావం అధికంగా పడింది. కార్మికుల్లో అసంఘటిత రంగంలో ఉన్న వారే (85%-%90%) ఎక్కువ. బిహార్ వలస కార్మికులు అధికంగా ఉపాధి పొందేది ఈ రంగంలోనే. ఆనాటి ఆర్థిక సంక్షోభాన్ని అర్థం చేసుకోవాలంటే మన జీడీపీని పరిశీలిస్తే సరిపోతుంది. 2007%-%08లో మన జాతీయ స్థూల ఉత్పత్తి (జీడీపీ) 9.3 శాతం ఉంటే ఆర్థిక సంక్షోభం వల్ల అది 6.7 శాతానికి పడిపోయింది. రెండున్నర శాతం జీడీపీ తగ్గిపోవటం మామూలు విషయం కాదు. ఒడిదుడుకులు ఎన్ని ఉన్నా బిహార్‌కు వలసలు కీలకంగా మారిపోయాయి. గ్రామీణ బిహార్‌లో ప్రతి అయిదుగురిలో ఒకరు వలస కార్మికుడిగా పనిచేసే వారే కనపడతారు. కొన్ని గ్రామాల్లో చేసిన సర్వేల్లో వలస కార్మికులు ఉన్న కుటుంబాలు 64.9 శాతం ఉన్నట్లు లెక్కలు తేలాయి.బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా ప్రజలు వస్తున్నారు. దీన్ని కాదనలేం. సుదీర్ఘ సరిహద్దు ఉండటంతో పాటు వందల ఏళ్ల పాటు ఇరుదేశాల ప్రజల మధ్య సంబంధ, బాంధవ్యాలు వలసలను ప్రభావితం చేస్తున్నాయి. అక్రమంగా వలసలు వచ్చిన వాళ్లు ఎంతమంది అనటానికి ప్రభుత్వం దగ్గర లెక్కలు పక్కాగా లేవు. బిహార్‌కు సంబంధించి అదింకా నిజం. బిహార్‌లోని ఉద్యోగాలు, వనరులను బంగ్లా ముస్లింలు కొల్లగొడుతున్నారనటానికి అక్కడి ఆర్థిక పరిస్థితులు సహకరించవు.

శనివారం,
అక్టోబర్ 04, 2025
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# ఫుల్ కిక్కే కిక్కు రికార్డ్ స్థాయిలో మద్యం అమ్మకాలు




**హైదరాబాద్ : అక్టోబర్ 3,**
దసరా పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ంలో రికార్డు స్థాయిలో మద్యం అమ్మకాలు జరిగాయి. సెప్టెంబర్ 30, అక్టోబర్ ఒకటవ తేదీల్లో మందు బాబులు భారీగా మద్యం కొనుగోలు చేశారు. ఈ రెండు రోజుల్లో దాదాపు రూ.419 కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయి. సెప్టెంబర్ 30న రూ.333 కోట్ల మద్యాన్ని మందుబాబులు కొనుగోలు చేశారని ఎక్సైజ్ శాఖ ప్రకటించింది. అక్టోబర్ ఒకటో తేదీన రూ.86 కోట్ల మద్యం సేల్స్ జరిగినట్లు అధికా రులు వెల్లడించారు. సాధారణ రోజులతో పోలిస్తే సెప్టెంబర్ 26 నుంచి మద్యం అమ్మ కాలు రెట్టింపయ్యాయి.అయితే అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా మద్యం అమ్మకా లతోపాటు మాంసం దుకాణాలు కూడా బంద్ అయ్యాయి. దీని ఎఫెక్ట్ దసరా పండుగపై పడింది. అక్టోబర్ 2న గాంధీ జయంతితోపాటు దసరా పండుగ కూడా వచ్చింది. ఆ రోజు మద్యం షాపులు బంద్ నేపథ్యంలో ఒకరోజు ముందుగానే అంటే అక్టోబర్ 1వ తేదీనే వైన్ షాపుల వద్ద రద్దీ పెరిగింది. వైన్ షాపులు, లిక్కర్ మార్ట్ ముందు మందుబాబులు క్యూ కట్టిన పరిస్థితి. ఈ క్రమంలో దసరా, అక్టోబర్ 2 ఒకేరోజు వచ్చినప్పటికీ అంతకు ముందు రోజు భారీగా మద్యం విక్రయాలు జరిగాయిని ఎక్సైజ్ శాఖ వెల్లడించింది..

# సేవే లక్ష్యం గా ఏర్పడిన శ్రీ స్వామి యువజన సేవా సంఘం

**పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు, అక్టోబర్ 3**
శ్రీ స్వామి వివేకానంద యువజన సేవా సంఘం, గుమడాం తరపున మొట్ట మొదటి సేవా కార్యక్రమంలో భాగంగా ఎటువంటి ఆధారం లేకుండా ఉన్న నిరుపేద వృద్ధ మహిళకు (బార గంగమ్మ) వైద్య ఖర్చుల నిమిత్తం ప్రతినెల 1000/- రూపాయలు సహాయం అందించేందుకు గ్రూప్ సభ్యులు నిర్ణయించుకొని గురువారం సహాయం చేయడం జరిగింది. సంఘ సభ్యులు దొంతల గౌరీ శంకర్రావు(వైస్ ప్రెసిడెంట్),



చిగురుకోటి నాగరాజు ( సలహాదారులు), వాకాడ వంశీ కృష్ణ (ట్రెజరర్), పెద్దలు, మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్యంగా బంటు సోమేశ్వరరావు ( ( ప్రెసిడెంట్) ఇటువంటి సేవా కార్యక్రమాల చేయటం కోసమే శ్రీ స్వామి వివేకానంద యువజన సేవా సంఘం స్థాపించడం జరిగిందని తెలిపారు.

# దసరా నవరాత్రి (విజయదశమి) పండగ ఉత్సవాల సందర్భంగా

**- రావణ దహనానికి వచ్చే భక్తుల కోసం మంచినీరు,తాజా పండ్లు పంపిణీ చేసిన**
**- హెచ్.పీ గ్యాస్ డీలర్ మొహమ్మద్ ఖుర్షీద్ హుస్సేన్**

**సిర్పూర్(టి) అక్టోబర్ 3,**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)మండల కేంద్రంలో హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీలో మంచినీరు, పండ్లు పంపిణీ చేసిన గ్యాస్ డీలర్ మొహమ్మద్ ఖుర్షీద్ హుస్సేన్ దసరా నవరాత్రి (విజయదశమి) పండుగ ఉత్సవాలను పురస్కరించుకొని ప్రజలకు దశలు శుభాకాంక్షలు తెలుపుతూ!దసరా పండుగ చెడుపై మంచి విజయాన్ని సూచిస్తుంది. అన్నారు. నవరాత్రులలో భాగంగా తొమ్మిది రోజులు విజయదశమి పండుగలో శక్తి ఆరాధన,రావణ దహ నం,మరియు నవరాత్రి ఉత్సవాలు




ముగిసిన తర్వాత పదవ రోజును విజయదశమి ప్రత్యేక పూజలు చేస్తూ రథోత్సవం పాల్గొని రావణ దహనానికి వచ్చే భక్తుల కోసం




హెచ్.పీ గ్యాస్ డీలర్ మొహమ్మద్ ఖుర్షీద్ హుస్సేన్ ఆధ్వర్యం లో మంచినీరు,పండ్లు పంపిణీ చేశారు.మానవత కల్పదంతో వీరు చేసిన సామాజిక సేవను కొనియా డుతూ ప్రశంసించారు. ఇలాంటి సేవలు మరింత మందిని ప్రేరేపించే విధంగా ఉంటాయని పలువురు అభినందించారు.సామాజి క బాధ్యతలు గుర్తించి పం దుగసంగత్యంలో భాగస్వా మ్యమై ఆదర్శంగా నిలిచిన గ్యాస్ డీలర్ మొహమ్మద్ ఖుర్షీద్ హుస్సేన్ ఆదర్శ మని పలువురు హర్షం వ్యక్తం చేస్తూ భావించారు..

# తాళపున ప్రాణహిత నది ఉన్న ఆదివాసుల గ్రామాలకు నీళ్లకొరత? కష్టాలు తీరేదెప్పుడు?

**- జిల్లాలో, మండలంలో అధికారులు ఉన్నారా? లేరా?**
**- మా గోస పట్టించుకోరా, ప్రభుత్వం.**
**- గత ప్రజా ప్రతినిధుల, నాయకుల నిర్లక్ష్యం**
**- మురళిగూడ, జిలేడ గ్రామాల త్రాగు నీళ్ల ఇబ్బందులు**

**పెంచికల్ పేట్:అక్టోబర్ 03,**
కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్ పేట్ మండలం పరిధిలోని మురళిగూడ, జిలేడ గ్రామాల్లో నీరు అనేది కేవలం వనరు కాదు %-% అది ప్రతి రోజు నీళ్ల కోసం పోరాడే జీవం. ఇక్కడ పిల్లలు పెరిగేది విలాసాల కోసం కాదు, ఒక గిన్నె తాగునీటి కోసం వారి తల్లిదండ్రులు పడే కష్టాలు చూస్తూ,స్త్రీలు మండుటెండలో మైళ్ళ దూరం నడుస్తారు, రైతులు ఎద్దులను కట్టి పాత బావుల వద్దకు చేరుకుంటారు, ప్రతి బిందె నీరు లభించగానే ఆశీర్వాదంలా అనిపిస్తుంది.వానలు విఫలమైతే ఆశలూ ఎండిపోతాయి. పొలాలు దాహంతో నిలబడి ఉంటాయి, పశువులు ఖాళీ తొట్టెలను చూసి నిల్చుంటాయి, అభివృద్ధి కలలు కేవలం బతికే పోరాటంగా మిగిలిపోతాయి.మురళిగూడ, జిలేడ మనకు గుర్తు చేస్తాయి ప్రపంచంలో కొందరు నీటిని వృథా చేస్తుంటే, ఇంకొందరు దాని కోసం ప్రార్థిస్తున్నారు. ఒక చిన్న వాన, ఒక ప్రవహించే వాగు, లేదా నిండిన బావి %-% వీరికి అది కేవలం నీరు కాదు, అది గౌరవం, జీవనాధారం, రేపటి ఆశ.ప్రతి బిడ్డకు ఆందోళన లేకుండా నీరు దొరకేవరకు, ప్రతి



రైతు సులభంగా తన పొలానికి నీరు పోసేవరకు, ప్రతి మహిళ బీభత్సమైన దూరాలు నడిచి కుండలు మోసే బాధ నుంచి విముక్తి పొందేవరకు %-% ఈ నీటి కొరత గాథ అన్యాయానికి, కరుణకు, సామూహిక చర్యకు పిలుపుగానే నిలుస్తుంది .లిమిషన్ భగీరథ ఉద్యోగులకు జీతాలు ఇచ్చి మా అందరి నీటి కష్టాలు తీర్చాలని అలాగే సాగు నీటి కష్టాలను కూడా ప్రత్యేక చొరవతో రెండవ పంట సాగుకు సదుపాయాలు కల్పించాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నీళ్ల కొరత లేకుండా ఇబ్బందులు తొలగించాలని లేని యెడల గ్రామస్తులంతా మండలకేంద్రానికి ఖాళీబిందెలతో రోడ్డు పై బైఠాయించి నిరసన చేపడుతమని హెచ్చరించారు.

# ప్రజలు అందించిన ప్రతి వినతిని పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తా

**ప్రజాదర్బార్ లో ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర**

**పార్వతీపురం మన్యం జిల్లా అక్టోబర్ 3**
ప్రజలు విన్నవించిన ప్రతి సమస్యను పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తానని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. శుక్రవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజలు అందించిన వినతులను స్వీకరించి పరిశీలించి సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడారు. ఇళ్ల స్థలాలు, ఇల్లు, రేషన్ కార్డులు, పెన్షన్లు మంజూరు చేయాలని, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, భూ సమస్యలు పరిష్కరించాలని, తదితర సమస్యలపై వినతులు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వచ్చిన వినతులపై సంబంధిత అధికారులకు తెలియజేసి పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించడానికి ఆయా శాఖల అధికారులు కూడా సహకరించాలని సూచించారు. నియోజకవర్గ ప్రజలకు ఎటువంటి సమస్య ఎదురైనా నేను ముందుండి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే హామీతో ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.



# దసరా ఉత్సవ అవార్డ్ అందుకున్న రవీంద్రాచారి.

**- సీఈవో దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో**

**ఓదెల: అక్టోబర్ 03**
హైదరాబాద్ లో ఆధ్వర్యంలో కొత్తపేటలోని సురభి లైట్ ఏసీ హొటల్లో జరిగిన అవార్డు కార్యక్రమంలో దాండియా నైట్ దసరా ఉత్సవ అవార్డ్స్ , బెస్ట్ జర్నలిస్ట్ ఆఫ్ ది ఇయర్ 2025 గాను పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రానికి చెందిన బ్రాహ్మండ్లపల్లి రవీంద్ర చారి దసరా ఉత్సవ అవార్డు, బెస్ట్ జర్నలిస్టుగా అవార్డు ముఖ్య అతిథి సినీనటి మోనాక్షి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమం పండుగ ఉత్సాహం, ఆధ్యాత్మికత, సాంస్కృతిక వైభవంతో నిండిపోయింది. కార్యక్రమా అనంతరంఅతిథులు మాట్లాడుతూ ఇటువంటి ఉత్సవాలు మన సంస్కృతిని, సంప్రదాయాలను కొత్త తరానికి పరిచయం చేస్తాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా దుర్గ ప్రసాద్ మాట్లాడుతూ డాండియా నైట్స్ హైదరాబాద్‌లో సాంస్కృతిక వైభవాన్ని చాటే అద్భుతమైన ఉత్సవంగా నిలిచిందన్నారు. దసరా ఉత్సవ అవార్డ్స్ ద్వారా సమాజానికి సేవలందిస్తున్న వ్యక్తులు, సంస్థలకు గౌరవం ఇవ్వబడుతుంది అని తెలిపారు. ఓదెల గ్రామం మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, మాజీ ఎంపిటిసి బోడకుంట లక్ష్మి చిన్న స్వామి, శంకర్, ఓదెల మండల మాజీ జెడ్పిటిసి గంట రాముల యాదవ్, ఆలయ చైర్మన్ చీకట్ల మొండయ్య , మిత్రులు , పత్రికా మిత్రులు రవీంద్ర చారి కి శుభాకాంక్షలు తెలుపుతూ రానున్న రోజుల్లో మండలానికి మరెన్నో అవార్డులు తీసుకురావాలని అభినందనలు తెలిపినారు.



# జాతిపిత మహాత్మా గాంధీ చూపిన సత్యం, ధర్మం, సహనం, అహింసా మార్గాలు ప్రతిఒక్కరూ అనుసరించాలి

**ఓదెల: అక్టోబర్ 03** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోని ప్రెస్ క్లబ్లో గాంధీ జయంతి కార్యక్ర మం ఘనంగా నిర్వహించారు. గాంధీ మహాత్ముని విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సుదర్శన్ ముదిరాజ్ మాట్లాడుతూ, అహింసే ఆయుధం అందరికి ఆదర్శ ం మహాత్ముని జీవితం జాతిపిత మహాత్మా గాంధీ చూపిన సత్యం, ధర్మం, సహనం, అహింసా మార్గాలు ప్రతిఒక్కరూ అనుసరించాలని అన్నారు. అహింసే ఆయుధం, అందరికి ఆదర్శం మహాత్ముని జీవితమని వెల్లడించారు. అహింస మార్గంతోనే దేశానికి స్వాతంత్ర్యం సాధించామని, ప్రతిఒక్కరూ మహాత్ముడిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగినప్పుడే దేశం సర్వోన్నతి చెందుతుందన్నారు. దేశ పౌరులు,గాంధేయ మార్గంలో నడుచుకోవాలని, గాంధీ చూపిన బాటలో ప్రతి ఒక్కరు నడవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మారం తిరుపతిరెడ్డి,సలహాదారుడు ఇరుకుల వీరేశం, రవీంద్ర చారి తో పాటు పాల్గొన్నారు.




# విజయదశమి సందర్భంగా జమ్మి చెట్టుకు పూజలు.



**ఓదెల: అక్టోబర్ 03 .**పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం పొత్కపల్లి గ్రామంలో పెద్దపల్లి జిల్లా మార్కెట్ మాజీ చైర్మన్, ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఉద్యమకారులు విజయదశమి సందర్భంగా జమ్మి చెట్టుకు పూజ చేశారు.ఈ సందర్భంగా ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమిని జరుపుకుంటామన్నారు. ఆనాడు పాండవులు జమ్మి చెట్టు దగ్గర అ యుద పూజ చేసుకొని యుద్ధంలో విజయం సాధించారు.ఈరోజు దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ ఉద్యమ నాయకులు జమ్మి చెట్టు దగ్గర పూజ చేసుకోవడం జరిగినది.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుండేడి ఐలయ్య యాదవ్,ఆర్ఎంపి పి.ఎం.పి విభాగం ఉద్యమకారుల పోరం జిల్లా అధ్యక్షులు ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర కోఆర్డినేటర్ చర్లపల్లి సురేష్ గౌడ్, నాయకులు పలకల నరసింహారెడ్డి, కందుల అశోక్ పటేల్, బూరుగుపల్లి పుల్లారెడ్డి, ఉడత రాజయ్య, వేల్పుల కుమార్, గుండేటి మహేష్ తదితరులు పూజలో పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల బరిలో మాజీఎంపిటిసి,గొర్లపల్లి శంకర్

**దహెగాం:అక్టోబర్ 3,**కొముురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గంలోని దహేగాం మండలం కమ్మర్పల్లి గ్రామంలో స్థానిక మాజీ ఎంపిటిసి గొర్లపల్లి శంకర్ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలో భాగంగా స్వగృహం లో సమావేశాన్నిఏర్పాటు చేసి స్థానిక మాజీ ఎంపిటిసి గొర్లపల్లి శంకర్,గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ, నన్నుగత సంవత్స రము 2014లో కావేటి సమ్మయ్య (టిఆర్ఎస్) ఎమ్మెల్యే శాసన సభ్యులు ఉన్నప్పుడు ఎంపీటీసీగా గెలిపించారని, కమ్మర్పల్లి గ్రామస్తులను కృతజ్ఞతలు తెలిపారు.2014నుండి 2018వరకు ఎన్నో సమస్యలను పరి ష్క రించనని,ప్రస్తుతమున్న సమస్యలని పరిష్కరించే దిశగా తన వంతు కృషి చేస్తానని అన్నా రు.గ్రామములలో ఉన్న సమస్య లు తెలుసునని, ప్రస్తుతం మీ అభిప్రాయం మేరకు ఎంపీటీసీ ఎన్ని కల బరిలో ఉండి ప్రతి సమస్యను పరిష్క రించే దిశగా కృషి చేస్తానని,అదేవిధంగా కమ్మర్పల్లి గ్రామ అభివృద్ధికి మీతోపాటు కృ షి చేస్తానని హామీఇచ్చారు. మీరందరూ కలిసికట్టుగా ఏకపక్షం తోనన్ను ఎంపీటీసీ అత్యధిక మెజారిటీ తో గెలిపించుకోవాలని,మాజీ ఎంపిటిసి గొర్లపల్లి శంకర్ కోరారు..



# భూమి ఒక్క సెకను ఆగితే ప్రళయమే : శాస్త్రవేత్తల హెచ్చరిక

**అక్టోబర్ 3,** మన విశ్వంలో జీవజాలానికి అనువైన ఏకైక గ్రహం భూమి. భూమి 23.5 డిగ్రీలు వంగి తన అక్షం చుట్టూ తిరుగుతూ,గంటకు దాదాపు 1600 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తోంది.ఒకవేళ భూమి ఒక్క సెకను పాటు ఆగితే, దానిపై ఉన్న ప్రతిదీ తూర్పు వైపు విసిరేయబడుతుంది. వాతావరణం,మహాసముద్రాలు విధ్వంసం సృష్టిస్తాయి.భారీ భూకంపాలు,సునామీలు సంభవిస్తాయి.ఖగోళ భౌతిక శాస్త్రవేత్త నీల్ డిగ్రాస్సే టైసన్ ప్రకారం,ఇది భూమిపై ఉన్న ప్రతి ఒక్కరినీ చంపేస్తుందని హెచ్చరించారు.



## గ్రామస్తుల కోరిక మేరకు వచ్చే సర్పంచ్ ఎన్నికల బరిలో మాజీ ఎంపిటిసి గజ్జల జయలక్ష్మి సురేష్.




సిర్పూర్(టి):అక్టోబర్ 3, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియోజకవర్గంలోని దహేగం మండలం ఇట్యాల గ్రామం లో ఎమ్మెల్సీ దండే విట్టల్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక మాజీ ఎంపిటిసి గజ్జల జయలక్ష్మి సురేష్ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలో భాగంగా గ్రామస్తుల,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేసి స్థానిక మాజీ ఎంపిటిసి గజ్జల జయలక్ష్మి,- సురేష్ గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఇప్పటి వరకు నన్ను మూడుసార్లు ఎంపీటీసీగా, నాలుగు సార్లు సర్పంచ్ గా గెలిపించారని ఇట్యాల గ్రామస్తులను కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటివరకు ఎన్నో సమస్యలను పరిష్కరించాలనని,ప్రస్తుతమున్న సమస్యలని పరిష్కరించే దిశగా తన వంతు కృషి చేస్తానని అన్నారు. ప్రస్తు తం మీ అభిప్రాయం (కోరిక) మేరకు సర్పంచ్ ఎన్నికల బరిలో ఉండి ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేస్తానని, అదేవిధంగా ఇట్యాల గ్రామ అభివృద్ధికి మీతోపాటు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మీరందరూ కలిసికట్టుగా ఏకపక్షంతో నన్ను సర్పంచి గా అత్యధిక మెజారిటీ తో గెలిపించుకోవాలని మాజీ ఎంపిటిసి గజ్జల జయలక్ష్మి – సురేష్ కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, కార్య కర్తలు పాల్గొన్నారు.

## జై కేసారం గ్రామంలో స్నేహ చికెన్ సెంటర్ ప్రారంభం







చౌటుప్పల్: అక్టోబర్ 03,: చౌటుప్పల్ మండలంలోని జై కేసారం గ్రామంలో దసర పండుగ రోజున స్నేహ చికెన్ సెంటర్ యజమాని పందుల రవి కుమార్ గౌడ్ చికెన్ సెంటర్ ని మెయిన్ రోడ్ లో ప్రారంభించారు చికెన్ సెంటర్ యజమాని మాట్లాడుతూ 1కేజీ చికెన్ కొనుగోలు చేసిన వారికి నాలుగు గుడ్లు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు ఇట్టి అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు , ప్రజలు తదితరులు ఉన్నారు.

## శక్తిమంతమైన కంటెంట్ పోస్ట్ చేయండి: సజ్జనార్




హైదరాబాద్ : అక్టోబర్ 3, :సోషల్ మీడియా కంటెంట్ క్రియేటర్లకు హైదరాబాద్ సీపీ సజ్జనార్ కీలక సూచనలు చేశారు. కంటెంట్ హాస్యం కోసం కాకుండా శక్తిమంతంగా ఉండాలని ఎక్స్ లో పిలుపునిచ్చారు. సోషల్ మీడియాను మహిళా రక్షణ, డ్రగ్స్ వ్యతిరేక, సైబర్ క్రైమ్ పై అవగాహన కల్పించే రీల్స్, పోస్టులకు వేదికగా మార్చాలని పేర్కొన్నారు. లైక్స్ కాదు, జీవితాలను (లైవ్స్) కాపాడటమే ముఖ్యమన్నారు. మీరు ఇవాళ చేసే వీడియో రేపు ఒక జీవితాన్ని నిలబెడుతుందని సూచించారు.

## అధిష్టానం ఆదేశిస్తే పోచంపల్లి సర్పంచ్ గా పోటీకి సిద్ధం

**- గుండ్ల కరుణ**



గుర్రంపోడు:సెప్టెంబర్ 03, స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రభుత్వం రిజర్వేషన్లు ఖరారు చేయడంతో గుర్రంపోడు మం డలం పోచంపల్లి సర్పంచ్ స్థానం బీసీ మహిళకు రిజర్వ్ కావడంతో బిఆర్ఎస్ పార్టీ నుండి పోచంపల్లి గ్రామానికి చెందిన నాగార్జున సాగర్ మాజీ శాసన సభ్యులు నోముల భగత్ ప్రధాన అనుచరు డు గుండ్ల ఎల్లేష్ సతీమణి గుండ్ల కరుణ పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నారు. నోముల భగత్ కుటు ంబానికి దగ్గరగా ఉండడం,నిత్యం ప్రజలతో మమేకమై ఉండడం, బిఆర్ఎస్ పార్టీని నమ్ముకొని ప్రజల పక్షాన నిలబడడం ఆయనకు కలిసి వచ్చే అంశంగా చెప్పవచ్చు.బీసీలకు స్థానిక ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు కల్పించిన నేపథ్యంలో ఆమె పోటీ చేసేందుకు సన్నద్ధమవుతున్నారు. ఇప్పటికే వారు పోటీ చేసేందుకు అన్ని ప్రణాళికలు సిద్ధం చేసుకున్నట్టు తెలిపారు.

## బాదిత కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన డాక్టర్ లహన్ రాజ్.





పెంచికల్ పేట్:అక్టోబర్ 03
కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లాసిర్పూర్ నియోజకవర్గం పెంచికల్ పేట్ మండలం కేంద్రంలోని ఏల్లూరు గ్రామ నివాసి దుర్గం అంకుబాయి ఇటీవల ఆటో ఆక్సిడెంట్ లో చనిపోవడం జరిగింది. అక్టోబర్ 3 న జరిగిన పెద్దకర్మ కార్యక్రమానికి దయార్థ హృదయంతో డోంగ్రే లహన్ రాజ్, వారి సోదరి(బీజేపీ క్స్. జడ్పీటీసీ) పేంటు బాయి బాదితకుటుంబానికి 25. కిలోల బియ్యం, వంటనూనె తదితర సామాగ్రిలు అందజేశారు.

## విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించిన జిల్లా కలెక్టర్



పార్వతీపురం మన్యం జిల్లా అక్టోబర్ 03.
పార్వతీపురం,అక్టోబర్ 3: అనారోగ్యంతో బాధపడుతున్న విద్యార్థినులను జిల్లా కలెక్టర్ ఎన్.ప్రభాకర రెడ్డి శుక్రవారం స్వయంగా జిల్లా ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు.జిల్లా ఆసుపత్రికి చికిత్స పొందుతున్న విద్యార్థులకు వైద్య సేవలు అందిస్తున్న విధానం, విద్యార్థుల ఆరోగ్యం పట్ల తీసుకుంటున్న చర్యలను ఒక్కొక్క విద్యార్థినిని జిల్లా కలెక్టర్ వ్యక్తిగతంగా కలుసుకుని విచారించారు. కురుపాం రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థినులు దసరా సెలవులకు ఇంటికి వెళ్లిన తర్వాత వారిలో పచ్చకామెర్ల లక్షణాలు ఉన్నట్లు వైద్య పరీక్షల ద్వారా గుర్తించడం జరిగిందని కలెక్టర్ అన్నారు.విద్యార్థినులందరికీ రక్త పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కురుపాం రెసిడెన్షియల్ స్కూల్ లో చదువుతున్న ప్రతి విద్యార్థినికి పరీక్షలు చేస్తున్నామన్నారు. స్వల్ప లక్షణాలు ఉన్న వారికీ జిల్లా ఆసుపత్రికి తీసుకువచ్చి, మెరుగైన వైద్య చికిత్స అందించడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. సుమారు 50 మంది విద్యార్థినులను గుర్తించడం జరిగిందని, ఇందులో 20 మంది పూర్తి స్థాయిలో కోలుకున్నారని కలెక్టర్ తెలిపారు. మిగిలిన విద్యార్థులు కూడా కోలుకుంటున్నారని, ఇద్దరు విద్యార్థినులను మెరుగైన చికిత్స కొరకు విశాఖపట్నం కె జి హెచ్ కి రిఫర్ చేయడం జరిగిందన్నారు. మిగిలిన విద్యార్థులు ఇంట్లో ఉన్నా లేదా హాస్టల్లో ఉన్నా వారికి ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడానికి, పర్యవేక్షించ డానికి ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందన్నారు. సంఘటనకు సంబ ంధించిన కారణాలను తెలుసు కోవడానికి ఒక రాపిడ్ రెస్పాన్స్ టీమ్ బృందాన్ని ఇప్పటికే ఘటనా స్థలానికి పంపడం జరిగిం దన్నారు. ప్రస్తుతం దర్యాప్తు చేస్తున్నారని త్వరలోనే నివేదికలు వస్తాయన్నారు. ఎవరికైనా ఎటువంటి చిన్న ఆరోగ్య సమస్య ఉన్నా వెంటనే దగ్గరలో ఉన్న ఆసుపత్రికి వెళ్లేలా వారి తల్లిదండ్రులు తెలియజేయాలని కలెక్టర్ కోరారు. ఈ పర్యటనలో జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ సూపరింటెండెంట్ నాగ శివ జ్యోతి, డిసిహెచ్ఎస్ నాగభూషణం, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఆటో, మాక్స్ కాబ్, మోటార్ క్యాబ్ ఓనర్స్, డ్రైవర్ కు ఆటో డ్రైవర్స్ సేవా పథకం అందుతుంది




పార్వతీపురం మన్యం జిల్లా అక్టోబర్ 3.
శనివారం జరగబోయే కార్యక్రమంపై ఎంపీడీవోలతో చర్చించిన ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ఆటో, మాక్స్ కాబ్, మోటార్ క్యాబ్ కలిగి , అన్ని పత్రాలు సక్రమంగా ఉన్న ప్రతి ఆటో డ్రైవర్, ఓనర్స్ కు ఆటో డ్రైవర్స్ సేవా పథకం అందించడం జరుగుతుందని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. శుక్రవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్వతీపురం, సీతానగరం, బలిజిపేట మండలాలకు సంబంధించిన ఎంపీడీవోలు, ఆయా మండలాల నాయకులతో శనివారం ఉదయం 9 గంటలకు పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరగబోయే ఆటో డ్రైవర్స్ సేవా పథకం కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆటో డ్రైవర్లకు, కాబ్ డ్రైవర్లకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ఈ పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎంతో ప్రతిష్టాత్మంగా అమలు చేస్తున్నారని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పథకం అందేలా చర్యలు చేపట్టాలని ఎంపీడీవోలను సూచించారు. శనివారం జరగబోయే కార్యక్రమానికి అర్హులైన వారంతా హాజరయ్యే విధంగా గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు ప్రచార కార్యక్రమాన్ని చేపట్టాలని అన్నారు.

## పోత్కపల్లి పోలీస్ స్టేషన్లో గాంధీ జయంతి విజయదశమి పండుగలను ఏకకాలంలో నిర్వహించిన.

**- పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్.**




ఓదెల: అక్టోబర్ 03
పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోని పొత్కపల్లి పోలీస్ స్టేషన్‌లో గాంధీ జయంతి, విజయదశమి పండుగలను ఏకకాలంలో నిర్వహించారు. పోలీస్ స్టేషన్ ఎస్సై దీకొండ రమేష్ ఆధ్వర్యంలో మొదటగా మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,గాంధీజీ సత్యం, అహింస మార్గాలను అనుసరించి దేశ స్వాతంత్ర్యం సాధించారని, ప్రతి ఒక్కరూ గాంధీ మార్గదర్శకత్వంలో నడిస్తే సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వ వాతావరణం నెలకొంటుందని తెలిపారు. యువత ప్రత్యేకంగా గాంధీ ఆలోచనలను ఆచరణలో పెట్టాలని, అబద్ధం, హింస, కుల మత విభజనలను దూరం చేయాలని సూచించారు. తదుపరి విజయదశమి పండుగ సందర్భంగా పోలీస్‌స్టేషన్ పరిధిలోని వాహనాలపై పూజలు నిర్వహించారు. వాహనాలపై నిమ్మకాయలు ఉంచి, పూలతో అలంకరించి ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం ఎస్సై రమేష్ మాట్లాడుతూ, దసరా పండుగను ప్రజలంతా సమైక్యంగా జరుపుకోవాలని, కుల, మత, రాజకీయ భేదాలను పక్కన పెట్టి శాంతియుత వాతావరణంలో ప్రతి ఒక్కరూ ఆనందంగా ఉత్సవాలను జరుపుకోవాలని పిలుపునిచ్చారు. పండుగ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## జాగ్రత్త ఉగ్రవాదాన్ని ఆపకపోతే ప్రపంచ పటం నుంచి తుడిచేస్తాం.




అనూప్‌గఢ్: అక్టోబర్ 3,
ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న దాయాది దేశం పాకిస్థాన్ కు ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది శుక్రవారం నాడు దిమ్మతిరిగే వార్నింగ్ ఇచ్చారు. భారత్‌లో ఉగ్రవాదాన్ని స్పాన్సర్స్ చేసే చర్యలను పాక్ మానుకోకుంటే ఆ దేశం ప్రపంచ పటం నుంచి కనుమరుగవుతుందని హెచ్చరించారు. భారత బలగాలు ఆపరేషన్ సిందూర్ లో చూపించిన సంయమనాన్ని ప్రతిసారీ చూపించలేవని అన్నారు. ఈసారి నిర్ణయాత్మక, అత్యంత శక్తివంతమైన సమాధానం ఇస్తుందని చెప్పారు.‘ఆపరేషన్ సిందూర్ 1.0లో చూపిన సంయమనాన్ని ఈసారి చూపించం. ప్రపంచ పటంలో ఉండాలనుకుంటోందో, లేదో తేల్చుకునేలా ఈసారి పాకిస్థాన్‌కు గట్టి సమాధానం ఉంటుంది. ప్రపంచ పటంలో పాక్ ఉండదలిస్తే మాత్రం ఉగ్రవాదాన్ని స్పాన్సర్ చేయడం ఆపితీరాలి’ అని జనరల్ ద్వివేది అన్నారు.బికనీర్ మిలట్రీ స్టేషన్‌తో సహా పలు ఫార్వార్డ్ ఏరియాల్లో శుక్రవారం నాడు ఉపేంద్ర ద్వివేది పర్యటించారు. బలగాల సన్నద్ధతను అంచనా వేసేందుకు ఆయన ఈ పర్యటన చేపట్టారు. మిలట్రీ సీనియర్ అధికారులు, వెటరన్స్, సివిల్ డిగ్నటరీలతో ఆయన సమావేశం అయ్యారు. ఆధునికీకరణ, యుద్ధ సన్నాహకాలు, అడ్వాన్సింగ్ టెక్నలాజికల్ సామర్థ్యాలు, ఆపరేషనల్ ఎక్స్‌లెన్స్‌కు ఆర్మీ కృతనిశ్చయంతో ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు..

## శ్రీరాముని కాలం నుంచి నేటి తరం వరకు

- **అలై బలై కార్యక్రమానికి అర్థం చెప్పిన బ్రహ్మానందం**
- **నమ్మకం కుదిరింది: హీరో నాగార్జున**




హైదరాబాద్ :అక్టోబర్ 03,
దేశంలో కుల, మతం పేరుతో ప్రజలను చీల్చే ప్రయత్నం జరుగుతుందని మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు ఆందోళన వ్యక్తం చేశారు. వేషం, భాష వేరైనా మనమంతా ఒక్కటేనని ఆయన స్పష్టం చేశారు. కులం, మతం పేరుతో దేశాన్ని చీల్చాలనే కుట్రలు సాగవని.. ఆ ప్రయత్నాలు చేసే వారిని హెచ్చరించారు. శుక్రవారం నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ వేదికగా హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కుమార్తె విజయలక్ష్మీ ఆధ్వర్యంలో అలయ బలయ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ.. విజయ దశమి అందరికీ విజయాలు అందించాలన్నారు. అలయ్ బలయ్ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు.నమ్మకం కుదిరింది: నాగార్జునఈ కార్యక్రమంల సత్కారం చేయడం తనకు కొత్తగా అనిపించిందని హీరో నాగార్జున అన్నారు. పార్టీలకు అతీతంగా రాజకీయ నేతలంతా ఒకే వేదికపైకి రావడం తమలో ఆత్మవిశ్వాసాన్ని పెంచిందని చెప్పారు. ఏదైనా ఇష్యూ వస్తే.. సపోర్టుగా నిలబడతారనే నమ్మకం తమకు కుదిరిందని ఆయన స్పష్టం చేశారు.శాంతి నశిస్తున్న కాలంలో.. బ్రహ్మానందంఅలయ్ బలయ్.. ఆలింగనం చేసుకునే కార్యక్రమమని ప్రముఖ నటుడు బ్రహ్మానందం పేర్కొన్నారు. హనుమంతుడిని శ్రీరామచంద్రుడు ఆలింగనం చేసుకున్నారని ఆయన గుర్తు చేశారు. ఆనాటి నుంచి అలయ్ బలయ్ ఉందని వివరించారు. శాంతి నశిస్తున్న కాలంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమంటూ మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయపై ఆయన ప్రశంసలు కురిపించారు.వచ్చే ఏడాది రాయలసీమలో.. వీహెచ్వచ్చే ఏడాది ఈ అలయ్ బలయ్ కార్యక్రమాన్ని రాయలసీమలో నిర్వహించాలని వీహెచ్ అభిప్రాయ పడ్డారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని.. ఈ బిల్లుకు ఎవరూ అడ్డు పడ వద్దని నేతలకు వీహెచ్ సూచించారు.పార్టీలో చేరిన తర్వాత.. ఈటలమానవ సంబంధాల అల్లికలో దత్తన్న అలయ్ బలయ్ కార్యక్రమం గొప్పదని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ అభివర్ణించారు. పార్టీలోకి వచ్చిన తర్వాత దత్తాత్రేయ గొప్పతనం తనకు ఇంకా బాగా తెలిసిందని తెలిపారు.దత్తన్నను చూస్తే.. టీపీసీసీ చీఫ్బండారు దత్తాత్రేయను చూస్తే రాజకీయాలు మర్చిపోతామని టీపీసీసీ చీఫ్ ముకేశ్ కుమార్ అన్నారు. అన్ని పార్టీలకు ఆత్మీయుడు బండారు దత్తాత్రేయ అని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అందరినీ కలిపే వేదిక అలయ్ బలయ్ అని తెలిపారు. ఎన్నికల వరకే పార్టీలు.. ఆ తర్వాత ప్రజలంతా కలిసికట్టుగా ఉండాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ప్రజాభిప్రాయం మేరకు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు వెళ్లాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అభిప్రాయపడ్డారు. తెలంగాణ సాధన కోసం అందరం ఐక్యంగా పోరాటం చేశామని గుర్తు చేశారు. బయట కత్తులు దూసుకునే వాళ్ళు... ఇక్కడికి రాగానే అలయ్ బలయ్ చేసుకుంటారని చెప్పారు. ఎన్నికలు అంటేనే పోటీ అని.. ఆ క్రమంలో రాజకీయాలు సర్వ సాధారణమని పేర్కొన్నారు. ప్రశాంతంగా ఎన్నికల్లో పాల్గొందామని ఈ సందర్భంగా రాజకీయ పార్టీల నేతలకు ఆయన పిలుపునిచ్చార.రాజకీయం లేకుండా ఏ కార్యక్రమం లేదు: సీపీఐ నారాయణఇది రాజకీయాలకు అతీతమైన కార్యక్రమం అంటున్నారని సీపీఐ నేత నారాయణ పేర్కొన్నారు. రాజకీయం లేకుండా ఏ కార్యక్రమం ఉండదన్నారు. కానీ రాజకీయ ఐక్యత అవసరమని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.తమకు అలా తెలుసు.. కవిదత్తాత్రేయ అంటే పది మందిని కలుపుకుని వెళ్ళే నాయకుడు ఎమ్మెల్సీ కవిత చెప్పారు. దత్తాత్రేయ దగ్గరకు ప్రజలు వెళ్తే.. అందుకు సంబంధించిన అధికారికి ఫోన్ చేసి ఆ సమస్యను పరిష్కరించాలని చెబుతారని అంతా అంటారన్నారు. దత్తాత్రేయ బీజేపీ నాయకుడిగా తమకు తెలియదని.. ప్రజల మనిషిగా మాత్రమే తమకు తెలుసునని తెలిపారు. అయితే అలయ్ బలయ్ రాజకీయ వేదిక కాదంటూనే పలువురు నేతలు రాజకీయ కామెంట్స్ చేయడం గమనార్హం..

## డా. చిటికెన కిరణ్ కుమార్ కు రాజన్న సిరిసిల్ల జిల్లా సాహితీ సమితి సన్మానం




**రాజన్న సిరిసిల్ల :** డా. చిటికెన కిరణ్ కుమార్ ను రాజన్న సిరిసిల్ల జిల్లా సాహితీ సమితి గురువారం సిరిసిల్లలో సన్మానించారు. సాహిత్యంలో కథా, కవిత, విమర్శలలో తనదైన ముద్ర వేసిన ఇంటర్నేషనల్ బెనెవోలెంట్ రీసర్చ్ ఫోరం సభ్యుడు, ఓ తండ్రి తీర్పు లఘు చిత్ర కథకులు, ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ చిటికెన కిరణ్ కుమార్ ను ఇటీవల అఖిల భారత పద్మశాలి సంక్షేమ సంఘం వారు హైదరాబాద్ లో జాతీయ కవి, స్వర్గీయ డా.వడ్డేపల్లి కృష్ణ జాతీయ సాహిత్య తొలి పురస్కారంతో సత్కరించారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా సాహితీ సమితి అధ్యక్షులు డా.జనపాల శంకరయ్య, ప్రధాన కార్యదర్శి వెంగళ లక్ష్మణ్ లు కిరణ్ కుమార్ ను సిరిసిల్లలో సన్మానించారు. సాహితీ సమితి అధ్యక్షులు డా. జానపాల శంకరయ్య మాట్లాడుతూ వంద పైచిలుకు పత్రికలలో చిటికెన రచనలు చేయడం చాలా గొప్ప విషయం అని తెలిపారు. ప్రధాన కార్యదర్శి వెంగళ లక్ష్మణ్ మాట్లాడుతూ వేలాది లలిత గీతాలు రాసిన మహాకవి వడ్డేపల్లి కృష్ణ తొలి పురస్కారం చిటికెన అందుకోవడం మనకు గర్వించదగ్గ విషయమని అన్నారు. ముందు ముందు మరిన్ని పురస్కారాలు డా. చిటికెన కిరణ్ కుమార్ అందుకోవాలని ఆకాంక్షించారు. గాంధీ జయంతి పూర్వ ప్రధాని జై జవాన్ జై కిసాన్ అంటూ సైనికులకు ఊపిరినూదిన లాల్ బహదూర్ శాస్త్రి గారి జయంతి ఘనంగా జరిగింది.కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా గ్రంధాలయ సంస్థ పూర్వ అధ్యక్షులు ఆకునూరి శంకరయ్య, రాజన్న సిరిసిల్ల జిల్లా సాహితి సమితి సహా అధ్యక్షులు కోడం నారాయణ, సంఘ సేవకులు దొంత దేవదాస్, వ్యాపారవేత్త ఏనుగుల ఎల్లయ్య, లక్ష్మీరాజం పాల్గొన్నారు.

## గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ కు యెంపిక అయినా అన్వర్ ఖాన్ అర్మాన్ ఖాన్ ఫర్వాన్ ఖాన్








**కరీంనగర్ :** అక్టోబర్ 5 చెన్నై స్టేడియం లో జగబోయే గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ మరియూ అక్టోబర్ 6 బుద్ధి ధర్మా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ అటెమ్ట్ కు లాండన్ నుండి మరియూ అమెరికా నుండి గ్రాండ్ మాస్టర్స్ గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ నిర్వాహులు వతున్నారు .ఇంటర్నేషనల్ గోజీ రాయ్ కరాటే అకాడమీ కరీంనగర్ జిల్లా కు చందినా అన్వర్ ఖాన్ అర్మాన్ ఖాన్ ఫర్వాన్ ఖాన్ ఎంపికయ్యారు అని ఇంటర్నేషనల్ గౌజిరాయి కరాటే అకాడమీ గ్రాండ్ మాస్టర్ అక్బర్ ఖాన్ ఒక ప్రకటనలో తెల్పారు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ కు గోజి రాయ్ కరాటే అకాడమీ నుండి ఎంపిక అవడం గర్వకారణం అన్నారు . సైనర్ మాస్టర్ చరణ్ ..పి.జయందర్ దల్జీత్ సంజీవన్ సింగ్ .ఫహ్మిదా ఖాతూన్. సమీనా జవేరియా అయ్యోబ్ ఖాన్ . అఫ్ఫానుల్లా అకీల్ తదితరులు అభినందించారు.


## మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి కి ఘన నివాళులు అర్పించిన గంగాడి కృష్ణారెడ్డి





**హుజురాబాద్ :** భారతీయ జనతా పార్టీ హుజురాబాద్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గంగా డి కృష్ణారెడ్డి హాజరై ముందుగా గాంధీ విగ్రహానికి, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యం, అహింస మార్గంలో దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో గాంధీజీ కీలక పాత్ర పోషించారని కొనియాడారు. అనేక దేశాలు నేటికీ ఆయనమార్గాలనుఅనుసరిస్తున్నాయని తెలిపారు. మనం కూడా మహాత్మ గాంధీ ఆశయాలను పాటిస్తూ, వాటిని ముందు తరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని ఉద్ఘాటించారు. హక్కుల సాధనకే శాంతితో పోరాటాన్ని బోధించి ఆచరణలో చూపిన మహాత్మా గాంధీ చిరస్మరణీయులన్నారు. ప్రపంచానికి అహింసా సత్యాగ్రహ సిద్ధాంతాలు అందించిన గాంధీ మార్గం ఎప్పటికీ ఆదర్శప్రాయం అనుసరణీయమ న్నారు. మాజీ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి దేశం అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని తెలిపారు. లాల్ బహుదూర్ శాస్త్రి ప్రధానమంత్రి అయ్యేనాటికి దేశంలో తీవ్రమైన ఆహార సంక్షోభం నెలకొన్న పరిస్థితుల్లో, 1965 ఇండో , పాకిస్తాన్ యుద్ధ కాలంలో దేశాన్ని సమర్థవంతంగా నడిపించారని ఆయన గుర్తు చేశారు. జై జవాన్, జై కిసాన్ నినాదంతో లాల్ బహదూర్ శాస్త్రి దేశాన్ని అద్భుతంగా ముందుకు తీసుకువెళ్లారని కొనియాడారు.భారతీయ జనతా పార్టీ హుజురాబాద్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు.ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్, తూముల శ్రీనివాస్ సీనియర్ నరాల రాజశేఖర్ తిప్పబత్తిని రాజు యాంసాని శశిధర్ బోరగల సారయ్య కొడిమ్యాల పవన్ కొలిపాక వెంకటేష్ క్యాస వెంకటేష్ తుర్పాటి రాజశేఖర్ పర్థం రాము తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లా దేవీపట్నం మండలం ముసిని గుంట ఆర్ అండ్ ఆర్ కోలనీల దినాపరిస్థి......



**అల్లూరి జిల్లా దేవిపట్నం ప్రతినిధి 3** :అల్లూరి జిల్లా దేవీపట్నం మండలం ముసిని గుంట ఆర్ అండ్ ఆర్ కోలనీ ల దీన పరిస్థితి ముసిని గుంట గ్రామంలో, అనుకోని గంగంపాలెం, దండంగి, మూలపాడు, తొయ్యూరు కొలనిలు ఉన్నాయి.ట్రైబల్ యొక్క మెయిన్ రోడ్డు యొక్క పరిస్థితి ఎవరు పట్టించుకోలేని పరిస్థితి. నాన్ ట్రైబల్ కి ఒకలాగా,ట్రైబుల్ కు ఒకలాగా రోడ్లు వేసే పరిస్థితి. ట్రైబల్ అంత ఇబ్బందులు ఉన్నాగాని పట్టించుకోలేని పరిస్థితులు ముసిని గుంట ఆర్ అండ్ ఆర్ కోలని లకు మా యందు దయ ఉంచి రోడ్డు వెయ్యావలసినదిగా అధికారులకు కోరుచున్నాము.

# జీవ వైవిధ్య పరిరక్షణతోనే జంతు సంక్షేమం

**(04 అక్టోబర్ "ప్రపంచ జంతు సంక్షేమ దినోత్సవం" సందర్భంగా)**

పాతరాతి యుగం నుంచి నేటి వరకు కూడా ప్రపంచ మానవాళి ఆహారం, ఔషధాలు, గృహనిర్మాణం, ఇంధనం, వస్త్రాల కోసం వనాలపై లేదా అటవీ వృక్ష జంతుజాలాలపై ఆధారపడి ఉంటున్నాడు. ప్రకృతి సహజ అందాల విందులు ఆరబోస్తున్న అటవీ సంపద పర్యావరణ వ్యవస్థను కాపాడడం జరుగుతున్నప్పటికీ మానవ తప్పిదాలతో జంతువుల సంఖ్య తగ్గడం, జీవ వైవిధ్యానికి విఘాతం కలగడం జరుగుతున్నది. అన్ని రకాల వృక్ష జంతు జాతులతో మనిషి కలిసి స్నేహంగా జీవితాలను గడపని యెడల రాబోయే తరాలు భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. జంతు సంక్షేమ సమతుల్యత దెబ్బతినకుండా వాటిని రక్షించుకుంటూ, జీవవైవిధ్యానికి పట్టం కట్టవలసిన సమయం ఆసన్నమైనది. భూమిపై సహజంగా జీవితాలను గడుపుతున్న అనేక రకాల జీవరాసులను పరిరక్షించుకోని యెడల పలు జాతులు అంతరించే ప్రమాదంతో పాటు మానవ ఉనికి కూడా ప్రశ్నార్థకంగా మారుతుందని అందరం తెలుసుకోవాలి.

**భావితరాల మనుగడకు జీవవైవిధ్యం, పర్యావరణ వ్యవస్థల సమతుల్యత:**

మన పిల్లలకు అపార సంపదలను సంపాదించిపెట్టినప్పటికీ తాగడానికి చుక్క శుద్ధ నీరు, పోల్చడానికి పరిశుద్ధ గాలి లేనపుడు మనిషి వద్ద ఎన్ని ఉన్నా నిరర్ధకమే అవుతాయని తెలుసుకోవాలి.పర్యావరణ వ్యవస్థను కాపాడడం, జీవ వైవిధ్యాలను సంరక్షించడం,సహజ ప్రక్రియలను నియంత్రించడం, మానవ జాతికి కనీస అవసరాలు తీర్చడం, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను చేరడానికి వన్యప్రాణులు అమూల్య సేవలను అందిస్తున్నాయి.మనిషి అడక ముందే తనకు కావలసిన కనీస అవసరాలైన కూడు, గూడ, గుడ్డను ఇస్తున్న జంతువుల పరిరక్షణ అవసరాలను ప్రజల్లో ఏకరువు పెట్టడానికి, హెచ్చరికలు చేయడానికి "సెయింట్ ఫ్రాన్సిస్ ఆఫ్ అస్సిసీ ఫీస్ట్ డే" రోజు ప్రతి ఏట 04 అక్టోబర్ "ప్రపంచ జంతు సంక్షేమ దినోత్సవం లేదా వరల్డ్ ఆనిమల్ వెల్ఫేర్ డే" నిర్వహించడం జరుగుతున్నది. అడవుల్లో దాదాపు 60,000 వృక్ష జాతులు, 80 శాతం ఉభయచర జాతులు, 75 శాతం పక్షి జాతులు ప్రపంచవ్యాప్త 1.6 మిలియన్ల ప్రజలకు నేరుగా నిత్యావసరాలను తీర్చుతున్నాయి.

**2025 ప్రపంచ జంతు సంక్షేమ దినోత్సవం ఇతివృత్తం:**

నేటి జీవజాతుల్లో దాదాపు ఒక్క మిలియన్ వరకు అంతరించే అంచున ఉన్నాయని భయంకర వాస్తవమే నిజమైతే మానవ శాంతియుత జీవనం బుగ్గిపాలు కావడం తప్పనిసరి. భూమిని, భూగ్రహంపై సహజంగా జీవిస్తున్న జీవరాశులను కాపాడకపోవడం మన కనీస కర్తవ్యం అని తెలుపులతో పాటు జీవవైవిధ్య పరిరక్షణకు అవసర నిధులు కూడా సహకరించడం ప్రధాన అంశమని ఐరాస పేర్కొంటున్నది. ప్రపంచ సగం జిడిపీ ప్రకృతి సంపద మీదనే ఆధారపడి ఉంటున్నది. జీవవైవిధ్య పరిరక్షణకు లేదా పునర్నిర్మాణానికి ప్రతి ఏట 143 బిలియన్ల డాలర్ల నిధులను ప్రపంచ దేశాలు అందిస్తున్నాయని, ఈ సత్కార్య నిర్వహణకు 824 బిలియన్ డాలర్లు అవసరం అవుతాయని, కనీసం ఏడాదికి 500 బిలియన్ డాలర్లు అయినా ప్రపంచ దేశాలు వెచ్చించాలని ఐరాస ప్రధాన కార్యదర్శి పేర్కొనడం విశేషం. "ఇంటర్నేషన్ ట్రేడ్ ఇన్ ఎండేంజర్డ్ స్పీసీస్ ఆఫ్ వైల్డ్ ఫానా అండ్ ఫ్లోరా" అనే సంస్థ 50వ వర్షికోత్సవం సందర్భంగా అంతర్జాతీయ స్థాయిలో జంతు సంక్షేమ కార్యాలు పటిష్ట పథకాలతో నడవాలి. ప్రపంచ జంతు సంక్షేమ దినం-2025 ఇతివృత్తంగా "జంతు సంరక్షణతో భూగృహ పరిరక్షణ (సేవ్ ఆనిమల్స్, సేవ్ ది ప్లానెట్)" అనబడే అంశాన్ని తీసుకున్నారు. ప్రపంచ మానవాళి ఆయురారోగ్యాలకు జీవవైవిధ్యంతో పాటు పర్యావరణ వ్యవస్థల సమతుల్యత అవసరం అవుతాయని, వీటి సాధనకు అవసరమైన ఆర్థిక నిధులు అందించారని ప్రపంచ దేశాలను, ముఖ్యంగా అభివృద్ధి చెందిన దేశాలను కోరడం జరుగుతున్నది.

**ప్రపంచ జంతు సంక్షేమ దినం వేదికగా చేయదగిన కార్యక్రమాలు:**

ప్రపంచ జంతు సంక్షేమ దినం వేదికగా ప్రజలకు అవగాహన కల్పించడం, వన్యప్రాణులను కాపాడే సంస్థలు లేదా వ్యక్తులను గుర్తించడం, ఆర్థిక నిధుల సేకరణ, ప్రభుత్వాల చొరవ, ప్రజల సహకారం, ఎన్జీవోల చొరవ లాంటి వి నిర్వహిస్తేనే వన్యప్రాణుల పరిరక్షణ ఆవశ్యతకతను వివరించే కార్యశాలలు, సెమినార్లు, ఆన్‌లైన్ లేదా ఆఫ్-లైన్ అవగాహనలు, నిధుల సేకరణ కార్యక్రమాలు, ప్రపంచ దేశాల సమన్వయ సహకారాలు, విజ్ఞాన వితరణలు లాంటివి నిర్వహించడం మంచిది. పర్యావరణ సమతుల్యతకుగొడుగు పట్టడం,జీవవైవిధ్యానికి ఊపిరులూదడం, సహజ అందాలను ఆస్వాదిస్తూ కాపాడుకోవడం లాంటివి నిరంతరం కొనసాగాలి.జీవవైవిధ్య పరిరక్షణతో ఆహార భద్రత, ఔషధాల లభ్యత,శుద్ధ జలాలు/పీల్చే గాలులు,వాతావరణ సానుకూల మార్పులు సమకూరుతాయి. ఈ విషయాలను నేటి మనిషి పెడచెవిన పెట్టి విధ్వంసానికి పాలుపడితే రేపటి తరం మనుగడ ప్రశ్నార్థకం అవుతుందని, మనం కూర్చున్నా కొమ్మను మనమే నరుక్కోవద్దని గుణపాఠం నేర్చుకోవడంతో పాటు జీవవైవిధ్య దీపం ఉండగానే భూగృహాన్ని లేదా ఇల్లును చక్కదిద్దుకుందాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# అంతరిక్ష రంగంలో తనదైన ముద్ర వేసిన భారతం

**(04 - 10 అక్టోబర్ "ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు" సందర్భంగా)**

ప్రపంచవ్యాప్తంగా 04 నుంచి 10 అక్టోబర్ వరకు "ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు" లేదా "వరల్డ్ స్పేస్ వీక్" వేడుకలను ఘనంగా నిర్వహించుకుంటున్న శుభ సందర్భంగా ప్రపంచ మానవాళి, ముఖ్యంగా విద్యాలయాల్లో చదువుకుంటున్న విద్యార్థినీవిద్యార్థులు, యువతరం రేపటి అంతరిక్ష ఘన చరిత్రకు నేడు గట్టి పునాదులు వేయడానికి యువత పూనుకోవాలి. 04 అక్టోబర్ 1957 రోజున మానవ నిర్మిత తొలి ఉపగ్రహం 'స్పుత్నిక్-1' అంతరిక్ష కక్షలోకి ప్రవేశపెట్ట బడింది. అదే విధంగా 10 అక్టోబర్ 1967 రోజున ఐరాస చొరవతో అంతరిక్ష పరిశోధనలతో శాంతి స్థాపనకు మాత్రమే కృషి చేయాలని తీర్మానం చేయడం జరిగింది. ఈ రెండు చారిత్రాత్మక అంతరిక్ష ఘటనలకు గుర్తుగా 04 నుంచి 10 అక్టోబర్ వరకు ఈ వారోత్సవాలు పాటించడం ఆనవాయితీగా మారింది. ప్రపంచ అంతరిక్ష వారోత్సవాల్లో భాగంగా భారతదేశవ్యాప్తంగాడాక్టర్ సచిన్ బాంబా నేతృత్వంలో విద్యాలయాల్లో యువతకు అంతరిక్ష శాస్త్రం పట్ల అవగాహన కలిపిస్తూ భవిష్యత్తులో వారు అంతరిక్ష రంగాన్ని కెరీర్‌గా తీసుకునే విధంగా ప్రేరణ కల్పించడానికి కృషి జరుగుతున్నది.

**ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు-2025:**

ప్రపంచ అంతరిక్ష వారోత్సవాల వేదికగా మన ఇస్రో సాధించిన ఘనకార్యాలను నేటి యువతకు వివరించడం, భారత అంతరిక్ష టెక్నాలజీలో వస్తున్న పెను ఆధునిక మార్పులను ఎక్కువుగా పెట్టడం, నేటి యువ తరాన్ని అంతరిక్ష రంగం వైపుకు ఆకర్షించడం, అంతరిక్ష రంగంలో వస్తున్న టెక్నాలజీ మార్పులను ఆసక్తికరంగా ప్రయోగ పూర్వకంగా వివరించడం లాంటి కార్యక్రమాలను నిర్వహించడం ఉచితంగా ఉంటుంది. భారతీయ యువతను 'స్టెమ్' కోర్సుల వైపు ఆకర్షించడానికి "స్పేస్ ఆన్ వీల్స్","స్పేస్ ట్యూటర్స్"లను వినియోగించడం, అంతరిక్ష ఆవిష్కరణ గూర్చి విడమర్చి తెలుపడం, జాతీయ అభివృద్ధితో పాటు సమైక్యతను సాధించడం,విద్యాలయాల్లో అంతరిక్ష అంశాల్లో పలు పోటీలను నిర్వహించడం లాంటివి నిర్వహించాలి.

**ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు-2025 ఇతివృత్తం:**

2025 ప్రపంచ అంతరిక్ష వారోత్సవాల ఇతివృత్తంగా "అంతరిక్షంలో ఆవాసం" లేదా "లివింగ్ ఇన్ స్పేస్" అనబడే అంశాన్ని తీసుకొని వివరించడం కొనసాగుతున్నది. సాంప్రదాయ ఖగోళ శాస్త్రంతో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అనుసంధానం చేస్తూ ముందుకు సాగడం ముఖ్యమని కూడా అవగాహన కల్పించడం జరుగుతోంది. అంతరిక్ష శాస్త్రం పట్ల యువత దృష్టిని ఆకర్షిస్తూ, వారిని అంతరిక్ష కోర్సుల వైపు మరల్చడం అనే ప్రధాన ఉద్దేశంతో పలు కార్యక్రమాలను పాఠశాలలు, కళాశాలల్లో నిర్వహించడం నేటి అవసరంగా భావించాలి. ఇస్రో శాస్త్రవేత్తలతో ముఖాముఖి, ప్లానిటోరియం సందర్శనం, శాస్త్రజ్ఞులతో ప్రసంగాలు, అంతరిక్ష అంశాల్లో పోటీలు, శుభాంశ్ శుక్లా లాంటి వ్యోమగాములతో ప్రసంగాలు లాంటివని ఏర్పాటు చేయడం వల్ల మంచి ఆశించిన ఫలితాలు సిద్ధిస్తాయని నమ్మాలి. మన ప్రతిష్టాత్మక ఇస్రో విభాగం మన జాతి గౌరవవేతనం చిహ్నంగా ప్రస్తుతించాలి. భారత అంతరిక్ష పరిశోధనలతో మానవాళికి ఎనలేని ప్రయోజనాలు ఒనగూరుతాయని తెలుసుకోవాలి. కమ్యునికేషన్స్, వాతావరణ మార్పులు, విపత్తుల ముందస్తు అంచనాలు, టెలివిజన్ ప్రసారాలు, వ్యవసాయరంగ ప్రయోజనాలు, విపత్తు నివారణ చర్యలకు ఉపక్రమించడం, దేశ ఆర్థికాభివృద్ధి, జీవన ప్రమాణాలు పెరగడం, స్మార్ట్‌ఫోన్,/ఆన్‌లైన్ లాంటి అనువర్తనాలను కలిగిస్తున్న ఇస్రో సేవలకు కృతజ్ఞతలు తెలియజేద్దాం, అంతరిక్ష శాస్త్రవేత్తలకు సలాం కొడదాం.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

## విజయదశమి రోజున శ్రీ వేంక టేశ్వర కాలనీలో ఆర్ఎస్ఎస్ కొత్త శాఖ ప్రారంభం....










**ఆర్ఎస్ఎస్ పవర్ హౌస్ లాంటిది... తిమ్మాపూర్ ఖండ కార్యవాహ ఆవుల కుమార్ జి....**

**కరీంనగర్ :**రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా తిమ్మాపూర్ మండలం శ్రీ వెంకటేశ్వర కాలనీ బస్తీ (అలుగు నూర్) లో విజయదశమి ఉత్సవాన్ని నిర్వహించారు. అలాగే ప్రప్రదమంగా శాఖ కార్యకలాపాలను శ్రీ వెంకటేశ్వర కాలనీలోని జెండా గద్దె వద్ద ఘనంగా ప్రారంభించారు. ముఖ్యంగా కాలనీ లోని చిన్నారులను భాగస్వామ్యం చేస్తూ శాఖను మొద లుపెట్టారు. ఇట్టి శాఖ ప్రారంభోత్సవ కార్యక్రమానికి తిమ్మా పూర్ ఖండ కార్యవాహ ఆవుల కుమార్ జి ముఖ్యఅతిథిగా హాజ రయ్యారు. ఈ సందర్భంగా ఆవుల కుమార్ జి చిన్నారులకు సరదాగా ఆట, పాటలను నిర్వహించి , ఆర్ఎస్ఎస్ గురించి తెలియజేశారు.శ్రీ వెంకటేశ్వర కాలనీలో విజయదశమి రోజున నూతన శాఖ ప్రారంభం కావడం సంతోషకరంగా ఉందని ఆవుల కుమార్ అన్నారు . శాఖకు హాజరైన స్వయం సేవకులను ఉద్దేశించి ఆవుల కుమార్ మాట్లాడారు.రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ భారతదేశాన్ని తమ మాతృభూమిగా భావించే ప్రజల ప్రయోజనాలను రక్షించడమే ఆశయంగా డాక్టర్ కేశవ్ రావు బలి రామ్ పంత్ హెడ్గేవార్ (డాక్టర్ జి) ఆర్ఎస్ఎస్ సంస్థను మహారాష్ట్రలోని నాగపూర్ లో 1925 న విజయదశమి రోజున ప్రారంభించారని తెలిపారు.పదిమంది చిన్నపిల్లలతో మొద౼లుపెట్టిన ఆర్ఎస్ఎస్ నేడు కోట్లాదిమంది స్వయం సేవకులను కలిగి , దేశ,సమాజ సేవలో అత్యంత ప్రభావిత సంస్థగా మారిందన్నారు. ఈ విజయదశమి కి ఆర్ఎస్ఎస్ 100 ఏళ్లు పూర్తి చేసుకుంటున్నా శుభ సందర్భంలో శతజయంతి ఉత్సవా లను దేశవ్యాప్తంగా నిర్వహిస్తుందని తెలిపారు. ఎటువంటి సభ్యత్వ నమోదు, ఐడెంటిటీ కార్డులు వంటివి లేకుండా ఆర్ఎస్ఎస్ వందేళ్లు దిగ్విజయంగా పూర్తిచేసుకుని ప్రపంచం లోనే అతిపెద్ద స్వచ్ఛంద సంస్థగా (ఎన్జీవో) ఖ్యాతిగాంచిన జాతీయవాద సంస్థ గా నిలిచిందన్నారు. . ఆర్ఎస్ఎస్ ఆలోచన విధానాన్ని వ్యాప్తి చేయడానికి ఎన్నో అనుబంధ సంస్థలకు దారి చూపిందన్నారు.ఒకనాడు మహారాష్ట్రకే పరిమితమైన ఆర్ఎస్ఎస్ నేడు దేశంలోని అన్ని రాష్ట్రాలు, జిల్లాలు, మండలాలు, గ్రామాలకు విస్తరించిందనీ చెప్పారు. ముఖ్యంగా ఆర్ఎస్ఎస్ కు సర్ సంఘ చాలకులుగా పనిచేసిన ఎంతోమంది పెద్దలు ఆర్ఎస్ఎస్ ను ఒక మహా వృక్షం మాదిరిగా యావత్ భారతదేశం అంతటా విస్తరించడానికి తమ జీవితాలను ధార పోశారని తెలిపారు. రాష్ట్రీయ స్వయసే సంఘ్ శాఖలలో మొదటగా ధ్వజారోహణము, సూర్య నమస్కారములు, యోగ, , ఆటలు, కర్ర సాము, సుభాషితాలు, అమృత వచనాలు , సూచనలు, భారతీయ చరిత్ర ,సంస్కృతి, సాంప్రదాయాలను తెలియజేసే ప్రసంగాలు, ఒకరితో ఒకరు సత్సంబంధాలు పెంచుకోవడం వంటి కార్యక్రమాలు నిత్యం జరుగుతుంటాయి. చివరగా ప్రార్థన వంటి విషయాలు నిత్యం జరుగుతుంటాయని ఆయన వివరించారు.ఆర్ఎస్ఎస్ పుట్టిందే మాతృభూమి సేవ కోసమని,హైందవాన్ని ఒక మతంగా కాక ఒక జీవన విధానంగా,భారత ప్రజలను భరతమాత రూపంగా భావించి, భారతదేశాన్ని తమ మాతృభూమిగా భావించే ప్రజల కోసం,దేశ సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించడం కోసం,సమాజసేవ కోసం ఆర్ఎస్ఎస్ పనిచేస్తున్న స్వయం సేవకులు సంఘ్ పరివార్ నిర్మాణం చేపట్టారని తెలియజేశారు. సమాజంలోని రైతులు ,విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, కార్మికులు, న్యాయవాదులు, డాక్టర్లు, వెనుకబడిన వర్గాలకు ప్రాతినిధ్యం వహించే విధంగా ఎన్నో అనుబంధ సంస్థలను స్వయం సేవకులు ప్రారంభించారన్నారు. ఆర్ఎస్ఎస్ నిస్వార్థ సేవ లక్ష్యంతో ముందుకు కొనసాగుతుందన్నారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలు పంచ పరివర్తన్ లక్ష్యం దిశగా కొనసాగుతున్నాయన్నారు. ఇందులో ముఖ్యంగా ఐదు అంశాలను స్వయం సేవకులు ప్రతి ఇంటికి వెళ్లి తెలియజేసే విధంగా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ముఖ్యంగా ఆర్ఎస్ఎస్ ను ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలన్నారు. ఆర్ఎస్ఎస్ ఒక పవర్ హౌస్ లాంటిదని , ఒక పవర్ హౌస్ నుండి కరెంటు దేశంలోని అన్ని అవసరాలకు ఎలా ఉపయోగపడుతుందో ... ఆర్ఎస్ఎస్ కూడా అదేవిధంగా దేశం కోసం ఉపయోగపడే పని చేస్తుందన్నారు. ముఖ్యంగా వ్యక్తి సరైన వాడైతే సమాజం కూడా సరైన దిశలో ప్రయాణిస్తుందని తెలిపారు. ప్రధానంగా సంఘం నిర్వహించే శాఖ పద్ధతి ద్వారా వ్యక్తి నిర్మాణాన్ని చేస్తుందనీ, గంటసేపు శాఖలో జరిగే వివిధ కార్యక్రమాల తో వ్యక్తి వికాసం కోసం కృషి చేస్తుందన్నారు. . హిందూ సమాజాన్ని సంఘటితం చేయడం, దేశాన్ని ప్రపంచంలోనే గురువు స్థానంలో ఉంచాలనే సంకల్పంతో ఆర్ఎస్ఎస్ నిరంతరం పనిచేస్తుందని ఆయన తెలిపారు.శ్రీ వెంకటేశ్వర కాలనీ ( అలుగునూరు) శాఖ కొత్త శాఖ ప్రారంభంలో తరుణ20మంది, బాల13మంది, శిశు 2,మహిళ15 లతో పాటు తిమ్మాపూర్ మండల ఉప ప్రముక్ కన్నం సాయి కృష్ణ , స్వయం సేవకులు పాల్గొన్నారు.

# విండీస్‌తో టెస్టులో కేఎల్ రాహుల్ సెంచరీ




కేఎల్ రాహుల్ సెంచరీ స్కోర్ చేశాడు. విండీస్‌తో జరుగుతున్న తొలి టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో శతకం బాదాడు. అతని ఇన్నింగ్స్‌లో 12 ఫోర్లు ఉన్నాయి. తాజా సమాచారం ప్రకారం ఇండియా ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 67 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి 218 రన్స్ చేసింది. విండీస్‌తో టెస్టులో కేఎల్ రాహుల్ సెంచరీ అహ్మదాబాద్ : వెస్టిండీస్‌తో జరుగుతున్న తొలి టెస్టులో.. ఇండియన్ ఓపెనర్ కేఎల్ రాహుల్ సెంచరీ నమోదు చేశాడు. టెస్టుల్లో అతనికి ఇది 11వ సెంచరీ కాగా, భారత గడ్డపై అతను రెండో టెస్టు సెంచరీ కావడం విశేషం. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరుగుతున్న టెస్టు మ్యాచ్‌లో ఇండియా రెండో రోజు తాజా సమాచారం ప్రకారం 67 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి 218 రన్స్ చేసింది. కేఎల్ రాహుల్ 190 బంతుల్లో సెంచరీ పూర్తి చేశాడు. ఆ సెంచరీలో 12 బౌండరీలు ఉన్నాయి. భారత కెప్టెన్ శుభమన్ గిల్ హాఫ్ సెంచరీ చేసి ఔటయ్యాడు. చాన్నాళ్ల తర్వాత సెంచరీ చేశాడు రాహుల్. దాదాపు 3211 రోజుల విరామం తర్వాత స్వదేశీ గడ్డపై భారీ ఇన్నింగ్స్ ఆడాడు. చెన్నైలో ఇంగ్లండ్‌తో 2016, డిసెంబర్‌లో జరిగిన టెస్టులో చివరి సారి రాహుల్ సెంచరీ స్కోర్ చేశాడు. రాహుల్ సెంచరీతో భారత్ తొలి టెస్టులో పట్టు సాధించే దిశగా వెళ్తోంది. క్రీజ్‌లో జురెల్ ఉన్నాడు. గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో గురువారం ప్రారంభమైన టీమిండియా-వెస్టిండీస్ మొదటి టెస్టులో తొలి రోజు ఆట ముగిసింది. ఇవాళ్టి ఆటలో టీమిండియా పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. బౌలింగ్, బ్యాటింగ్ రెండు విభాగాల్లోనూ రాణించి మ్యాచ్‌పై పటిష్టమైన పట్టు సాధించింది. భారత పేసర్ల దాటికి విండీస్ బ్యాటింగ్ లైనప్ పేకమేడలా కుప్పకూలింది. ఆ తర్వాత కేఎల్ రాహుల్ అర్ధశతకంతో ఆకట్టుకున్నాడు. వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 162 పరుగులకే ఆలౌట్ కాగా.. తొలి ఇన్నింగ్స్ ఆరంభించిన టీమిండియా ఆటముగిసే సమయానికి 2 వికెట్ల నష్టానికి 121 పరుగులతో ఉందిముందుగా టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న వెస్టిండీస్‌కు ఆదిలోనే గట్టి ఎదురుదెబ్బ తగిలింది. భారత పేస్ ద్వయం మహమ్మద్ సిరాజ్ (4/40), జస్ప్రీత్ బుమ్రా (3/42) నిప్పులు చెరిగే బంతులతో విండీస్ బ్యాటర్లను తీవ్రంగా ఇబ్బందిపెట్టారు. వారి ధాటికి క్రీజులో నిలదొక్కుకోవడానికి ఏ ఒక్క బ్యాటర్ కూడా ఎక్కువసేపు ప్రయత్నించలేదు. స్పిన్నర్లు కుల్దీప్ యాదవ్ రెండు, వాషింగ్టన్ సుందర్ ఒక వికెట్ తీయడంతో వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 44.1 ఓవర్లలో 162 పరుగులకే ఆలౌట్ అయ్యింది. విండీస్ జట్టులో జస్టిన్ గ్రీవ్స్ చేసిన 32 పరుగులే అత్యధిక స్కోరు.

# 14 ఏళ్ల కిందటి జ్ఞాపకాలు ఇంకా గుర్తున్నాయ్



దిగ్గజ ఫుట్‌బాల్ క్రీడాకారుడు లియోనెల్ మెస్సీ దాదాపు 14 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత మళ్లీ భారత గడ్డపై అడుగుపెట్టబోతున్నారు. భారత పర్యటన ఖరారైనట్లు నిర్వాహకులు ప్రకటించడంతో దేశంలోని ఫుట్‌బాల్ అభిమానుల్లో ఉత్సాహం నెలకొంది. ఈ పర్యటనలో భాగంగా మెస్సీ దేశంలోని పలు నగరాలను సందర్శించనున్నారు. అర్జెంటీనా ఫుట్‌బాల్ స్టార్ లియోనెల్ మెస్సీ 'గోట్ టూర్ ఆఫ్ ఇండియా 2025' పేరుతో భారత్‌లో పర్యటించనున్నారు. డిసెంబర్ 13 నుంచి 15 వరకు మూడురోజుల పాటు జరగనున్న ఈ టూర్‌లో భాగంగా మెస్సీ మొదట కోల్‌కతా, ముంబై, ఢిల్లీ నగరాలను సందర్శించనున్నారు. త్వరలోనే నాలుగో నగరం పేరును కూడా వెల్లడిస్తామని ఈవెంట్ మేనేజర్ తెలిపారు. 2011లో అర్జెంటీనా జాతీయ జట్టుతో కలిసి కోల్‌కతాలో వెనిజులాపై ఒక ఫ్రెండ్లీ మ్యాచ్ ఆడిన తర్వాత మెస్సీ భారత్‌కు రావడం ఇదే మొదటిసారి. తన భారత పర్యటనపై మెస్సీ స్పందిస్తూ.. తన పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. భారత్ చాలా ప్రత్యేకమైన దేశమని, 14 ఏళ్ల క్రితం ఇక్కడికి వచ్చినప్పటి మధుర జ్ఞాపకాలు తనకింకా గుర్తున్నాయని అన్నారు. అప్పటి అభిమానుల స్పందన అద్భుతమని చెప్పారు. ఇప్పుడు కొత్త తరం అభిమానులను కలుసుకోవడానికి, ఫుట్‌బాల్‌పై తనకున్న ఇష్టాన్ని వారితో పంచుకోవడానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని మెస్సీ పేర్కొన్నారు. మెస్సీ పర్యటనలో భాగంగా కోల్‌కతాలోని సాల్ట్ లేక్ స్టేడియం, ముంబైలోని వాంఖడే స్టేడియం, ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలలో ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ముఖ్యంగా కోల్‌కతాలో మెస్సీ విగ్రహాన్ని ఆవిష్కరించడంతో పాటు, ఓ కొత్త స్వచ్ఛంద సంస్థ కార్యక్రమాన్ని కూడా ప్రారంభించనున్నారు. అంతేకాకుండా పశ్చిమ బెంగాల్, మహారాష్ట్ర, ఢిల్లీ రాష్ట్రాల ముఖ్య నేతలతో పాటు, స్థానిక క్రీడా, సినీ ప్రముఖులతో కూడా మెస్సీ మెస్సీ పేర్కొన్నారు. మెస్సీ పర్యటనలో భాగంగా సమావేశం కానున్నారు. అయితే ఈ పర్యటనకు ముందే నవంబర్‌లో అర్జెంటీనా ప్రపంచకప్ విజేత జట్టుతో కలిసి మెస్సీ కొచ్చిలో ఓ మ్యాచ్ ఆడనుండటం విశేషం. ఫిఫా అంతర్జాతీయ విండోలో భాగంగా అర్జెంటీనా జట్టు ఈ మ్యాచ్ ఆడనుంది.

# పాక్ క్రికెట్‌లో సంక్షోభం





ఆసియా కప్‌లో భారత జట్టు చేతిలో వరుసగా మూడు సార్లు ఓడిపోవడం పాకిస్థాన్ క్రికెట్‌లో సంక్షోభానికి కారణమవుతోంది. ముఖ్యంగా పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఛైర్మన్ మోహ్సిన్ నఖ్వీ )పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పాక్ క్రికెట్ అభిమానుల తో పాటు ఆ దేశ మాజీ ఆటగాళు కూడా నఖ్వీ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నఖ్వీ రాజీనామా చేయాలని పాకిస్థాన్ మాజీ క్రికెటర్ షాహిద్ అఫ్రిది డిమాండ్ చేశాడు ఒకవైపు క్రికెట్ బోర్డు చీఫ్‌గా, మరోవైపు పాకిస్తాన్ హోంమంత్రిగా రెండు కీలక పదవులను నఖ్వీ నిర్వహించడం సరికాదని, క్రికెట్‌కు పూర్తి స్థాయి శ్రద్ధ అవసరమని అఫ్రిది పేర్కొన్నాడు. ఆసియా కప్‌లో పాక్ జట్టు ఘోర పరాజయం, ట్రోఫీ చుట్టూ జరిగిన వివాదాల నేపథ్యంలో అఫ్రిది ఈ వ్యాఖ్యలు చేశాడు. గతంలో కూడా నఖ్వీకి అఫ్రీది ఇలాంటి సలహానే ఇచ్చాడు. నఖ్వీ నిర్వహిస్తున్న రెండూ పదవులు చాలా ముఖ్యమైనవని, ఈ రెండింటికీ చాలా శ్రద్ధం, సమయం అవసరమని చెప్పాడు 'నఖ్వీ ప్రస్తుతం రెండు ముఖ్యమైన పదవుల్లో ఉన్నారు . హోం మంత్రిత్వ శాఖ, క్రికెట్ బోర్డ్.. రెండూ వేర్వేరు ప్రపంచాలు. ఈ రెండింటినీ ఒకరు హ్యాండిల్ చేయడం కుదరదు. పాక్ క్రికెట్ కోసం చాలా సమయం వెచ్చించాలి. సలహాదారులపై ఆధారపడితే పని జరగదు. తనకు క్రికెట్ గురించి తెలియదని నఖ్వీనే పలుసార్లు చెప్పారు. సమర్థుడైన వ్యక్తికి పీసీబీ ఛీఫ్ పదవి అప్పగించాలి' అని అఫ్రీది డిమాండ్ చేశాడు.

# నెలవారీ ఆదాయం లేకపోయినా క్రెడిట్ కార్డు పొందొచ్చు




బ్యాంకులు క్రెడిట్ కార్డు ఇచ్చేముందు వారికేదైనా ఆదాయం ఉందా లేదా అన్నది చెక్ చేసుకుంటాయి. ఏదైనా ఆదాయం ఉండి, క్రెడిట్ స్కోర్ కూడా మంచిగా ఉంటే వారికి వెంటనే క్రెడిట్ కార్డు లభిస్తుంది. ఒకవేళ ఎలాంటి ఆదాయం లేకపోతే అలాంటివాళ్ల అప్లికేషన్ రిజెక్ట్ అవుతుంటుంది. అయితే క్రెడిట్ కార్డు పొందేందుకు కొన్ని వేరే మార్గాలు కూడా ఉన్నాయి. అవేంటంటే..ఫిక్స్‌డ్ డిపాజిట్‌బ్యాంక్ లో ఫిక్స్‌డ్ డిపాజిట్స్ ఉన్నవాళ్లు ఈజీగా క్రెడిట్ కార్డు పొందొచ్చు. వాళ్ల ఫిక్స్ డ్ డిపాజిట్ మొత్తాన్ని సెక్యూరిటీగా పెట్టి ఆ డిపాజిట్ మొత్తంలో 90 శాతం వరకూ క్రెడిట్ కార్డు లిమిట్ గా పొందొచ్చు. బ్యాంక్ బ్యాలెన్స్ ను బట్టి. నెలవారీ ఆదాయం లేకపోయినా.. మీ బ్యాంక్ అకౌంట్ యాక్టివ్ గా ఉంటూ.. డబ్బు వేస్తూ తీస్తూ ఉంటే.. లేదా రోజువారీ ట్రాన్సాక్షన్స్ జరుగుతూ ఉంటే .. బ్యాంకులు మీకు క్రెడిట్ కార్డు ఇస్తాయి. అయితే బ్యాంకు బ్యాలెన్స్ జీరో కాకుండా ఎప్పుడూ పెద్ద మొత్తంలో మెయింటెయిన్ చేస్తూ ఉంటే అప్పుడు మాత్రమే కార్డు ఇష్యూ అయ్యే అవకాశం ఉంది. ఫ్యామిలీ యాడ్ ఆన్స్ ఫ్యామిలీ మెంబర్ క్రెడిట్ కార్డుకి యాడ్ యాన్ రూపంలో మీరు క్రెడిట్ కార్డు తీసుకోవచ్చు. ఇది మీ పేరు, అడ్రెస్ తో వస్తుంది. దీనికి ష్యూరిటీ మీ ఫ్యామిలీ మెంబర్ అన్నమాట. అలాగే ఇకపోతే తక్కువ క్రెడిట్ లిమిట్ తో స్టూడెంట్స్ కు కూడా క్రెడిట్ కార్డులు ఇస్తుంటాయి కొన్ని బ్యాంకులు. నమ్మకాన్ని బట్టి. మీకు నెలవారీ ఆదాయం లేకపోయినా గతంలో లోన్స్ తీసుకుని తిరిగి చెల్లించిన రికార్డు ఉంటే దాన్ని పరిగణలోకి తీసుకుని బ్యాంకులు మీకు క్రెడిట్ కార్డు ఇష్యూ చేయొచ్చు. క్రెడిట్ కార్డుల విషయంలో నిర్ణయం అనేది పూర్తిగా బ్యాంకు అధికారుల చేతుల్లోనే ఉంటుంది. మీకు ఎలాంటి ఉద్యోగం లేకపోయినా మీకంటూ కొంత ఆస్తి ఉంటే సదరు బ్యాంక్ మేనేజర్ మీపై ఉన్న నమ్మకంతో మీకు క్రెడిట్ కార్డు జారీ చేయొచ్చు.

# యూపీఐ లావాదేవీలు ఉచితమే




యూపీఐ లావాదేవీలపై ఏ రకమైన చార్జీలనూ వేసే యోచన లేదని బుధవారం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) గవర్నర్ సంజయ్ మల్హోత్రా స్పష్టం చేశారు. ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన సమీక్ష అనంతరం ఇక్కడ విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగానే ఓ ప్రశ్నకు పైవిధంగా బదులిచ్చారు. యూపీఐ లావాదేవీలు విస్తృతంగా జరుగుతున్న నేపథ్యంలో చార్జీలు పడబోతున్నాయన్న వార్తలు వస్తున్నాయి. ఈ క్రమంలోనే మల్హోత్రా వాటిని ఖండించారు. తమ ముందుకు ఆ తరహా ప్రతిపాదనేదీ రాలేదన్నారు. ఇక ఈఎంఐల ద్వారా మొబైల్స్ కొన్నవారు ఆ కిస్తీలను సక్రమంగా చెల్లించకపోతే లోన్ ఇచ్చిన బ్యాంకులు, ఇతర రుణదాతలు సదరు ఫోన్లు పనిచేయకుండా రిమోట్ ద్వారా లాక్ చేసే ప్రతిపాదన పరిశీలనలో ఉన్నట్టు గవర్నర్ చెప్పారు. రెపోరేటు 5.5 శాతం వద్దే. ఊహించినట్టుగానే ఈసారి ద్రవ్యసమీక్ష లోనూ కీలక వడ్డీరేట్ల జోలికి ఆర్బీఐ వెళ్లలేదు. దీంతో రెపోరేటు 5.5 శాతం వద్దే యథాతథంగా ఉన్నది. ఈ ఏడాది మొదలు ఇప్పటిదాకా జరిగిన ద్రవ్యసమీక్షల్లో పోయినసారి (ఆగస్టు) మినహా మిగతా మూడు (ఫిబ్రవరి, ఏప్రిల్, జూన్) ద్రవ్యసమీక్షల్లో రెపోరేటును ఆర్బీఐ 100 బేసిస్ పాయింట్లు తగ్గించిన సంగతి విదితమే. కాగా, ఆరుగురు సభ్యుల మానిటరీ పాలసీ కమిటీ (ఎంపీసీ)లో అంతా వడ్డీరేట్లను ఎక్కడివక్కడే ఉంచాలని నిర్ణయించారు. దీంతో పండుగ వేళ ఈఏంఐలు దిగొస్తాయన్న రుణగ్రహీతల ఆశలు ఆవిరైపోయాయి. బీఎస్‌బీడీ ఖాతాదారులకు జోష్ బేసిక్ సేవింగ్స్ బ్యాంక్ డిపాజిట్ (బీఎస్‌బీడీ) ఖాతాదారులు ఇక ఉచితంగానే డిజిటల్ బ్యాంకింగ్ (మొబైల్/ఇంటర్నెట్ బ్యాంకింగ్) సేవలను వినియోగించుకోవచ్చు. ఈ మేరకు ఆర్బీఐ బీఎస్‌బీడీ ఖాతాలకు అందించే సేవలను తాజాగా విస్తరించింది. ఖాతాదారులు అత్యవసర బ్యాంకింగ్ సేవలు మాత్రమే అందుకునేలా బీఎస్‌బీడీ ఖాతాలను అందుబాటులోకి తెచ్చిన విషయం తెలిసిందే. ఇందులోభాగంగా బ్యాంక్ శాఖల్లో నగదు డిపాజిట్లతోపాటు, ఏటీఎం/సీడీఎంలను ఉచితం గానే వాడుకోవచ్చు. ఏటీఎంల్లో నగదు ఉపసంహరణలు సహా నెలకు కనీసం నాలుగుసార్లు ఫ్రీ విత్‌డ్రాయల్స్ సౌకర్యం ఈ ఖాతాదారులకు ఉంటుంది. ఇప్పుడు డిజిటల్ బ్యాంకింగ్ సేవలనూ ఉచితంగా పొందే అవకాశాన్ని ఆర్బీఐ ఇచ్చింది. 'బీఎస్‌బీడీ ఖాతాదారులకు అందే ప్రయోజనాలను మినిమం బ్యాలెన్స్ చార్జీలు లేకుండా డిజిటల్ బ్యాంకింగ్ సేవలకూ వర్తింపజేయాలన్న ప్రతిపాదనను అమల్లోకి తెస్తున్నాం' అని ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా తెలిపారు. అప్పుడే వడ్డీరేట్లను తగ్గిస్తాం ద్రవ్యోల్బణం తగ్గుముఖం పడితే వడ్డీరేట్లను తగ్గించేందుకు వీలుంటుందని ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా అన్నారు. నిజానికి ఈ ఏడాది 1 శాతం వడ్డీరేట్లను తగ్గించామని, అయినప్పటికీ రుణగ్రహీతలకు ఆ మేర ప్రయోజనం ఇంకా చేరలేదంటూ బ్యాంకర్ల తీరుపై ఒకింత అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఇక అమెరికా టారిఫ్‌ల ప్రభావం దేశ ఆర్థిక వ్యవస్థ, ఇతర కీలక రంగాలపై ఏ స్థాయిలో ఉంటుందన్నదానిపై స్పష్టత రావట్లేదన్న ఆయన.. భారతీయ ఎగుమతులను ట్రంప్ సుంకాలు తప్పక ప్రభావితం చేస్తాయన్న అభిప్రాయాన్నే కనబర్చడం గమనార్హం. అయితే ఆర్థిక వ్యవస్థ డీలాపడితే దాన్ని అధిగమించేందుకు రాబోయే రోజుల్లో తప్పక వడ్డీరేట్ల కోతలుంటాయన్న సంకేతాలనిచ్చారు. అలాగే సాధారణానికి మించి కురుస్తున్న వర్షాలు, జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణ.. దేశ వృద్ధిరేటు పెరుగుదలకు, ద్రవ్యోల్బణం తగ్గుదలకు దోహదం చేసే అంశాలని పేర్కొన్నారు. డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ పతనాన్ని నిశితంగా గమనిస్తూనే ఉన్నామని, అవసరమైనప్పుడు తగిన చర్యలు తీసుకుంటామన్నారు.


# కేవలం రూ.25 పెట్టుబడితో 20 లక్షలు మీ సొంతం! నుంచి సూపర్ స్కీమ్.




జీవన్ ఉమాంగ్ పాలసీ ఒక పూర్తి జీవిత బీమా పథకం, ఇది పొదుపు, ఆదాయం, రక్షణను అందిస్తుంది. ప్రీమియం చెల్లింపు తర్వాత, 100 సంవత్సరాల వరకు ప్రతి సంవత్సరం గ్యారెంటీడ్ ఆదాయం లభిస్తుంది. ఇది రిస్క్ లేకుండా స్థిరమైన జీవితకాల ఆదాయాన్ని కోరుకునే వారికి, భవిష్యత్ ఆర్థిక భద్రత కోసం చిన్న మొత్తాలను పెట్టుబడి పెట్టాలనుకునే వారికి అద్భుతమైన ఎంపిక. లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తో ఎటువంటి రిస్క్ లేకుండా జీవిత రక్షణ, స్థిరమైన ఆదాయాన్ని పొందవచ్చు. వివిధ పాలసీలు, ప్రణాళికలతో అన్ని వర్గాల ప్రజలకు ఎల్ఐసీ ఈ అవకాశాన్ని అందిస్తుంది. మీరు రోజువారీ లేదా నెలవారీగా చిన్న మొత్తాన్ని పెట్టుబడి పెట్టాలనుకుంటే, జీవన్ ఉమాంగ్ పాలసీ బెస్ట్ అని చెప్పొచ్చు. ఇది ఒక నిర్దిష్ట కాలం తర్వాత ప్రతి సంవత్సరం మీకు డబ్బును అందించే పొదుపు పథకం. లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎటువంటి రిస్క్ లేకుండా జీవిత రక్షణ, స్థిరమైన ఆదాయాన్ని పొందవచ్చు. వివిధ పాలసీలు, ప్రణాళికలతో అన్ని వర్గాల ప్రజలకు ఎల్ఐసీ ఈ అవకాశాన్ని అందిస్తుంది. మీరు రోజువారీ లేదా నెలవారీగా చిన్న మొత్తాన్ని పెట్టుబడి పెట్టాలనుకుంటే, జీవన్ ఉమాంగ్ పాలసీ బెస్ట్ అని చెప్పొచ్చు. ఇది ఒక నిర్దిష్ట కాలం తర్వాత ప్రతి సంవత్సరం మీకు డబ్బును అందించే పొదుపు పథకం. జీవన్ ఉమాంగ్ సేవింగ్స్ అంటే ఏమిటి? ఇది పొదుపు, ఆదాయం, రక్షణతో కూడిన పూర్తి జీవిత బీమా పథకం. దీనిలో మీరు మీ ఎంపిక ప్రకారం 15 నుండి 30 సంవత్సరాల వరకు ప్రీమియంలు చెల్లించవచ్చు. మీరు 100 సంవత్సరాల వయస్సు వచ్చే వరకు ప్రతి సంవత్సరం మీకు డబ్బు చెల్లిస్తుంది. మీకు ఊహించనిది ఏదైనా జరిగితే, పాలసీ మొత్తాన్ని మీ కుటుంబానికి అందజేస్తుంది. లాభాల ఆధారంగా మీకు బోనస్ కూడా లభిస్తుంది. జీవన్ ఉమాంగ్ సేవింగ్స్ అంటే ఏమిటి? ఇది పొదుపు, ఆదాయం, రక్షణతో కూడిన పూర్తి జీవిత బీమా పథకం. దీనిలో మీరు మీ ఎంపిక ప్రకారం 15 నుండి 30 సంవత్సరాల వరకు ప్రీమియంలు చెల్లించవచ్చు. మీరు 100 సంవత్సరాల వయస్సు వచ్చే వరకు ప్రతి సంవత్సరం మీకు డబ్బు చెల్లిస్తుంది. మీకు ఊహించనిది ఏదైనా జరిగితే, పాలసీ మొత్తాన్ని మీ కుటుంబానికి అందజేస్తుంది. లాభాల ఆధారంగా మీకు బోనస్ కూడా లభిస్తుంది. ప్రీమియంలు చెల్లించిన తర్వాత, మీకు వార్షిక హామీ చెల్లింపులు అందుతాయి. ఇది మీ ప్రాథమిక హామీమొత్తంలో 8 శాతం. 100 సంవత్సరాల వయస్సులో లేదా మీరు మరణించిన సమయంలో నెలవారీ చెల్లింపుల ద్వారా డబ్బును సురక్షితంగా ఆదా చేసుకోవాలనుకునే వారికి ఇది సరైన పథకం. అంటే మీరు రోజుకు రూ.25 లేదా రూ.100 చెల్లించవచ్చు. ప్రీమియంలు చెల్లించిన తర్వాత, మీకు వార్షిక హామీ చెల్లింపులు అందుతాయి. ఇది మీ ప్రాథమిక హామీ మొత్తంలో 8 శాతం. 100 సంవత్సరాల వయస్సులో లేదా మీరు మరణించిన సమయంలో నెలవారీ చెల్లింపుల ద్వారా డబ్బును సురక్షితంగా ఆదా చేసుకోవాలనుకునే వారికి ఇది సరైన పథకం. అంటే మీరు రోజుకు రూ.25 లేదా రూ.100 చెల్లించవచ్చు. మీరు ఎంతకాలం ప్రీమియంలు చెల్లించాలనుకుంటున్నారో దాన్ని బట్టి.. 30 రోజుల నుండి 55 సంవత్సరాల వరకు. ఇది రూ.2 లక్షల నుండి ప్రారంభమవుతుంది. గరిష్ట పరిమితి లేదు. ప్రీమియం చెల్లింపు వ్యవధి 15, 20, 25, లేదా 30 సంవత్సరాలు. మొత్తం పాలసీ వ్యవధి: 100 సంవత్సరాల వరకు

# పట్టాలెక్కబోతున్న బాలయ్య - గోపీచంద్ మలినేని సినిమా

నందమూరి నట సింహం, గాడ్ ఆఫ్ మాసెస్ బాలకృష్ణ కొత్త సినిమా ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారైంది. నందమూరి బాలకృష్ణ, మలినేని గోపీచంద్ కాంబినేషన్ లో వచ్చిన 'వీర సింహారెడ్డి' చిత్రం 2023 సంక్రాంతి కానుకగా వచ్చి ఘన విజయం సాధించింది. దాంతో మలినేనితో మరో సినిమా చేస్తానని మాట ఇచ్చారు. అది ఇప్పుడు కార్యరూపం దాల్చింది. బాలకృష్ణ, మలినేని గోపీచంద్ తో 'వీర సింహారెడ్డి' చిత్రాన్ని నిర్మించిన మైత్రీ మూవీ మేకర్స్ సంస్థలోనే ఈ సినిమా కూడా ఉంటుందని అప్పట్లో వినిపించింది. అయితే ఇప్పుడీ సినిమాను రామ్ చరణ్ తో 'పెద్ది' సినిమా నిర్మిస్తున్న వెంకట్ సతీశ్ కిలారు నిర్మిస్తున్నారు.దసరా సందర్భంగా నందమూరి బాలకృష్ణ నటించిన 'అఖండ -2) సినిమా విడుదల తేదీని నిర్మాతలు ప్రకటించారు. బాలకృష్ణ చెప్పినట్టుగానే ఈ సినిమా డిసెంబర్ 5న పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది. అక్టోబర్ 2నే బాలకృష్ణ, మలినేని గోపీచంద్ మూవీ కూడా ప్రారంభం అవుతుందనే వార్తలు వచ్చాయి. అయితే... ఈ సినిమా షూటింగ్ ను అక్టోబర్ 24న ప్రారంబి ,స్తున్నట్టు మేకర్స్ ప్రకటించారు. ఇది నందమూ రి బాలకృష్ణకు 111వ చిత్రం. ఈ సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఇదిలా ఉంటే... బాలకృష్ణ 'ఆదిత్య 369'కు కొనసాగింపుగా 'ఆదిత్య 999' మూవీని చేయబోతున్నట్టు ప్రకటించారు.



# కొత్త ఇంటికి సమంత

దసరా పండగ సందర్భంగా తన అభిమానులకు ఓ స్పెషల్ అప్డేట్‌ను ఇచ్చింది సౌత్ స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు. "కొత్త ప్రయాణం" అంటూ సోషల్ మీడియాలో ఓ ఫోటోను షేర్ చేసిన ఆమె, మళ్లీ ఒక్కసారిగా ఫ్యాన్స్‌లో, నెటిజన్లలో ఆసక్తిని రేకెత్తించారు. ఇటీవల ఆమె రెండో పెళ్లి వార్తలు మీడియాలో హల్‌చల్ చేస్తున్న నేపథ్యంలో, "కొత్త ప్రయాణం" అనే మాట మరింత చర్చనీయాంశంగా మారింది. అయితే సమంత పోస్ట్ చేసిన "కొత్త ప్రయాణం" అనే విషయం పెళ్లికి సంబంధించినది కాదు. కొత్త ఇంటికి షిఫ్ట్ అయిన క్రమంలో ఈ కామెంట్ చేసింది. ఇక కొత్త ఇంటి ఫోటోను ఆమె స్వయంగా షేర్ చేసింది. ఇంటి గోడపై "అనే లోగోను స్టైలిష్‌గా ఏర్పాటు చేయగా, అదే ఫోటో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.అయితే ఇది హైదరాబాద్‌లోని ? లేక ముంబయిలోనా? అన్నది ఇంకా స్పష్టంగా తెలియాల్సి ఉంది. ఇదిలా ఉండగా, బాలీవుడ్ దర్శకుడు రాజ్ నిడిమోరు, సమంత మధ్య గత కొంతకాలంగా సన్నిహిత సంబంధం ఉందని ప్రచారం సాగుతోంది. వీరిద్దరూ 'ది ఫ్యామిలీ మ్యాన్ 2', 'సిటాడెల్' సిరీస్‌ల్లో కలిసి పని చేసిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి వీరిద్దరూ కలిసి పలు ఈవెంట్లకు హాజరై మీడియా కంట పడుతున్నారు. దీంతో సమంత త్వరలో రెండో వివాహం చేసుకోనుందన్న వార్తలు వస్తూనే ఉన్నాయి. తాజాగా ఆమె కొత్త ఇంటికి షిఫ్ట్ కావడం ఈ వార్తలకు మరింత బలం చేకూర్చినట్లైంది. అయితే దీనిపై సమంత నుంచి ఇంకా ఎలాంటి అధికారిక స్పందన రాలేదు.ఇక సినిమాల పరంగా చూస్తే, సమంత ప్రస్తుతం రెండు ప్రాజెక్టులపై పని చేస్తోంది. ఒక్కటి పాన్-ఇండియా స్థాయిలో రూపొందుతున్న "రక్త్ బ్రహ్మాండ: ది బ్లడీ కింగ్‌డమ్", మరొకటి కుటుంబ కథా చిత్రంగా తెరకెక్కుతున్న "మా ఇంటి బంగారం". ప్రస్తుతం ఈ రెండు సినిమాలు షూటింగ్ దశలో ఉన్నాయి. అభిమానులు చాలా కాలంగా సమంతను పెద్ద తెరపై మళ్లీ చూడాలనుకుంటుండగా, ఈ సినిమాల విడుదల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. "కొత్త ఇంటి లోగోతో, కొత్త జీవితం వైపు అడుగులు వేస్తున్న సామ్.. త్వరలో మరిన్ని వివరాలు వెల్లడించనున్నారా?" అనే ఉత్కంఠతో ఫ్యాన్స్ ఎదురు చూస్తున్నారు.




# గ్లామర్ పెంచిన కాజల్

## కాటుక కళ్లతో చంపేస్తుందిగా



అందాల ముద్దుగుమ్మ కాజల్ అగర్వాల్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఈ బ్యూటీ ముఖ్యంగా తెలుగు, తమిళ సినిమాల్లో నటిస్తుంది. కాజల్ 1985 జూన్ 19న ముంబాయిలో జన్మించింది. 2007లో లక్ష్మీకల్యాణం సినిమాతో తెలుగు వెండితెరకు పరిచయమైంది. తర్వాత చాలా సినిమల్లో నటించి, స్టార్ హీరోయిన్‌గా తన సత్తా చాటింది.ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉండే ఈ ముద్దుగుమ్మ తాజాగా సింపుల్ డ్రెస్‌లో తన అంద చందాలతో అందరనీ ఆకట్టుకుంది.ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు నెట్టింట వైరల్ అవుతుండటంతో, బ్యూటిఫుల్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు ఈ అమ్మడు అభిమానులు.ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉండే ఈ ముద్దుగుమ్మ తాజాగా సింపుల్ డ్రెస్‌లో తన అంద చందాలతో అందరనీ ఆకట్టుకుంది.ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు నెట్టింట వైరల్ అవుతుండటంతో, బ్యూటిఫుల్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు ఈ అమ్మడు అభిమానులు.ఇక కెరీర్ పీక్స్‌లో ఉండగానే ఈ ముద్దుగుమ్మ గౌతమ్ కిచ్లూని వివాహం చేసుకుంది. వీరికి 2022 ఏప్రిల్ 19న పండంటి మగబిడ్డ జన్మించాడు. వివాహం తర్వాత సినీ కెరీర్‌కు బ్రేక్ ఇచ్చిన ఈ బ్యూటీ మళ్లీ సెకండ్ హిన్నింగ్స్ స్టార్ట్ చేసి పలు సినిమాల్లో నటిస్తుంది ఈ బ్యూటీ.ఇక కెరీర్ పీక్స్‌లో ఉండగానే ఈ ముద్దుగుమ్మ గౌతమ్ కిచ్లూని వివాహం చేసుకుంది. వీరికి 2022 ఏప్రిల్ 19న పండంటి మగబిడ్డ జన్మించాడు. వివాహం తర్వాత సినీ కెరీర్‌కు బ్రేక్ ఇచ్చిన ఈ బ్యూటీ మళ్లీ సెకండ్ హిన్నింగ్స్ స్టార్ట్ చేసి పలు సినిమాల్లో నటిస్తుంది ఈ బ్యూటీ.కాజల్ అగర్వాల్ ఇటీవల కన్నప్ప సినిమాలో పార్వతీ పాత్రలో కనిపించి మెప్పించగా, సత్యభామ సినిమాతో కూడా తెలుగు అభిమానులను పలకరించింది. అంతే కాకుండా ఈ అమ్మడు భారీ ప్రాజెక్ట్, రామాయణంతో బాలీవుడ్ లోకి రీ ఎంట్రీ ఇస్తున్నారు. ఇక ఈ మూవీలో కాజల్ కీలక పాత్రలో నటిస్తున్నట్లు సమాచారం. కాజల్ అగర్వాల్ ఇటీవల కన్నప్ప సినిమాలో పార్వతీ పాత్రలో కనిపించి మెప్పించగా, సత్యభామ సినిమాతో కూడా తెలుగు అభిమానులను పలకరించింది. అంతే కాకుండా ఈ అమ్మడు భారీ ప్రాజెక్ట్, రామాయణంతో బాలీవుడ్ లోకి రీ ఎంట్రీ ఇస్తున్నారు. ఇక ఈ మూవీలో కాజల్ కీలక పాత్రలో నటిస్తున్నట్లు సమాచారం.ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది, ఈ మధ్య తన హాట్ అండ్ క్యూట్ ఫొటోస్‌తో తన అభిమానులను ఆకట్టుకుంటుందిఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది, ఈ మధ్య తన హాట్ అండ్ క్యూట్ ఫొటోస్‌తో తన అభిమానులను ఆకట్టుకుంటుందితాజాగా ఈ బ్యూటీ బ్లాక్ అంట్ వైట్ ట్రెండీ ఔట్ ఫిట్‌లో తన అంద చందాలతో అందిరినీ ఆకట్టుకుంటుంది.కాటుక కళ్లతో మాయ చేస్తూ ప్రతి ఒక్కరి మనసు దోచేసుకుంటుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.తాజాగా ఈ బ్యూటీ బ్లాక్ అంట్ వైట్ ట్రెండీ ఔట్ ఫిట్‌లో తన అంద చందాలతో అందిరినీ కళ్లతో మాయ చేస్తూ ప్రతి ఒక్కరి మనసు దోచేసుకుంటుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.

# అందానికే అసూయ పుడుతుంది



అందాల ముద్దుగుమ్మ యాంకర్ శ్రీముఖి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. తాజాగా ఈ ముద్దుగుమ్మ డిఫరెంట్‌లుక్‌లో అందరినీ ఆకట్టుకుంటుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. మరి మీరు కూడా ఆఫొటోస్ పై ఓ లుక్ వేయండి.అందాల ముద్దుగుమ్మ యాంకర్ శ్రీముఖి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. తాజాగా ఈ ముద్దుగుమ్మ డిఫరెంట్‌లుక్‌లో అందరినీ ఆకట్టుకుంటుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. మరి మీరు కూడా ఆఫొటోస్ పై ఓ లుక్ వేయండి.అందాల ముద్దుగుమ్మ యాంకర్ శ్రీముఖి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. తాజాగా ఈ ముద్దుగుమ్మ డిఫరెంట్‌లుక్‌లో అందరినీ ఆకట్టుకుంటుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. మరి మీరు కూడా ఆఫొటోస్ పై ఓ లుక్ వేయండి.అందాల ముద్దుగుమ్మ బుల్లితెర బ్యూటీ యాంకర్ శ్రీముఖి గురించి ఎంత చెప్పినా తక్కువే. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. తన మాట తీరుతో ఎంతో మందిని ఆకట్టుకుంది ఈ చిన్నది. ఓ వై పు సినిమాలు, మరో వైపు రియాల్టీ షోలు చేస్తూ ఫుల్ బిజీ అయిపోయింది. ముఖ్యంగా చాలా సినిమాల్లో కీలక పాత్రల్లో నటిస్తూ తన నటతో అందరినీ ఆకట్టుకుంటుంది ఈ చిన్నది.అందాల ముద్దుగుమ్మ బుల్లితెర బ్యూటీ యాంకర్ శ్రీముఖి గురించి ఎంత చెప్పినా తక్కువే. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. తన మాట తీరుతో ఎంతో మందిని ఆకట్టుకుంది ఈ చిన్నది. ఓ వై పు సినిమాలు, మరో వైపు రియాల్టీ షోలు చేస్తూ ఫుల్ బిజీ అయిపోయింది. ముఖ్యంగా చాలా సినిమాల్లో కీలక పాత్రల్లో నటిస్తూ తన నటతో అందరినీ ఆకట్టుకుంటుంది ఈ చిన్నది.పటాస్ కామెడీ షోతో తెలుగు ప్రేక్షకులకు పరిచ యమైన ఈ అమ్మడు, తన కామెడీ, పంచ్ డైలాగ్స్, అల్లరితో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ముఖ్యంగా షోలలో ఈ బ్యూటీ చేసే అల్లరి అందరి మనసుకు హాయినిస్తుంది. తన దైన తీరులో కామెడీ పండిస్తూ అందరినీ ఆకట్టుకుంటుంది.పటాస్ కామెడీ షోతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన ఈ అమ్మడు, తన కామెడీ, పంచ్ డైలాగ్స్, అల్లరితో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ముఖ్యంగా షోలలో ఈ బ్యూటీ చేసే అల్లరి అందరి మనసుకు హాయినిస్తుంది. తన దైన తీరులో కామెడీ పండిస్తూ అందరినీ ఆకట్టుకుంటుంది.ముఖ్యంగా బిగ్ బాస్ కు వెళ్లి తన వాయిస్, ఆట తీరుతో తెలుగు ప్రేక్షకుల హృదయాలను గెలుచుకొని రన్నర్ గా నిలిచిన విషయం తెలిసిందే. బిగ్ బాస్ కు వెళ్లి వచ్చిన తర్వాత ఈ అమ్మడుకు మరింత పాపులారిటీ వచ్చిందనడంలో అతిశయోక్తి లేదు.ముఖ్యంగా బిగ్ బాస్ కు వెళ్లి తన వాయిస్, ఆట తీరుతో తెలుగు ప్రేక్షకుల హృదయాలను గెలుచుకొని రన్నర్ గా నిలిచిన విషయం తెలిసిందే. బిగ్ బాస్ కు వెళ్లి వచ్చిన తర్వాత ఈ అమ్మడుకు మరింత పాపులారిటీ వచ్చిందనడంలో అతిశయోక్తి లేదు.ఇక సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉండే ఈ ముద్దుగుమ్మ తాజాగా సింపుల్ డ్రెస్‌లో తన అంద చందాలతో అందరనీ ఆకట్టుకుంది.ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు నెట్టింట వైరల్ అవుతుండటంతో, బ్యూటిఫుల్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు ఈ అమ్మడు ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉండే ఈ ముద్దుగుమ్మ తాజాగా సింపుల్ డ్రెస్‌లో తన అంద చందాలతో అందరనీ , బ్యూటిఫుల్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు ఈ అమ్మడు అభిమానులు.

# నాని సుజిత్ మొదలు పెట్టారు! టైటిల్ అదేనా



నాని, సుజీత్ కాంబినేషన్‌పై ఎప్పటినుంచో సినీ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. 'ఓజీ' సినిమా విడుదలకు ముందే ఈ కాంబినేషన్ అనౌన్స్ అయినప్పటికీ, ఈ తర్వాత ఎలాంటి అప్‌డేట్ లేకపోవడంతో ప్రాజెక్ట్ కాస్త నిలిచి పోయిందనే అనుమానాలు పెరిగాయి. అయితే వాటన్నింటికీ ఎట్టకేలకు బ్రేక్ వేశారు మేకర్స్.దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లో ఈ చిత్రాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ వేడుకకు టాలీవుడ్ సీనియర్ స్టార్ వెంకటే శ్ ముఖ్య అతిథిగా హాజరై, ముహూర్తపు సన్నివేశానికి క్లాప్ కొట్టారు. సోషల్ మీడియాలో ఇప్పటికే పూజా కార్యక్రమాల ఫొటోలు, వీడియోలు చక్కర్లు కొడుతున్నాయి.ఈ ప్రాజెక్ట్‌పై సుజీత్ ఇటీవలే స్పందిస్తూ, ఇది 'ఓజీ యూనివర్స్'లో భాగం కాదని, తన తొలి హిట్ 'రన్ రాజా రన్' లాంటి ఎంటర్‌టైన్‌మెంట్‌తో సాగుతుందని చెప్పాడు. అయితే.. ఈ సినిమాకు 'బ్లడీ రోమియో' అనే టైటిల్ వినిపిస్తున్నప్పటికీ, ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. నిర్మాత వెంకట్ బోయనపల్లి ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. రెగ్యులర్ షూటింగ్ త్వరలోనే మొదలు కానుందని, వరుస అప్‌డేట్స్ రాబోతు న్నాయని ఆయన తెలిపారు.ప్రస్తుతం నాని, శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో 'ది ప్యారడైజ్'అనే చిత్రంలో నటిస్తుండగా, సుజీత్ మాత్రం తన బ్లాక్‌బస్టర్ మూవీ 'ఓజీ' విజయోత్సాహంలో ఉన్నాడు. ఈ నేపథ్యంలో నాని సుజీత్ కాంబినేషన్ కొత్త సినిమాపై అంచనాలు సహజంగానే పెరిగాయి. ఒకవైపు నాని రొమాంటిక్ యాక్షన్ రోల్స్‌లో మంత్రముగ్ధుల్ని చేస్తుంటే, మరోవైపు సుజీత్ స్టైలిష్ టేకింగ్‌కి పేరుగాంచాడు. దీంతో ఈ సినిమా యువతను, ఫ్యామిలీ ఆడియెన్స్‌ను బాగా ఆకట్టుకుంటుందని ట్రేడ్ టాక్ వినిపిస్తోంది. ఈ సినిమా అనంతరం సుజీత్ ఓజీ ప్రీక్వెల్ గానీ సీక్వెల్ ఏదైనా స్టార్ట్ చేసే అవకాశం ఉంది.

# కాంతార చాప్టర్1 కి అశేష ఆదరణ



కన్నడ స్టార్ హీరో రిషబ్ శెట్టి నటించిన లేటెస్ట్ మూవీ కాంతార 2 (కాంతార ఛాప్టర్ 1) ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. గతంలో వచ్చిన "కాంతార" ఎంతటి ఘనవిజయం సాధించిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అదే క్రమంలో వచ్చిన ఈ ప్రీక్వెల్‌ను కూడా భారీ బడ్జెట్‌తో హొంబాలే ఫిల్మ్స్ బ్యానర్‌పై నిర్మాత విజయ్ కిరగందురు అత్యంత ప్రతిష్మాత్మకంగా నిర్మించారు. ఈ సినిమాకు హాలీవుడ్ స్టంట్ టెక్నీషియన్లు పనిచేయడం విశేషం. రిషబ్ శెట్టి ఈ చిత్రానికి దర్శకత్వం వహించడమే కాకుండా ప్రధాన పాత్రలో కూడా నటించి మరోసారి తన ప్రతిభను చాటుకున్నాడు.అక్టోబర్ 2వ తేదీన ప్రపంచవ్యాప్తంగా విడుదలైన కాంతార ఛాప్టర్ 1, మూడేళ్ల క్రితం వచ్చిన ఒరిజినల్ కాంతార సినిమాకు ప్రీక్వెల్. అప్పట్లో కేవలం రూ.15-20 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఆ సినిమా సుమారు రూ.400 కోట్లకు పైగా వసూలు చేసి సంచలనం రేపింది. అయితే తాజాగా వచ్చిన చాప్టర్ 1 కోసం మాత్రం నిర్మాతలు సుమారు రూ.125 కోట్లు వెచ్చించినట్టు సమాచారం. అయితే చిత్రం విడుదలకు ముందు బెంగళూరులో నిర్వహించిన ప్రీమియర్ షోకు రిషబ్ శెట్టి తన భార్య ప్రగతి శెట్టితో కలిసి హాజరయ్యాడు. షో ముగిసిన తర్వాత ఆమె భావోద్వేగానికి లోనై కన్నీళ్లతో రిషబ్‌ను కౌగిలించుకుందిసినిమా షూటింగ్ సమయంలో రిషబ్ ప్రమాదానికి గురవడంతో ఆమె ప్రతి రోజూ పూజలు చేసినట్టు తెలిసింది. చిత్రం అద్భుతంగా రావడంతో తన భర్తని కౌగిలించుకొని గర్వంతో ఆమె ఎమోషనల్ అయ్యారు. ప్రగతి శెట్టి ఈ సినిమాకు కాస్ట్యూమ్ డిజైనర్‌గాను పనిచేశారు, అంటే ఆమె కూడా ఈ విజయంలో ఓ భాగమే. ప్రస్తుతం కాంతార 2కు అన్ని కేంద్రాల్లో మంచి స్పందన లభిస్తోంది. జూనియర్ ఎన్టీఆర్ కూడా ఈ సినిమాని అద్భుతంగా తెరకెక్కించిన రిషబ్ శెట్టితో పాటు చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com